మాసైన్ గత వారంరోజుల్లో విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు, fb.com/vaartha
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
9-2-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 8 పేజీలు: 12 వెల: 8.00

ఇజ్రాయెల్‌కు అమెరికా భారీ బహుమానం
ఈరోడ్ ఉప ఎన్నికలో డిఎంకె గెలుపు 9లో



# ఢిల్లీకి 'డబులింజన్'
## హస్తినలో మళ్లీ విరిసిన కమలం

| బిజెపి | ఆప్ | కాంగ్రెస్ |
|---|---|---|
| 48 | 22 | 0 |

### 28 యేళ్ల తర్వాత ఢిల్లీ పగ్గాలు చేపడుతున్న బిజెపి
### కేజ్రీవాల్, సిసోడియా సహా ఓటమిపాలైన ఆప్ దిగ్గజాలు
### ఓటర్లపై ఎక్కువ ప్రభావం చూపిన లిక్కర్ స్కాం
### బిజెపి పంచిన 'ఉచిత హామీల'తో అండలం అందించిన మహిళా ఓటర్లు
### కేంద్రం, ఢిల్లీలో ఒకే ప్రభుత్వంతో అభివృద్ధి తారస్థాయికి చేరుతుందన్న బిజెపి నేతలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** దేశరాజధాని అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ భారీ మెజార్టీతో విజయం సాధించింది. దాదాపు 28 ఏళ్ల తర్వాత ఎర్రకోటపై బిజెపి జెండా ఎగిరింది. మొత్తం 70 స్థానాల్లో 48 స్థానాల్లో గెలిచి మెజార్టీమార్కును సైతం దాటి ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఈ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీపార్టీకి కేవలం 22 స్థానాలు మాత్రమే దక్కాయి. ఇక పోతే శతాధికవర్షపార్టీ కాంగ్రెస్‌కు ఈసారి కూడా చుక్కెదురయింది. ఢిల్లీ ప్రజలు ఒక్కనియోజకవర్గంలో కూడా ఆదరించలేదు. మూడోసారి జరిగిన ఎన్నికల్లో కూడా ఆపార్టీ జీరోస్థానానికే పడిపోయింది. ఆపార్టీ ఉనికే లేకుండాపోయిందని చెప్పవచ్చు. ప్రధానిమోడీ, కేంద్ర మంత్రి అమిత్‌షా అనుసరించిన వ్యూహాలతో బిజెపికి ప్రజలు పట్టం కట్టారు. 40 లక్షల ఓట్లు కలిగిన పూర్వాంచల్ ఓటర్లుకూడా 20 నియోజకవర్గాల్లో మోడీకే మొగ్గు చూపించారు. అందుకు అనుగుణంగా బీహార్, యూపిలకు చెందిన వారే ఎక్కువ ఉండటంతో ఆరాష్ట్రాల అగ్రనేతలను కూడా ప్రచారం లోకి దించి ఓటర్లను ఆకర్షించారు. అన్నింటికంటే >>2

## ఢిల్లీ సెక్రటేరియట్ సీజ్
### ఎల్‌జి ఆదేశాలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** దేశరాజధాని అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీపార్టీ పరాజయం వేళ అనూహ్యపరిణామం చోటుచేసుకుంది. ఢిల్లీ సచివాలయాన్ని సీజ్‌చేయాలని లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా కీలకనిర్ణయం ప్రకటించారు. ముందస్తు అనుమతి లేకుండా ఫైళ్లు రికార్డులను తొలగించవద్దని అన్నివిభాగాలకు ఆదేశాలు జారీచేసారు. ఆయన సూచనల >>2

## ప్రజల తీర్పును అంగీకరిస్తున్నాం
### ఓటమిపై మాజీ సిఎం కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** ఎన్నికల్లో ప్రజలిచ్చిన తీర్పును శిరసావహిస్తున్నామని ఢిల్లీమాజీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు. ఎన్నికల ఫలితాల తర్వాత ఆయన మాట్లాడుతూ తమపార్టీ అధికారం కోసం రాజకీయాల్లోకి రాలేదని ఇక నిర్మాణాత్మక ప్రతి పక్షంగా బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రజలకు సేవ లందిస్తుందని కేజ్రీవాల్ అన్నారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై మాట్లాడుతూ ప్రజలతీర్పును శిరసావహించాల్సిందేనని అన్నారు. భారీ మెజార్టీతో విజయం సాధించడంపట్ల >>2

## అసెంబ్లీ తొలిసభలోనే కాగ్ నివేదిక ఇస్తాం
### బిజెపి వేడుకల్లో ప్రధాని మోడీ
### అవినీతి పాలనకు ఇక విముక్తి
### రాజధాని అభివృద్ధిని పరుగులు పెట్టిస్తా
### ఆప్ చేతిలోనే యమున కలుషితం: ప్రధాని

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** ఢిల్లీప్రజలు దశాబ్దకాలం పాటు సాగిన అవినీతిపాలనకు విముక్తి కల్పించారని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. యమునామాయీకిజై అన్న నినాదంతో ప్రధాని బిజెపి కార్యాలయంలో పెద్ద ఎత్తున జరిగిన వేడుకల్లో పాల్గొని అనంతరం జరిగిన సభలో ప్రసంగించారు.

ఢిల్లీప్రజలు ఇపుడు ఎంతో ఉపశ మనంతో ఉల్లాసంగా ఉన్నార న్నారు. 21వ శతాబ్దంలో ఢిల్లీ ప్రజలు తమకు సేవచేసుకునే భాగ్యం కల్పించారని, ఆవి ధంగానే తాను ఢిల్లీ వాసులందరికీ లేఖరాసా >>2


### ఢిల్లీ సిఎం రేసులో పర్వేష్‌సింగ్ వర్మ

### కుంభకోణాలు, నాయకత్వ లేమితోనే ఓటమి: అన్నాహజారే
2లో


శనివారం న్యూఢిల్లీలోని బిజెపి కార్యాలయం వద్ద కార్యకర్తల విజయోత్సవ హేల

# పదేళ్ల అరాచకానికి తెర

### ఢిల్లీ ఎన్నికల ఫలితాలు అవినీతి, అక్రమ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇచ్చిన తీర్పు
### డబుల్ ఇంజిన్ ప్రభుత్వాల వల్ల వేగంగా అభివృద్ధి: సిఎం చంద్రబాబు



**విజయవాడ,ఫిబ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** ఢిల్లీ ఎన్నికల ఫలితాలు అవినీతి, అక్రమ ప్రభుత్వంపై సామాన్య, మధ్యతరగతి ప్రజల విజయానికి ప్రతీక అని ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశంలో ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో అభివృద్ధి అనుహ్యంగా జరుగుతుందన్నారు. విశ్వవ్యాప్తంగా దేశంలో ఎన్డీఏ ప్రభుత్వ విధానాలను మెచ్చుకుంటున్నారన్నారు. ప్రపంచపటంలో ఆర్థికంగా, సాంకేతికంగా భారతదేశం అత్యున్నత స్థాయిలో ఉండటానికి ప్రధాని నరేంద్రమోడీ విధానాలే కారణమన్నారు. ఢిల్లీలో అందుకు భిన్నంగా 10 ఏళ్ళకుపైగా అరాచక విధానాలతో, అభివృద్ధి నిరోధక పాలన సాగిందన్నారు. ఆర్థిక నేరాల్లో ఆప్ నాయకులు కీలకంగా ఉన్నారన్నారు. రాష్ట్రాన్ని తీవ్రంగా నష్టపరిచారన్నారు. ప్రపంచ నగరాలకు దీటుగా నిలవాల్సి న ఢిల్లీని కేజ్రీవాల్ కాలుష్యనగరం మార్చారన్నారు. ఢిల్లీలోని తెలుగువారంతా బిజెపి అండగా నిలవడం అభినందనీయమన్నారు. తాము ప్రచారం చేసిన ప్రాంతాల్లో బిజెపికి విజయం అందించిన ఆయా నియోజకవర్గాల ప్రజలకు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వాల వలన దేశంలో అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందన్నారు. ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ విజయం చారిత్రాత్మక ఘట్టంగా చంద్రబాబు అభివర్ణించారు. ఈ విజయం మొత్తం దేశ ప్రజల ను జాగృతం చేస్తోందన్నారు. ఢిల్లీ ఎన్నికల్లో కాం గ్రెస్ కనీస బోణి కొట్టకపోవడం ఆ పార్టీ పట్ల ప్రజలకు ఎంతఏహ్యత ఉందో అర్థమవుతుం దన్నారు.

**ఆప్‌ను ప్రజలు తిప్పికొట్టారు: కేంద్రమంత్రి పెమ్మసాని**

ఢిల్లీ ప్రజలు కేజ్రీవాల్‌పై పెట్టుకున్న నమ్మకాన్ని, విశ్వాసాన్ని నిలబెట్టుకోలేదని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ఏబీఎన్‌తో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. సంక్షేమం, తాయిలాలతో ప్రజలను మభ్యపెట్టాలని కేజ్రీవాల్ చూశారని విమర్శించారు. ప్రజల్లో స్పష్టమైన మార్పు తాము ప్రచారం చేసినప్పుడే కనిపించిందని అన్నారు. ఢిల్లీలో వెహికల్ పొల్యూషన్‌తో పాటు పొలిటికల్ పొల్యూషన్ ఉందని అన్నారు. బీజేపీ గెలుపుతో పొలిటికల్, వెహికల్ పొల్యూషన్ పోతాయని చెప్పారు. సీఎం చంద్రబాబు, తాను ఢిల్లీ ఎన్నికల్లో >>2



## బిజెపి విజయం చరిత్రాత్మకం
### డి.సిఎం పవన్


**విజయవాడ,ఫిబ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** ఢిల్లీలో 27 ఏళ్ళ తరువాత బిజెపి చారిత్రత్మక విజయం సాధించడం అపూర్వమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఆ మేరకు ఆయన 'ఎక్స్' పోస్టులో స్పష్టం చేసారు. 2047 నాటికి మన దేశం అభివృద్ధి చెందిన దేశంగా నిలిచేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్తశుద్ధితో పరిపాలన సాగిస్తున్నారు. సంక్షేమాన్ని విస్మరించని అభివృద్ధి కార్యక్రమాలతో దేశ ఆర్థిక వ్యవస్థకు జవసత్వాలు ఇస్తున్నారు. నరేంద్ర మోదీ నిర్దేశించిన లక్ష్యాన్ని అందుకోవడంలో దేశ రాజధాని ఢిల్లీ పాత్ర అత్యంత కీలకం. ఈ తరుణంలో ఢిల్లీ శాసన సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కూటమి ఘనవిజయం సాధించడం >>2

### రాజధానికి అనుసంధానంగా
# కృష్ణానదిపై 9 వంతెనలు
### గుంటూరు, కృష్ణ, పల్నాడు, ఎన్టీఆర్, బాపట్ల జిల్లాల్లో కొంతభాగంతో అతిపెద్దనగరంగా అమరావతి
### ప్రణాళికలు రూపొందిస్తున్న ప్రభుత్వం

**విజయవాడ,ఫిబ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రాజధానికి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను దూరాభారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. అనుసంధానంగా కృష్ణానదిపై మొత్తం తొమ్మిది వంతెనలు నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది, కృష్ణా, గుంటూరు, పల్నాడు, ఎన్‌టిఆర్, బాపట్ల జిల్లాల్లో కొంతభాగం కలిపి అతి పెద్దనగరంగా తయారవనున్నాయి. వీటి నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. అమరావతి కొత్త రైల్వేలైన్‌తో సమానంగా వీటిని కూడా పూర్తిచేయాలనే ఆలోచనతో ఉన్నట్లు తెలిసింది. అమరావతి ఔటర్ రింగు రోడ్డుకు కేంద్రం ఆమోదం తెలిపిన నేపథ్యంలో వీలైనంత త్వరగా మిగిలిన పనులూ పూర్తి చేసుకునేందుకు వీలుగా ప్రణాళికలు రూపొందిస్తోంది. రాజధాని తూర్పుభాగంలో పెనమలూరు మండలం చోడవరం గుంటూరు జిల్లా రామచంద్రాపురం దగ్గర్లో ఇన్నర్‌రింగురోడ్డు వంతెన కట్టనున్నారు. కృష్ణా జిల్లా కాసరనేనివారిపాలెం గుంటూరు జిల్లా పెదకొండూరు మధ్య తూర్పు జాతీయ రహదారి బ్రిడ్జి రానుంది. వల్లూరుపాలెం మున్నంగి మధ్యలో జాతీయ రహదారి వస్తుంది. వీటికి దిగువలో పెనుమూడి వారధి కూడా ఉంది. కృష్ణానదిపై కొత్తగా నిర్మించే వంతెనలన్నీ ఒక్కో దానికి 10లేదా 15 కిలోమీటర్ల దూరం మాత్రమే ఉండనుంది. దీంతో ఈ ప్రాంతం మొత్తం అభివృద్ధి చెందుతుందని ప్రభుత్వం చెబుతోంది.

**కృష్ణానదిలో పర్యాటకానికి ప్రణాళిక**

కొత్తగా నిర్మించబోయే వంతెనలతోపాటు ఒకటీ రెండు బ్యారేజీలు నిర్మించడం ద్వారా నీటిని నిల్వ చేసి కృష్ణానదిలో వాటర్ ఎమ్యూజ్‌మెంట్ ఏర్పాటు చేయాలంటూ గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా విడుదల చేసిన విజన్ 2020-21 డాక్యుమెంటులో ప్రస్తావించారు. దీనిలో భాగంగానే ప్రకాశం బ్యారేజీ నుండి అటు కృష్ణాజిల్లా(ప్రస్తుత ఎన్‌టిఆర్), గుంటూరు జిల్లావైపు తాడేపల్లి దగ్గర రిటెనింగ్ వాల్స్ నిర్మించి పర్యాటకం, నీటిలో బోటు షికార్లు ఏర్పాటు చేయాలనేది >>2






శనివారం న్యూఢిల్లీలో ఆర్బీఐ సిబిడి సమావేశంలో పాల్గొన్న కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా

# ప్రత్యామ్నాయ విద్యుత్ ఉత్పత్తి రంగంలో 8 ప్రాజెక్టులు: సిఎం చంద్రబాబు

## సౌర, పవన, పంప్డ్ హైడ్రో స్టోరేజ్ ఏర్పాటుకు ఉత్తర్వులు

**విజయవాడ, ఫిబ్రవరి8 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో 8 సౌర, పవన, పంప్డ్ హైడ్రో స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ప్రత్యామ్నాయ విద్యుత్తు పునరుత్పత్తి రంగంలో ప్రభుత్వ పలు సంస్థల ద్వారా పెట్టుబడులు రప్పిస్తుందని ఆయన స్పష్టం చేసారు."ఎక్స్" వేదికగా సీఎం చంద్రబాబు ఈ విషయం వెల్లడించారు.ఈ క్రమంలో సౌర, పవన, పంప్డ్ హైడ్రో స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.ఇందుకు సంబంధించిప్రభుత్వం వేర్వేరు ఉత్తర్వులు జారీచేసింది. ఎకోరెన్ ఎనర్జీకి చెందిన 4 విద్యుత్ ప్రాజెక్టులను ఇతర సంస్థ పేరిట బదలాయించేందుకు ప్రభుత్వం ఆమోదించింది. వైఎస్సార్ జిల్లా పెద్దముడియం, నంద్యాల జిల్లా ఉయ్యాలవాడ మండలాల పరిధిలోని ఎస్ఏఈఎల్ సోలార్ ఎంహెచ్పీ2 లిమిటెడ్ 300 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుకు అనుమతించారు. అనంతపురం జిల్లా తాడిపత్రి, వైఎస్సార్ జిల్లా కొండాపురం మండలంలోని ఎస్ఏఈఎల్ సోలార్ ఎంహెచ్పీ 1 లిమిటెడ్ 300 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుకు ఆదేశాలిచ్చారు. అన్నమయ్య జిల్లా నందలూరు మండలం చింతలకుంట, మంటపంపల్లిలో 2 వేల మెగావాట్ల కొమ్మూరు పంప్డ్ హైడ్రో స్టోరేజ్ వపన్ ప్రాజెక్టును, మేఘా, ఇంజినీరింగ్ సంస్థకు కేటాయింపునకు అనుమతించారు. అనంతపురం జిల్లా బెలుగుప్ప మండలం గంగవరం గ్రామ పరిసరాల్లో టాటా పవర్ రెన్యువబుల్ ఎనర్జీ లిమిటెడ్ 400 మెగావాట్ల సోలార్ పవన్ ప్రాజెక్టు ఏర్పాటుకు ఆదేశాలిచ్చారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని గుజ్జిలిలో 1500 మెగావాట్లు, చిట్టంవలసలో 800 మెగావాట్ల కలిపి మొత్తం 2300 మెగావాట్ల పంప్డ్ హైడ్రో స్టోరేజ్ ప్రాజెక్టు ఏర్పాటుకు నవయుగ ఇంజినీరింగ్ కంపెనీకి అనుమతించారు. శ్రీసత్యసాయి జిల్లాలోని కనగానపల్లి, రామగిరి మండలాల్లో కడప రెన్యువబుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ 231 మెగావాట్ల పవన పవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు ఆదేశాలిచ్చారు. అనంతపురం జిల్లాలోని శెట్టూరు, కళ్యాణదుర్గం, బ్రహ్మసముద్రం మండల్లాల్లోని 178.20 మెగావాట్ల పవన్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు అనంతపూర్ రెన్యువబుల్స్ లిమిటెడ్కు అనుమతించారు. అనంతపురం, సత్యసాయి జిల్లాల పరిధిలోని కంబదూరు, రామగిరి మండలాల్లో 118.80 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు ఆస్పరి రెన్యువబుల్స్ కు ఆదేశాలిచ్చారు. కర్నూలు జిల్లా ఆస్పరి మండలంలోని ఎకోరెన్ ఎనర్జీకి చెందిన 498.30 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్టును ఆయన రెన్యువబుల్ పవర్ పేరిటి బదలాయిస్తూ ఆదేశాలిచ్చారు. రాళ్లఅనంతపురంలో ఉన్న ఎకోరెన్ ఎనర్జీకి చెందిన 201.30 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్టును 02 పవర్ ఎస్జీ2 లిమిటెడ్ పేరిట బదలాయించారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఎకోరెన్ ఎనర్జీకి చెందిన 349.5 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్టును ఏంఎంపీఐఎన్ ఎనర్జీ బదలాయించారు. ఎకోరెన్ ఎనర్జీకి చెందిన శ్రీసత్యసాయి జిల్లా కనగానపల్లె మండలం మద్దెలచెరువు గ్రామంలోని 42.90 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్టును ఎస్ఎస్ఎల్ రెన్యువబుల్ ఎనర్జీ పేరిట బదలాయించి, 50 మెగావాట్ల సోలార్, విండ్, హైడ్రో పవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు అనుమతిస్తూ ఉత్తర్వు జారీచేశారు.

**సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఈ నెల 10 తేదీన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశం**

సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశం ఈ నెల 10 తేదీన జరగనుంది. 229వ, 230వ బ్యాంకర్ల సమావేశాలను ఒకేసారి నిర్వహించేందుకు అధికారులు సచివాలయంలో ఏర్పాట్లు చేస్తున్నారు. గత ఏడాది అక్టోబరు 17 తేదీన 228వ ఎస్ఎల్ బీసీ సమావేశం జరిగింది. వికసిత్ ఆంధ్రప్రదేశ్ 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలు సహా, పీ4 విధానం అమలు అంశాలపై ఎస్ఎల్ బీసీ సమావేశంలో చర్చించనున్నారు.

ప్రాథమిక రంగానికి రుణాల వితరణ, ఎంఎస్ఎంఈలకు ఆర్థిక సహకారం, వార్షిక రుణ ప్రణాళికలపై సమీక్ష చేయనున్నారు. 228వ బ్యాంకర్ల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, యాక్షన్ టేకెన్ రిపోర్టుపైనా ఎస్ఎల్బీసీలో చర్చించనున్నారు. టిడ్కో ఇళ్లు, డ్వాక్రా రుణాలు, ముద్రా రుణాలు, స్టాండప్ ఇండియా, పీఎం స్వనిధి లాంటి కేంద్ర పథకాలపైనా సమీక్ష చేయనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ నెట్వర్క్, డిజిటల్ జిల్లాల అంశంపైనా ఎస్ఎల్ బీసీ సమావేశంలో చర్చించనున్నారు. సమావేశానికి వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఇతర శాఖల మంత్రులు హాజరు కానున్నారు.

# తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు సిద్ధమైన ఇసి

## 15వ తేదీలోగా సంబంధిత సిబ్బందికి శిక్షణ పూర్తి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి8:** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు ఎన్నికల కమిషన్ సిద్ధమవుతోంది. ఇప్పటికే పంచాయతీ ఎన్నికల నిర్వహణపై దృష్టి సారించిన ఈసీ, ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి శిక్షణ అందించడంపై కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈనెల 15వ తేదీలోగా సంబంధిత సిబ్బందికి ఎన్నికల తీరుపై శిక్షణ పూర్తి చేయాలని ఆదేశాల్లో పేర్కొంది. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి మొదలైందని చెప్పవచ్చు. అధికారంలో ఉన్న కాంగ్రెస్, ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్, బీజేపీ, ఇతర పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికలలో తమ హవా కొనసాగించేందుకు ఇప్పటి నుండే కసరత్తు ప్రారంభించాయి. మొదటగా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు, ఆ తర్వాత సర్పంచ్ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉండడంతో అభ్యర్థులను ఎంపిక చేసేందుకు పార్టీలు సమాయత్తమయ్యాయి. ఈ దశలో ఓవైపు రాజకీయ పార్టీలు ఎన్నికలకు సిద్ధమవుతుండగా, ఎన్నికల కమిషన్ కూడా అదే రీతిలో అధికార యంత్రాంగాన్ని సిద్ధం చేస్తోంది. ఈనెల 10, 12, 15న పీవో, ఏపీవో లకు శిక్షణ ఇవ్వనుండగా పదవ తేదీలోగా ఎన్నికలకు సిబ్బందిని నియమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు ఈసీ ఆదేశాలు జారీ చేసింది. కాగా, తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల తేదీలు ఖరారంటూ సోషల్ మీడియాలో సమాచారం వైరల్ గా మారింది. గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ ఈనెల 10వ తేదీ విడుదల కాబోతుందని, 24న మొదటి విడత ఎన్నికలు, మార్చి మూడో తేదీన రెండో విడత ఎన్నికలు, మార్చి పదవ తేదీన మూడో విడత ఎన్నికలను నిర్వహించేందుకు ఈసీ సిద్ధమైనట్లు ప్రచారం సాగుతోంది. అయితే ఎన్నికల కమిషన్ ఇప్పటివరకు గ్రామపంచా యతీ ఎన్నికల నోటిఫికేషన్ పై అధికారిక ప్రకటన చేయలేదు. ఇటీవల సీఎల్పీ సమావేశం నిర్వహించిన తెలంగాణ కాంగ్రెస్.. స్థానిక సంస్థల ఎన్నికలలో తమ హవా చాటుకునేందుకు నాయకులను సిద్ధం చేసింది. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఏడాది కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో విజయాలను సాధించిందని, ఒవైపు రాష్ట్ర అభివృద్ధి తో పాటు, మన వైపు సంక్షేమ పథకాలను కూడా అమలు చేశామన్నారు.

# ఢిల్లీకి 'డబులింజన్'

>> ఎక్కువగా మధ్యతరగతి కుటుంబాలకు బడ్జెట్లోచూపించిన తాయిలాలు కట్టిపడేసాయి. మధ్యతరగతి కుటుంబాలకు వార్షిక ఆదాయపన్ను పరిమితి 12 లక్షలకు పెంచుతూ బడ్జెట్లో ప్రకటించారు. ఇదే పెద్ద అస్త్రంగా ఢిల్లీలోపనిచేసింది. ఢిల్లీలో ఎక్కువశాతం మధ్యతరగతి వర్గాలే ఎక్కువ. వేతన జీవులకోసం 8వ వేతన సంఘం నియామకంప్రకటించి పెద్ద ఎత్తున ఓట్లు రాబట్టుకుంది. అంతేకాకుండా ఈఎన్నికల్లో మహిళా ఓటర్లు కీలకంగా నిలిచారు. 60 లక్షలపైచిలుకు ఉన్న మహిళా ఓటర్లు బిజెపికే పట్టం కట్టారు. నెలకు రూ.2500 సాయంతోపాటు గర్భిణీలకు 25వేల రూపాయల ఆర్థికసాయం ఓటర్లలో బలంగా నాటుకునిపోయింది. ఢిల్లీలో నిరంతరం కేంద్రంతో వివాదం, లెఫ్టినెంట్ గవర్నర్తో వివాదం మద్యం కుంభకోణాలతో నిత్యం వార్తల్లో నిలిచిన ఆమ్ ఆద్మీపార్టీని ప్రజలు ఏవగించుకున్నారు. మహామహులంతా కూడా ఓటమి పాలయ్యారు. జైలుకు వెళ్లి వచ్చిననేతలందరినీ ఓటమి చవిచూపించారు. మాజీ సీఎం పార్టీ అధినేత అరవింద్కేజ్రీవాల్, మాజీ డిప్యూటిసిఎం మనిశ్సిసోడియా, ఆప్ ప్రభుత్వంలో ఆరోగ్యమంత్రిగాపనిచేసిన సత్యేంద్రజైన్ ముగ్గురినీ కూడా ఢిల్లీ ఓటర్లు ఇంటికి పంపించారు. ఇక అతిస్వల్ప మెజార్టీతో మాత్రమే ఢిల్లీ సిఎం అతిశి మొర్లెనా సింగ్ కల్కాజీ స్థానంలో గట్టెక్కారు. కేవలం నాలుగువేలపైచిలుకు ఓట్లే ఆమె మెజార్టీ సాధించారు. పోలింగ్ముగిసిన వెంటనేప్రకటించిన ఎగ్జిట్పోల్ సర్వేలు అన్నీ కూడా వాస్తవరూపం దాల్చాయి. 50సీట్లకుపైబడి వస్తాయని ప్రకటించినా ఏకైక అతిపెద్ద పార్టీగా రావడంఖాయం అన్న సర్వేలను ఢిల్లీప్రజలు నిజంచేసారు. అదేవిధంగా ఢిల్లీలో యువ ఓటర్లు, మొదటిసారి ఓటుహక్కుపొందిన ఓటర్లు కూడా కొంత కీలకంగా మారారు. కేంద్రంతో సఖ్యతతో కొనసాగుతూ అభివృద్ధికి పట్టం కట్టే పార్టీయే తమకు ముఖ్యమన్న భావన ఢిల్లీ ఓటర్లలో వ్యక్తం అయింది. అందువల్లనే ఢిల్లీప్రజలు భారతీయ జనతాపార్టీని అఖండమెజార్టీతో గెలిపించడంతో ఆపార్టీలో ఆనందోత్సాహాలు మిన్నంటాయి. సుష్మస్వరాజ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన తర్వాత మళ్లీ ఢిల్లీలో బిజెపి అధికారంలోకి రాలేదు. దేశంలోని ఇతర రాష్ట్రాలపై ఫోకస్ పెంచిన బిజెపి ఢిల్లీని పెద్దగా పట్టించుకోలేదు. కాగా 2014 నుంచి ప్రధానిగా మోడీ పగ్గాలుచేపట్టినప్పటినుంచి ఆప్ప్రభుత్వ పనితీరును గమనిస్తూ వచ్చారు. దేశ రాజధాని పరిసరప్రాంతాలు కేంద్రపాలిత ప్రాంతం కేంద్రం అధీనంలోనే ఉంటున్నందున ఢిల్లీని పార్టీ ఖాతాలోవేసుకుంటే పాలన సౌలభ్యం మరింతమెరుగుపడుతుందని ముందునుంచి భావించారు. ఆదిశగానే వ్యూహాలను అమలుచేసి ఢిల్లీలో కాషాయ జెండాను ఎగురవేసారు.

# ప్రజల తీర్పును అంగీకరిస్తున్నాం

>> బిజెపికి ఆయన అభినందనలు తెలిపారు. ప్రజలు ఎంతో విశ్వాసంతో గెలిపించారని, ప్రజల ఆకాంక్షలమేరకు పనిచేస్తుందని ఆశిస్తున్నట్లు కేజ్రీవాల్ పేర్కొన్నారు. గడచిన పదేళ్లలో విద్య, ఆరోగ్యం, మంచినీరు, విద్యుత్ రంగాల్లో గణనీయమైన కృషిచేసామని అన్నారు. ఢిల్లీలో మౌలికవసరులు పెంపొందించేందుకు కృషిచేసామన్నారు. ఎన్నికల్లో పార్టీ విజయానికి పార్టీకేడర్ మొత్తం అకుంఠిత దీక్షతో పనిచేసిందని అభినందించారు. న్యూఢిల్లీ సెంట్రల్ నియోజకవర్గంలో నాలుగు వేల ఓట్ల తేడాతో ఆయనపై బిజెపి అభ్యర్థి పర్వేష్వర్మ గెలిచిన సంగతి తెలిసిందే.

# కాగ్ నివేదిక ఇస్తాం

>> న్నారు. ఈరోజు ఢిల్లీ ప్రజలంతా నాపై విశ్వాసం ఉంచినందుకు శిరసువంచి అభివాదం చేస్తున్నట్లు మోడీ అన్నారు. అభివృద్ధిలో ఢిల్లీని పరుగులు పెట్టిస్తానని ఈసందర్భంగా ఢిల్లీప్రజలకు హామీ ఇస్తున్నట్లు ఆయన చెప్పారు. అభివృద్ధి, విజన్, నమ్మకానికి దక్కిన విజయమే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయం అన్నారు. ఈ విజయం అవిశ్రాంతంగా పోరాడిన ప్రతి బిజెపి కార్యకర్తకు దక్కుతుందని అభినందించారు. మార్పుకోరుతూ ఢిల్లీప్రజలు ఇచ్చిన తీర్పు కేవలం సిటీగా పరిమితం కాదని యావద్దేశానికి వర్తించే చరిత్రాత్మక తీర్పు అని మోడీ శ్లాఘించారు. భిన్న సంస్కృతులకు నిలయమైన ఢిల్లీనిమినీ హిందూస్థాన్గా భావిస్తామన్నారు. అవినీతికి వ్యతిరేకంగాపార్టీ పెట్టినవారు పూర్తి అవినీతిలో కూరుకుపోయారని అన్నారు. ఢిల్లీ తొలి అసెంబ్లీ సమావేశాల్లోనే కాగ్ నివేదిక ప్రవేశపెడతామని మోడీ హెచ్చరించారు. వాయుకాలుష్యం పారిశుధ్యసమస్యలు పట్టిపీడిస్తున్నాయని, ఆప్ప్రభుత్వంలో యమునా కాలుష్య కాసారంగా మారిపోయిందని, యమునాలో విషం కలిపారంటూ హర్యానాపై తప్పుడు ఆరోపణలుచేసారని, యమునాను ఆప్ప్రభుత్వం అపవిత్రం చేసిందని కాలుష్యకోరలనుంచి యమునానదిని రక్షిస్తామని ఎంత కష్టమైనా యమునా నదిని ప్రక్షాళనచేస్తామని ప్రధాని అన్నారు.

అలాగేసభలో కాంగ్రెస్పైనా ఛలోక్తులు విసిరారు. ఢిల్లీ ఫలితాల్లో కాంగ్రెస్ జీరో హ్యాట్రిక్ కొట్టిందని వ్యాఖ్యానించారు. వరుస ఓటములతో కాంగ్రెస్కు గోల్డ్మెడల్ ఇవ్వవచ్చని అన్నారు. కాంగ్రెస్ మునిగిపోవడమే కాకుండా వారి మిత్రులను కూడాముంచేస్తోందని వ్యంగ్యోక్తులు సంధించారు. ఇండియా కూటమిలోని పార్టీలకు కాంగ్రెస్ నిజస్వరూపం తెలిసిపోయిందని ఓటుబ్యాంకు రాజకీయాలను మిత్రులు కూడా గ్రహించారని మోడీ పేర్కొన్నారు. పూర్వాంచల్ ఓటర్లకు ప్రధాని మోడీ ధన్యవాదాలు తెలిపారు. సభకు బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా అధ్యక్షత వహించారు. ఢిల్లీ విజయం బిజెపి క్షేత్రస్థాయిలో పనిచేసిన ప్రతి కార్యకర్త విజయం అని నడ్డా పేర్కొన్నారు.

# ఢిల్లీ సెక్రటేరియట్ సీజ్

>>మేరకు సాధారణపరిపాలనశాఖ ఉత్తర్వులు జారీచేసింది. భద్రతాపరమైన సమస్యలు రికార్డుల భద్రతను పరిరక్షించుకునేందుకు ఈ అభ్యర్థన చేసామని జీఏడి పేర్కొంది. సచివాలయంలోని అన్ని శాఖల ఇన్ఛార్జిలు సెక్రటేరియట్ కార్యాలయాలు మంత్రుల క్యాంపు కార్యాలయాలకు ఈ ఉత్తర్వులు వర్తిస్తాయని అన్ని రికార్డులుభద్రపరచడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టంచేసింది. ఈ ఫలితాల వేళ అదీ బిజెపి విజయం సాధించిన తర్వాత ఈనిర్ణయం వెలువడటం తీవ్ర చర్చకు దారితీసింది. అయితేఈ ఉత్తర్వులు సాధారణ పరిపాలనలో భాగమని అధికార మార్పిడి జరగబోతున్న తరుణంలో ముఖ్యమైన ప్రభుత్వ రికార్డులు దుర్వినియోగం కాకుండాచూడటమే వాటి ఉద్దేశ్యమని అధికారులు చెపుతున్నారు. ఎగ్జిట్పోల్స్ అంచనాలు నిజంచేస్తూ అసెంబ్లీ ఎన్నికల్లో ఢిల్లీ ఓటర్లు బిజెపికి పట్టం కట్టారు. కమలదళం హోరులో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీపార్టీకొట్టుకునిపోయింది. శనివారం వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బిజెపి మ్యాజిక్ఫిగర్ 36ను దాటేసింది. హ్యాట్రిక్సాధించాలనుకున్న ఆప్ ఆశలకు గండికొట్టింది.

# పదేళ్ల అరాచకానికి తెర

>> ప్రచారం చేసిన చోట బీజేపీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలిచారని గుర్తుచేశారు. ఎన్నికల్లో ఓడిపోయిన వారు ఏం మాట్లాడాలనేది ముందుగానే నిర్ణయించుకుంటారని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు.

**విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ నేతలు ఘనంగా సంబరాలు:** విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ నేతలు ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఢిల్లీ పీఠాన్ని కమలనాథులు కైవసం చేసుకోవడంతో బీజేపీ శ్రేణులు బాణసంచా కాల్చి, మిఠాయిలు తినిపించుకుని, నృత్యాలు చేశారు. ఢిల్లీ గడ్డ బీజేపీ అడ్డా అంటూ నినాదాలు చేశారు. విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు షేక్ బాజీ, పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరాం, ఇతర పార్టీ నేతలు పాల్గొన్నారు. సామాన్యుల పార్టీగా ప్రారంభమై అవినీతిలో ఊబిలో కూరుకుపోయిన ఆప్నకు ఢిల్లీలోని అన్ని వర్గాల ఓటర్లూ గుణపాఠం చెప్పారని, ఎన్నికల్లో ప్రజల తీర్పు కాంగ్రెస్తోపాటు ఆమ్ఆద్మీ పార్టీకీ ఓ గుణపాఠమని అన్నారు.

డబుల్ ఇంజిన్ సర్కార్ ద్వారానే ఢిల్లీ అభివృద్ధి సాధ్యమన్న విశ్వాసంతోనే భారతీయ జనతా పార్టీని ప్రజలు ఆదరించారని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి అన్నారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ విజయభేరి మోగించిన నేపథ్యంలో, ఏలూరు జిల్లా పార్టీ కార్యాలయంలో వద్ద నిర్వహించిన సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలతో కలిసి బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. అవినీతి, అక్రమాలే ఆప్ పతనానికి కారణమని, ఇవాళ దేశం మొత్తం సంక్షేమం, అభివృద్ధి అందిస్తున్న బీజేపీ వైపు చూస్తున్నాయని చౌదరి అభిప్రాయపడ్డారు. చిట్టచివరి వ్యక్తి వరకూ సంక్షేమ ఫలాలు అందాలన్న కృతనిశ్చయంతో బీజేపీ పథకాలను అమలుచేస్తోందని, అందుకే ఇవాళ దేశం నలు మూలలా పార్టీ విజయకేతనం ఎగురవేస్తోందని ఆయన తెలియజేశారు.



ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి విజయం పట్ల పాట్నాలో శనివారం సంబరాలు చేసుకొంటున్న ఆపార్టీ మహిళా నేతలు

# బిజెపి విజయం చరిత్రాత్మకం

>> స్వాగతించదగ్గ పరిణామం. డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారా దేశ రాజధానిలో సమ్మిళిత అభివృద్ధి, సంక్షేమం క్షేత్ర స్థాయికి చేరతాయి. ఢిల్లీ అభివృద్ధికీ, దేశ రాజధానిలోని ప్రజల శ్రేయస్సు, సంక్షేమం కోసం వికసిత సంకల్ప్ పత్రం ద్వారా బీజేపీ ఇచ్చిన హామీలు ప్రజల మెప్పు పొందాయి. నరేంద్ర మోదీ ఢిల్లీ ప్రజలు ఉంచిన విశ్వాసానికి ప్రతీక అక్కడి ఘన విజయం. ఆర్థిక అవకతవకలకు ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాల అమలు, పరిపాలన సాగుతాయని అక్కడి ప్రజలు విశ్వసించారు. కేంద్ర హోమ్ శాఖామాత్యులు అమిత్ షా దేశ రాజధాని ప్రజల ఆకాంక్షలు అర్థం చేసుకొన్నారు. ఆయన రాజకీయ అనుభవం, చాతుర్యం సత్ఫలితాలను ఇచ్చాయి. కేంద్ర ఆరోగ్య శాఖామాత్యులు, బీజేపీ జాతీయ అధ్యక్షులు జె.పి.నడ్డా కూటమిని ముందుకు తీసుకువెళ్లడంలో సఫలీకృతులయ్యారు.

ఢిల్లీ శాసన సభ ఎన్నికల్లో విజయానికి మూలకారకులైన నరేంద్ర మోదీ కి, అమిత్ షా జె.పి.నడ్డా, బీజేపీ, మిత్రపక్ష నాయకులకు హృదయపూర్వక అభినందనలు.

## బిజెపిని మరోసారి గెలిపిస్తున్నందుకు

# రాహుల్ గాంధీకి అభినందనలు

### ఢిల్లీ ఫలితాలపై సెటైరికల్ ట్వీట్, పాత వీడియోను పంచుకున్న కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి8:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ స్పష్టమైన ఆధిక్యం చూపింది. విజయం ఖాయం చేసుకుంది.

ఈ నేపథ్యంలోనే ఢిల్లీ ఎన్నికల ఫలితాల ట్రెండ్ పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సోషల్ మీడియా వేదికగా స్పం దించారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని ఎద్దే వా చేస్తూ పోస్టు పెట్టారు. 'బీజేపీని మరోసారి గెలిపిస్తున్నందుకు రాహుల్ గాంధీకి అభినం దనలు' అంటూ కెటిఆర్ ట్వీట్ చేశారు.దీనికి 2024లో ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూ వీడియోను కేటీఆర్ జతచేశారు.

# కృష్ణానదిపై 9 వంతెనలు

>> గతంలో ఉన్న ప్లాను. దీన్ని ప్రస్తుతం అమలు చేసేందుకు వీలుగా ప్రకాశం బ్యారేజీ నుండి దిగువకు రిటైనింగ్ వాల్స్ చేపడుతున్నారు. ఎన్టిఆర్ జిల్లావైపు గోడ నిర్మాణం పూర్తి చేయగా, గుంటూరు జిల్లావైపు నిర్మాణానికి ఇటీవల రూ.294కోట్లు కేటాయించారు. దీనిలో భాగంగానే పెదపులిపాక సమీపంలో బ్యారేజీ నిర్మాణం చేపట్టాలనేది గత ప్లాను. ఇటీవల ఇచ్చిన మాస్టర్ప్లానులో దీన్ని కూడా చూపించారు.

ప్రసుతం కృష్ణానదిపై కృష్ణా, గుంటూరు జిల్లాల మధ్యలో ప్రకాశం బ్యారేజీ, కనకదుర్గ వారధి ఉన్నాయి. కృష్ణా, బాపట్ల జిల్లాలను కలుపుతూ పెనుమూడి వారధి ఉంది. వీటికితోడు త్వరలో రాజధానిలో నుండి వెళ్లే పశ్చిమ జాతీయ రహదారి వంతెన అందుబాటులోకి రానుంది. ఇవి కాకుండా మరో ఆరు వంతెనలు ఏర్పాటు చేయనున్నారు. ఔటర్రింగురోడ్డుకు అనుసంధానంగా అమరావతి పశ్చిమ ప్రాంతంలో అమరావతి, మున్నలూరు మధ్య అతిపెద్ద వంతెన నిర్మించనున్నారు. వైకుంఠపురం కేతనకొండ మధ్యలో ఇన్నర్రింగురోడ్డుపై మరో వంతెన నిర్మిస్తారు. ఉద్దండ్రాయునిపాలెం, ఇబ్రహీంపట్నం మధ్య రాజధాని ఐకానిక్ బ్రిడ్జి కట్టనున్నారు. వీటితోపాటు వెంకటపాలెం, సూరాయపాలెం మధ్యలో పశ్చిమ జాతీయ రహదారి వంతెన పూర్తవుతోంది. మొత్తం నాలుగు వంతెనలు అమరావతి నూతన నగరంతో కలిసే విధంగా నిర్మించనున్నారు.

# కమలం జోరుకు కంగుతున్న ఆప్ దిగ్గజనేతలు!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** దేశరాజధాని ఢిల్లీలో కీలకపరిణామం చోటుచేసుకుంది. అధికార ఆప్ అగ్రనేతలకు ఢిల్లీ ఓటర్లు షాకులిచ్చారు. ఆప్ జాతీయ కన్వీనర్ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఈ ఎ న్నికల్లో ఓటమిని చవిచూసారు. ఆయనతోపాటు అగ్రనేతలు మనీష్సిసోడియా, సత్యేంద్రజైన్లు కూడా ఓటమి పాలయ్యారు. న్యూఢిల్లీ సెంట్రల్ నియోజకవర్గంనుంచి పోటీచేసిన కేజ్రీవాల్పై బిజెపి అభ్యర్థి పర్వేష్ వర్మ గెలిచారు. అయితే ఈ ముగ్గురునేతలు ఢిల్లీ మద్యం కుంభకోణంకేసులో నిందితులుగా ఉన్న సంగతి తెలిసిందే. ముగ్గురునాయకులు జైలుశిక్ష అనుభవించి బయటకు వచ్చారు. దీనితో వీరిని ప్రజలు ఓడించారు.మరోవైపు కల్కాజి నియోజకవర్గంలో సీఎం అతిశి మాత్రం విజయం సాధించారు. జంగ్పురలో బిజెపి అభ్యర్థి తర్వీందర్సింగ్చేతిలో మనీష్ సిసోడియా పరాజయం పాలయ్యారు. అలాగే షాకుర్బస్తీలో సత్యేందర్జైన్సైతం ఓటమి పాలయ్యారు. అదేవిధంగా మరో ప్రముఖ ఆప్నేత సౌరభ్భరద్వాజ్మాత్రం గ్రేటర్ కైలాశ్ స్థానంలోమూడోసారి గెలిచారు. బిజెపికి చెందిన శిఖారాయ్పై ఆయన గెలిచారు. అదేవిధంగా ఆప్ రాజకీయ వ్యవహారాల కమిటీ నేత పాఠక్ బిజెపి అభ్యర్థి ఉమంగ్బజాజ్చేతిలో రాజిందర్నగర్స్థానంలో ఓటమి పాలయ్యారు.

# ఢిల్లీ సిఎం రేసులో పర్వేష్సింగ్ వర్మ

## మహిళ అయితే భాంసురి స్వరాజ్, మీనాక్షిలేఖి,స్మృతి ఇరానీ?

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** రెండున్నరదశాబ్దాల నిరీక్షణ తర్వాత ఢిల్లీ పీఠంపై ఇపుడు కాషాయం జెండా ఎగిరింది. దేశరాజధాని అధికారాన్ని ఎవరికి అప్పగిస్తుందో అన్న ఉత్కంఠమధ్యజరిగిన ఎన్నికల్లో బిజెపి ఏకైక అతిపెద్దపార్టీగా అవతరించింది. మెజార్టీ మార్కు 36 స్థానాలను దాటి ఏకంగా 48 స్థానాలు కైవసంచేసుకుంది. సీఎం రేసులో ప్రధానంగా ఉన్న పర్వేశ్ సాహిబ్ సింగ్వర్మ ఈ విజయంపై మాట్లాడుతూ ఢిల్లీప్రజలకు ధన్యవాదాలుచెప్పారు. ప్రధాని మోడీ నాయకత్వంలోనే డబుల్ ఇంజన్ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తామన్నారు. ఇక సీఎం పదవి పరంగా ఆయన మాట్లాడుతూ అధిష్టానం నిర్ణయమే అందరికీ శిరోధార్యమని ఎవరి అంచనాలు ఎవరికి ఉన్నా హైకమాండ్ నిర్ణయమే ఫైనల్ అని ఖరాఖండిగాచెప్పారు. పర్వేశ్ మాజీ సీఎం సాహిబ్సింగ్ వర్మ కుమారుడు. 2014నుంచి 2024 వరకూ పశ్చిమఢిల్లీనుంచి లోక్సభ సభ్యుడిగా కొనసాగారు. 2019లో జరిగిన ఎన్నికల్లో ఆయన రికార్డుస్థాయిలో 5.78 లక్షల ఓట్ల మెజార్టీతో గెలిచారు. ప్రస్తుతం బిజెపి హైకమాండ్ ఢిల్లీ పాలనపగ్గాలు పర్వేశ్చేతికి అందించే అవకాశాలే ఎక్కువ అని స్పష్టం అవుతోంది. వీరుకాకుండా ఢిల్లీ బిజెపి చీఫ్ వీరేంద్రసచ్దేవాకూడా రేసులో ఉన్నారు. అలా కాకుండా మహిళకే అవకాశం ఇవ్వాలని భావిస్తే బిజెపి ఎంపి మాజీ సీఎం సుష్మస్వరాజ్ కుమార్తె భాంసురి స్వరాజ్ పేరుకూడా వినిపిస్తోంది. అలాగే కరోల్బాగ్నుంచి పోటీచేసిన దుష్యంత్కుమార్ గౌతమ్, ఎంపిలుగా ఉన్న మీనాక్షిలేఖి, అమేథిలో ఓటమి చవిచూసిన కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీ పేర్లు కూడా వినిపిస్తున్నాయి.



పర్వేశ్ సాహిబ్ సింగ్వర్మ

# కుంభకోణాలు, నాయకత్వ లేమితోనే ఓటమి

## ఢిల్లీ ఎన్నికల్లో ఆప్ ఓటమిపై అన్నాహజారే



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** దేశరాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఓటమిపై సామాజిక కార్యకర్త అన్నా హజారే స్పందించారు. అరవింద్కేజ్రీవాల్ విధానాలు, నిర్ణయాలు మద్యం పాలసీ కుంభకోణాలు, నాయకత్వలోపం వంటివి ఓటమికి కారణాలని విమర్శించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అరవింద్కేజ్రీవాల్ తీరుపై మండిపడ్డారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పనితీరు సరిగ్గాలేక పోవడానికి కారణం సరిపోని నాయకత్వం కుంభకోణాలు, రాజకీయ వివాదాలపై దృష్టికేంద్రీకరించడమే కారణమన్నారు. ఆప్నేతలకు తాను పదేపదే సలహాలు ఇచ్చినా వారు పట్టించుకోలేదని అన్నాహజారే అన్నారు. ఎన్నికల అభ్యర్థులు స్వచ్ఛమైన వ్యక్తిత్వం, స్వచ్ఛమైన మనస్సు, కళంకంలేని ఖ్యాతి కలిగి ఉండాలని ఎప్పుడూ చెపుతూనే ఉన్నానని అయితే ఆప్ దానిని కోల్పోయిందని వారుమద్యం, డబ్బుతో కూడిన కుంభకోణాల్లో చిక్కుకున్నారన్నారు. అరవింద్ కేజ్రీవాల్ప్రతిష్టను దెబ్బతీసారని అందుకే ఎన్నికల్లో ఓట్లు సంపాదించడానికి వారు ఇబ్బందిపడ్డారన్నారు. మరోవైపు అరవింద్ కేజ్రీవాల్ నిరంతరం మంచి వ్యక్తిత్వాన్ని ప్రోత్సహించినా ఎన్నికల్లో పనిచేయలేదని హజారే అన్నారు. మద్యంకుంభకోణాల్లో ఆయన ప్రమేయం ఉందని ప్రజలు విశ్వసించారన్నారు. ఆరోపణలు రాజకీయాల్లో భాగమే కానీ అమాయకత్వాన్ని వారు కాపాడుకోవాలి. సత్యం ఎప్పుడూ సత్యంగానే ఉంటుందన్నారు. ఆప్తో దూరంగా ఉండాలని తాను మొదటి నుంచి నిర్ణయించుకున్నట్లు అన్నా హజారే అన్నారు. ఒకసమావేశం జరిగితే ఆపార్టీలో చేరకూడదని అనుకున్నానని అప్పటినుంచి దూరంగా ఉన్నానన్నారు. ప్రతిఫలం ఆశిం చకుండా లక్ష్యం సాధించడానికి ప్రయత్నించడం సరైన విధానమని దీన్ని గ్రహించడంలోకేజ్రీవాల్ విఫలం అయ్యారని అందుకే నిండా మునిగి పోయారన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 9-02-2025, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
ద్వాదశి రా.7.26
ఆరుద్ర సా.5.52
వర్జ్యం : తె.5.56-7.32
దు.సా.4.38-5.24
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి. శుభకార్యాలలో పాల్గొంటారు.

**వృషభం :** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**మిథునం:** పనులలో తొందరపాటు వద్దు. ఖర్చులు పెరుగుతాయి ప్రయాణాలు.

**కర్కాటకం :** ఆలోచనలు స్థిరంగా ఉండవు. దైవదర్శనాలు మిత్రుల కలయిక. పనులు సకాలంలో పూర్తి.

**సింహం:** వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. ఆర్థిక లాభాలు పొందుతారు. నూతన వస్తు లాభాలు.

**కన్య :** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది.

**తుల :** దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృశ్చికం:** కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. మిత్రుల నుండి శుభవార్తలు అందుకొంటారు.

**ధనుస్సు:** వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. వాహన సౌఖ్యం.

**మకరం:** రుణబాధలు ఎదురైఅధిగమిస్తారు. మిత్రులతో విభేదాలు ఏర్పడిన పరిష్కరించుకొంటారు.

**కుంభం:** స్వల్ప అనారోగ్యం సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. ధన వ్యయం పెరుగుతుంది.

**మీనం :** వృత్తి, వ్యాపారాలు నిరాశపరుస్తాయి. అనుకోని ఖర్చుల ఎదురైన సమర్థవంతంగా నిర్వహిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

09-02Pg3exHMNWJQEV.qxd:09-02Pg3exHMNWJQEV.qxd 01/01/01 8:00 AM Page 1





## విజయసాయిరెడ్డి నాటకాలాడుతున్నారు

### - టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

**విజయవాడ.ఫిబ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** దోపిడీలో,అవినీతిలో భాగస్వాములైనా వైఎస్ జగన్, విజయసాయి రెడ్డిలు కలిసి నాటకాలాడు తున్నారని, ఇద్దరినీ నమ్మటానికి లేదని తెలుగుదేశం రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. జగన్నాటకాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దారుణాలు, దోపిడీలు, దాడులకు కేరాఫ్ అడ్రస్ జగన్ మోహన్ రెడ్డి అని మండిపడ్డారు. జగన్ 1.0, 2.0 రెండు కూడా ప్రజాధనం దోపిడీనే ప్రధాన లక్ష్యమని దుయ్యబట్టారు. ప్రజా తీర్పును గౌరవించలేని వారు ఇక కార్యకర్తలను ఏం గౌరవిస్తాడని నిలదీశారు. జగన్ మళ్లీ అధికారంలోకి రావడం పగటి కలే అని ఎద్దేవా చేశారు. విశ్వసనీయత, నీతి, నిజాయితీల గురించి జగన్ మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు అల్లినట్లు ఉందని విమర్శించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఏనాడు పరిపాలన చేయని జగన్ అధికారం కోల్పోవటాన్ని జీర్ణించుకోలేక పోతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ప్రజా తీర్పును గౌరవించడం రాదు కాబట్టే అసెంబ్లీకి రాను అంటున్నాడని ధ్వజమెత్తారు. నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలు హరించేలా సొంత డిస్టిలరీలు జగన్ నడిపారని ఆరోపించారు. బీసీలను జగన్ నట్టేట ముంచి రిజర్వేషన్లలో కోత పెడితే, చంద్రబాబు ఏడు నెలల్లో పునరుద్ధరణ చేశారన్నారు.

# నవ్వు ఆరోగ్యానికి దివ్య ఔషధం

### - రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి కమిషన్ చైర్ పర్సన్ పొడపాటి తేజస్వి
### - సుమధుర హాస్య నాటికల పోటీలు, వార్షికోత్సవం ప్రారంభం



**విజయవాడ.ఫిబ్రవరి 8,ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యం మనం ఎదుర్కొనే ఒత్తిళ్లను అధికమించి హాయిగా నవ్వుకోవడానికి మనం ప్రయత్నించాలని, మనిషి ఆరోగ్యానికి నవ్వే దివ్య ఔషదం అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి కమీషన్ చైర్ పర్సన్ పొడపాటి తేజస్వి అన్నారు. సుమధుర కళా నికేతన్ 27వ తెలుగు హాస్య నాటికల పోటీలు,51వ వార్షికోత్సవం సిద్ధార్థ కళా పీఠం సౌజన్యం తో మొగల్ రాజ్ పురం లోని పి బి సిద్దార్థ కళాశాల ఆడిటోరియంలో ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు ముఖ్యఅతిధిగా విచ్చేసిన పొడపాటి తేజస్వి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ ఎదుటి వారిని ఏడిపించడం సులభమే, కాని నవ్వించడం కష్టం అన్నారు. కళాకారులు తమ హాస్యనటనతో మనల్ని ఆనందింపజేయడం అభినందనీయం అన్నారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకుని నాటకరంగ అభివృద్ధికి కృషి చేద్దాం. ప్రభుత్వం తరుపున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కళాకారుడైన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారం నాటకరంగానికి ఎల్లవేళలా ఉంటుందన్నారు. ఇతర రాష్ట్రాల్లో కళలకు మంచి ప్రోత్సాహం ఉంది అని తేజస్వి అన్నారు. ఇటువంటి కళలకు ప్రజల ప్రోత్సాహం అవసరం అన్నారు. సుమధుర గౌరవాధ్యక్షులు డాక్టర్ యం సి దాస్ స్వాగతం పలుకుతూ నేటి సినిమాల్లో వస్తున్న వెకిలి, బూతు హాస్యాన్ని నిరసించాలన్నారు. కుటుంబ సమేతంగా చూడతగ్గ హాస్యనాటికలను ప్రత్సహించాలని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన సామంతపూడి నరసరాజు తాము అత్యంత వ్యయప్రయాసలతో పోటీలను నిర్వహించేది ప్రజల ఆనందం కోసమేనన్నారు. కళా పరిషత్ చైర్మన్ డాక్టర్ ఎన్ మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి పసుమర్తి విజయ భాస్కర శర్మ సంస్థ ఆశయాలను వివరిస్తూ పేద కళాకారులకు చేయూతను అందిస్తున్నట్లు తెలిపారు. సిద్ధార్థ కళా పీఠం అధ్యక్షులు పి లక్ష్మణ రావు ప్రసంగిస్తూ యువతను ఈ కళలపట్ల ఆకర్షితులను చేయాలన్నారు. సభలో కళావిపంచి, హైదరాబాదు అధ్యక్షులు బొప్పన నరశింహారావు, బాలోత్సవ్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి కొండలరావు, గాంధీ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ వేమూరి వెంకటరావు ప్రసంగించారు. ప్రముఖ రంగస్థల సినీనటులు, రచయిత ఎస్ కె మిశ్రో కు జి రాధాకృష్ణ మూర్తి(జిఆర్కె) స్మారక పురస్కారం అందించి ఘనంగా సత్కరించారు. సత్కార అనంతరం మిశ్రో మాట్లాడుతూ తన కష్టాలను మర్చిపోయి ప్రేక్షకులను వినోదపరుస్తున్న కళాకారుడు ధన్యజీవి అన్నారు. అనంతరం హాస్య నాటిక పోటీలలో తొలి ప్రదర్శనగా కళాంజలి, హైదరాబాదు వారిచే వీడేం మగాడండి బాబూ నాటిక ప్రదర్శనతో ప్రేక్షకులను నవ్వించారు. చదువు, ఉద్యోగం రాకపోయినా, ఆటల్లో ఓడినా,సకాలంలో పెళ్ళి కాకపోయినా వీడేం మగాడండి బాబూ అంటారు. మగాడి అవస్థలను చక్కటి హాస్యంతో ప్రదర్శించారు. దీనిలో శోభారాణి, సురేంద్ర, కొల్లా రాధాకృష్ణ, తిరుమల, దర్శకుడు జి ఎస్ చలపతి నటించగా, పి టి మాధవ్ రచన చేశారు. తదుపరి సహృదయ, ద్రోణాదుల వారు వర్క్ ఫ్రం హోమ్ నాటిక, అద్దేపల్లి భరత్ కుమార్ రచనను, కె మహేంద్ర దర్శకత్వంలో ప్రదర్శించారు. ఇందులో దర్శకుడు డి మహేంద్ర, కొత్త శివరాం ప్రసాద్, ఆళ్ళ హరిబాబు, షేక్ షఫీ ఉజ్మా, వి నాగేశ్వరరావు, లహరి పాల్గొన్నారు. కాఫీ కలపడం కూడా రాని భార్యతో కొత్త కాపురం పెట్టి, అన్ని సపర్యలూ చేస్తుంటాడు సాఫ్ట్ వేర్ ఉద్యోగి సుధీర్. వర్క్ ఫ్రం హోమ్ పర్మిషన్ తీసుకుని ఇంటి పని, ఆఫీస్ పని తో సతమతమయ్యే ఇబ్బందులను నవ్వుల నజరానాగా అందించారు. తొలుత సింగారమణి సి హెచ్ అజయ్ కుమార్ శిష్య బృందం స్వాగత నృత్యాలతో అలరించారు. ఇంపైన నాదస్వరం వినిపించారు. సుమధుర సంయుక్త కార్యదర్శి డాక్టర్ డి కైలాసరావు చక్కటి వ్యాఖ్యానం అందించగా, కోశాధికారి డి వి శివరాం, కార్యనిర్వాహక కార్యదర్శి పి ఎస్ ఎన్ మూర్తి, బి ఆంజనేయ రాజు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## మహానాడు రోడ్డు పేరు యధాతథం, ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**విజయవాడ,ఫిబ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** మహానాడు రోడ్డు పేరును యధాతథంగా ఉంచాలంటూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో దేవినేని అవినాష్ ప్రోద్బలంతో మహానాడు రోడ్డు పేరును దేవినేని రాజశేఖర్ పేరుగా మార్చారు. మహానాడు పేరు కొనసాగించాలంటూ స్థానికుల నుంచి పెద్దఎత్తులో విజ్ఞప్తులు ప్రభుత్వానికి వచ్చాయి. స్థానికుల విజ్ఞప్తితో పాటు రోడ్డు చరిత్రను వివరిస్తూ మున్సిపల్ కమిషనర్‌కు విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు లేఖ రాశారు. ఈ లేఖపై స్పందించి రికార్డును పరిశీలించి, సమగ్ర నివేదికను ప్రభుత్వానికి మున్సిపల్ కమిషనర్ నివేదించారు.

## పేదరిక నిర్మూలనకు ప్రభుత్వ కార్యక్రమంలో ప్రజా భాగస్వామ్యం అవసరం: సిఎం చంద్రబాబు

### - అన్నక్యాంటీన్‌కు విజయవాడ కానూరుకు చెందిన గుమ్మడి నాగేశ్వరరావు రూ.5 లక్షల విరాళం

**విజయవాడ, ఫిబ్రవరి8, ప్రభాత వార్తప్రతినిధి:** పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వ కార్యక్రమంలో ప్రజా భాగస్వామ్యం అవసరమని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. అన్నక్యాంటీన్‌కు విజయవాడ కానూరుకు చెందిన గుమ్మడి నాగేశ్వరరావు రూ.5 లక్షల విరాళం ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని కుటుంబ సభ్యులతో కలిసి రూ.5 లక్షల చెక్కును అందించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావును సీఎం అభినందించారు.ఇదే విధంగా అన్న క్యాంటీన్ నిర్వహణకు దాతలు మరింతగా ముందుకు రావాలన్నారు.అమరావతి నిర్మాణంలోను ప్రజా సహకారం అవసరమన్నారు.ప్రభుత్వానికి ఆయా కార్యక్రమాలకు ప్రజలందించే విరాళాలు,ఇతర సహకారాలను పారదర్శకంగా వెల్లడిస్తామన్నారు.



## గూడ్స్ రైలు ప్రమాదంపై విచారణ!

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ ప్రధాన కేంద్రంలో ఈ నెల 4వ తేదీన జరిగిన గూడ్స్ రైలు ప్రమాదంపై రైల్వే అధికారులు విచారణ చేపట్టారు. ఈ నెల 4న మంగళవారం సాయంత్రం 6.7గంటల ప్రాంతంలో గుంతకల్లు జంక్షన్ సౌత్ క్యాబిన్ ఎదురుగా కిలోమీటర్ నెంబర్ 442/26-28,పాయింట్ నెంబర్ 84వద్ద,తోరణగల్లు నుంచి గుత్తి వైపు వెళ్తున్న బిటిబిఆర్/ఎన్ గూడ్స్ రైలుకు చెందిన 26వ వ్యాగన్ నెంబర్ ఇసిఆర్ 73121189916 వ్యాగన్‌కు చెందిన అన్ని చక్రాలు పట్టాలు తప్పగా,27వ వ్యాగన్ నెంబర్ ఎస్‌డబ్ల్యుఆర్ 73150805924వ్యాగన్‌కు చెందిన ఒక ట్రక్ చక్రాలు పట్టాలు తప్పాయి.

ఈ ప్రమాదంపై డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా విచారణకు ఆదేశించారు. దీంతో శనివారం నుంచి విచారణ ప్రారంభమైంది.

## న్యాయ వ్యవస్థపై నమ్మకం కలిగించాల్సిన బాధ్యత న్యాయవాదులపై ఉంది

### - సుప్రీంకోర్టు న్యాయమూర్తి సరస వెంకట నారాయణ భట్



జ్యోతిప్రజ్వలనం చేసిన హైకోర్టు న్యాయమూర్తి దృశ్యం

**పలమనేరు,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:** న్యాయ వ్యవస్థపై నమ్మకం కలిగించాల్సిన బాధ్యత న్యాయవాదులపై ఉందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి సరస వెంకట నారాయణ భట్ తెలిపారు. చిత్తూరు జిల్లా పలమనేరు పట్టణంలో నూతనంగా రూ.15.18 కోట్లతో నిర్మించిన కోర్టు భవనాని సుప్రీం కోర్టు న్యాయమూర్తి సరస వెంకట నారాయణ భట్ శనివారం ప్రారంభిచారు. ఈ మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావ్,చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు,న్యాయమూర్తులు వారిని ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు న్యాయమూర్తి సరస వెంకట నారాయణ భట్ మాట్లాడుతూ ప్రజలలో న్యాయవ్యవస్థపై నమ్మకం పెంచే బాధ్యత న్యాయవాదులకు ఉందని గుర్తుచేశారు.10 సంవత్సరాలలో సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పలు కోర్టు భవనాలను ప్రారంభించాను అయితే మదనపల్లె,పలమనేరు కోర్టులను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.పలమనేరులో గతంలో చిన్న గదులలో ప్రజలకు న్యాయ పరిష్కారం జరిగేదని, నేడు నూతన భవనం నిర్మాణం జరగడం ఆ భవనాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. సమస్యలతో వచ్చే ప్రజలకు న్యాయం అందించి ప్రజలకు న్యాయ వ్యవస్థపై నమ్మకం కలిగించాల్సిన బాధ్యత న్యాయవాదులపై ఉందన్నారు. చట్టాల ద్వారా ప్రజల ప్రాథమిక హక్కులను కాపాడుతూ న్యాయ వ్యవస్థపై నమ్మకం పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తిలు బి.కృష్ణ మోహన్,టి.సి.డి శేఖర్,తిరుమతి మూడవ అదనపు జిల్లా న్యాయమూర్తి గురునాథ్,చిత్తూరు అడిషనల్ సీనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి ఎస్.పి.డి వెన్నెల,డి ఎల్ ఎస్ ఏ సెక్రటరీ భారతి,పలమనేరు సివిల్ కోర్టు న్యాయమూర్తి ఆది నారాయణ,సివిల్ కోర్టు న్యాయమూర్తి లిఖిత,స్పెషల్ కోర్టు న్యాయమూర్తి రాధమ్మ,ఆర్డీఓ భవానీ,ఏపి బార్ కౌన్సిల్ చైర్మన్ నల్లారి ద్వారక నాథరెడ్డి,పలమనేరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లక్ష్మీపతి,న్యాయవాదులు పాల్గొన్నారు.

## రెండునెలల్లో బిసి యూనిట్లు వందశాతం పూర్తవ్వాలి :మంత్రి సవిత



**తిరుపతి,ఫిబ్రవరి 8ప్రభాత వార్తప్రతినిధి:** ప్రస్తుత ఆర్థికసంవత్సరం ముగిసేలోపు బిసి కార్పొరేషన్ల ఆధ్వర్యంలో అందజేస్తున్న స్వయం ఉపాధిపథకాల లబ్ధిదారులను ఎంపిక చేసి, వందశాతం గ్రౌండింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రబిసి సంక్షేమశాఖ మంత్రి ఎస్.సవిత అధికారులను ఆదేవించారు. బిసిలను ఆర్థికంగా అభివృద్ధిచేసేందుకు, బిసి, ఈడబ్ల్యుఎస్, కాపుకార్పొరేషన్ల ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపాధి పథకాలు అమలుచేస్తున్నారన్నారు. శనివారం మధ్యాహ్నం తిరుపతి పద్మావతి విశ్రాంతిభవనంలో ఆమె జిల్లాలోని బిసి కార్పొరేషన్, జౌళి,చేనేతశాఖ అధికారులతో సమీక్షించారు. పాడి,గొర్రెలు, మేకల పెంపకం యూనిట్లు, మహిళలకు కుట్టుమిషన్లతోబాటు ఈవెంట్‌మేనేజ్‌మెంట్ నిర్వహణపై ఆర్థిక సాయం అందించున్నట్లు తెలిపారు. జనరిక్ మందులషాపుల ఏర్పాటుకు ఆర్థికసాయం అందిస్తున్నట్లు చెప్పారు. అన్ని కులవృత్తులవారికి ఆర్థిక భరోసా కలిగించేలా యూనిట్లు ఏర్పాటుకు సబ్సిడీతో రుణాలు అందజేస్తున్నట్లు మంత్రి చెప్పారు.బిసి స్వయం ఉపాది యూనిట్ల ఏర్పాటుకు దరఖాస్తుల గడువు ఈనెల 12వరకు పొడిగించిన విషయాన్ని ఆమె అధికారులకు సూచించారు. లక్ష్యంమేరకు యూనిట్లు గ్రౌండింగ్ చేయాలన్నారు. చేనేతకు పెద్దపీట వేయాలన్నారు.

ఈ సమావేశంలో బిసి కార్పొరేషన్ ఇడి శ్రీదేవి, చేనేతజౌళిశాఖ ఏడి వరప్రసాద్, ఆప్కో జిల్లా మార్కెటింగ్ అధికారి కోటేశ్వరరావు, ఖాదీవిలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు ఏడి వెంకట్రావు, లేపాక్షి మేనేజర్ రవి పాల్గొన్నారు.

## దక్షిణ కైలాసంలో కన్నుల పండువగా భీష్మఏకాదశి

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త** దక్షిణకైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తి దివ్య క్షేత్రంలో శనివారం అంగరగ వైభవంగా భక్తి శ్రద్దలతో భీష్మఏకాదశి పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయంలోని అలంకార మండపంలో రాజేష్,సూరి గురుకుల్స్ స్వామి అమ్మవార్లతో పాటు వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామని అందంగా ఆలంకరించారు. అక్కడ ఇఓ డి.బాపిరెడ్డి పూజలు జరిపి గ్రామోత్సవానికి శ్రీకారం చుట్టారు. స్వామి అమ్మవార్లను పాతాళ వినాయకుని ఆలయం ఎదురుగా ఉన్న గోపురం నుంచి రాజగోపురం ద్వారా ఆలంకార మండపం వద్దకు చేర్చారు. అక్కడ సప్పరాలపై ప్రతిష్టించి ఉభయదారులు వెంటరాగా ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మేళ తాళాలు మంగళ వాయిద్యాలతో స్వామి అమ్మవార్లను కన్నుల పండు వగా భక్తులు దర్శించుకుం టుం డగా గ్రామోత్సవం నిర్వహించారు. తేరు వీధిలోని అభిషేక గురుకుల్ డాక్టర్ స్వామి నాథన్, ఎస్ఎంకె పరశురాం (అచ్చితా) గురుకుల్ చే హారతులందించారు. అక్కడే గల షణ్ముఖ స్వామి ఆలయం వద్ద హారతులిస్తూ ఊరేగింపు సాగింది. నెహ్రూవీధి, సినిమావీధి, బాబూ అగ్రహారం కోనేరు వద్ద నుంచి స్వామి అమ్మవార్లను విజ్ఞాన గిరి వద్ద నిర్మించిన మండపం వద్దకు చేర్చారు.

## స్వమిత్వ పథకం పనులు రాష్ట్రంలో తిరిగి ప్రారంభం

**విజయవాడ,ఫిబ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ కంఠాల్లోని ఇండ్లు, ఖాళీ స్థలాలపై ప్రజలకు యాజమాన్య హక్కులు కల్పించే స్వమిత్వ పథకం పనులు ఏపీలో తిరిగి ప్రారంభించారు. మే నెలాఖరుకల్లా 10 లక్షల ఆస్తులకు సంబంధించి క్షేత్రస్థాయిలో సర్వే పూర్తిచేసి, యాజమాన్య హక్కు పత్రాలు అందజేయాలని ప్రభుత్వం భావిస్తోంది. గత ప్రభుత్వ హయంలో ఈ పథకం నత్తనడకన సాగిందనే అభియోగాలున్నాయి,ఎన్నికల ముందు ఈ పథకం కార్యచరణకు బ్రెక్ పడింది.ఇక రాష్ట్రంలో కోటికిపైగా ఆస్తులుంటే ఐదేళ్లలో ఐదు లక్షలకే యాజమాన్య హక్కులను నిర్ధారించారు. అందులోనూ 3 లక్షలు మాత్రమే ధ్రువపత్రాలు (ప్రాపర్టీ కార్డులు) పంపిణీ చేశారు.ఈ పథకం ఆగిన నేపథ్యంలో సర్వే ప్రాధాన్యాన్ని కూటమి ప్రభుత్వం గుర్తించింది. స్వమిత్వ పథకంలో ఇచ్చే యాజమాన్య హక్కు పత్రాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చు. దీనికోసం సర్కార్ చట్ట సవరణ చేయనుంది. కీలకమైన ఇలాంటి పథకానికి గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం నిధులివ్వకుండా తూట్లు పొడిచింది. 17,554 రెవెన్యూ గ్రామాల్లో కోటికిపైగా గ్రామకంఠం ఆస్తులుంటే గత ఐదు సంవత్సరాల్లో 1410 గ్రామాల్లో 5 లక్షల ఆస్తులను మాత్రమే డ్రోన్ చిత్రాల ద్వారా సర్వే చేశారు. వీటికి సంబంధించి ముద్రించిన మూడు లక్షల ధ్రువపత్రాల్లో అప్పటి సీఎం జగన్ ఫొటో ఉండడంపై విమర్శలు వచ్చాయి.

## మిర్చిని కేంద్రం కొనాలి: కేంద్ర వ్యవసాయ మంత్రికి టిడిపి విజ్ఞప్తి

**విజయవాడ,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త ప్రతినిధి:** గత ఏడాది చివరి త్రైమాసికంలో కురిసిన వర్షాల కారణంగా మిరప పంట తీవ్రంగా దెబ్బతిన్న నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు క్వింటాల్‌కు రూ.11,600 చొప్పున చెల్లించి కేంద్ర ప్రభుత్వం మిర్చిని కొనాలని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు,తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలు కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కోరారు. ఈ అంశంపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాసిన లేఖను వారు కేంద్రమంత్రికి అందచేశారు.

# తిరుమల సమాచారం

## 12న రామకృష్ణతీర్థముక్కోటి భక్తులకు సకల సౌకర్యాలు

### అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,ఫిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో అత్యంత ముఖ్యమైన తీర్థాలలో రామకృష్ణతీర్థముక్కోటి 12వతేదీ బుధవారం జరగనుంది. ఇందుకు తరలివచ్చే భక్తులకు గోగర్భమ్‌డ్యామ్ పాయింట్ వద్దనుండి యాత్రికులను ఆర్టీసి బస్సుల్లో తరలిస్తామని తెలిపారు. ఉదయం 5గంటల నుండి మద్యాహ్నం 12గంటల వరకు భక్తులను అనుమతిస్తారు. టిటిడి అధికారులు, విజిలెన్స్, పోలీసులు సమన్వయంతో భద్రత ఏర్పాట్లు చేయాలని చౌదరి ఆదేశించారు. రామకృష్ణతీర్థముక్కోటి ఏర్పాట్లు, భద్రతపై శనివారం అన్నమయ్యభవనంలో ఇఒ సుబ్రమణ్యం, వివిఎస్ఓ సురేంద్ర ,డిఎస్ఓ శ్రీనివాసులు, పోలీసు అధికారులతో సమీక్షించారు.భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని, భద్రతాపరంగా అన్ని చర్యలు తీసుకోవాలని అదనపు ఇఒ ఆదేశించారు.

## భగవంతుని నామస్మరణతోనే ముక్తి

### - అందరికీ శుభాలు కలగాలని వేడుకున్నాం: ప్రముఖులు



**తిరుమల,ఫిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** నిరంతరం దైవనామస్మరణతోనే ముక్తికలుగుతుందని, ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారని ప్రముఖులు తెలిపారు. కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సంతోషంగా ఉండాలని వాళ్ళు ఆకాంక్షించారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ప్రముఖ గాయని శోభారాజ్, రాష్ట్రమంత్రి సవిత, జాతీయ మానవహక్కుల కమిషన్ సభ్యురాలు విజయభారతి సయాని కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. సాంప్రదాయ దుస్తుల్లో ఆనంద నిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వీరికి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. కలియుగ వైకుంఠం తిరుమల కొండపై రెండవశనివారం నాదనీరాజనం వేదికపై శ్రీవేంకటేశ్వరస్వామికి గాయని డాక్టర్ శోభారాజ్ అన్నమయ్యకీర్తనలు ఆలపించారు. వేలాదిమంది భక్తులు ఎంతో భక్తిభావంతో, ఆధ్యాత్మికతతో ఈ కీర్తనలు ఆలకించారు. అన్నమయ్య కీర్తనలు స్వామివారి సహస్రదీపాలంకార సేవలో ఆలపించారు.

## కన్నులపండుగగా 12న గరుడసేవ



**తిరుమల,ఫిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్ప గరుడసేవకు ఎంతో విశిష్టత ఉంది. గరుడసేవలో స్వామివారు లక్ష్మీకాసులహారం, పచ్చలహారం, మరిన్ని అమూల్యమైన ఆభరణాలు ధరించి ఆలయ మాఢవీధుల్లో భక్తులకు కటాక్షిస్తారు. ప్రతినెలా పౌర్ణమిరోజున గరుడసేవ నిర్వహిస్తారు. ఈనెల 12వతేదీ బుధవారం పౌర్ణమిన గరుడసేవ జగరనుంది. 108 వైష్ణవదివ్యదేశాలలో గరుడసేవకు విశిష్టత ఉంది. రాత్రి 7గంటలకు మలయప్ప వాహనంపై అధిరోహించి భక్తులకు అభయమిస్తారు.

## ఎన్ఆర్ఐలకు ఇక గోవిందుని విఐపి బ్రేక్ దర్శనం

### - ప్రతిరోజూ తల్లిదండ్రులతోనూ వందమందికి అవకాశం

**తిరుమల,ఫిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం వస్తున్న ఎన్ఆర్ఐ భక్తులకు ఇకనుండి వందమందికి విఐపి బ్రేక్ దర్శన భాగ్యం కల్పించేందుకు టిటిడి నిర్ణయించింది. ఎన్ఆర్ఐలు వారి తల్లిదండ్రులతో కలసి వచ్చినా వారికి అవకాశం కల్పించనుంది. ఈ మేరకు గతనెలలో ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి (పొలిటికల్)నుండి అందిన లేఖమేరకు టిటిడి పాలకమండలిలో చర్చించిన అధికారులు తాజాగా శనివారం ఉత్తర్వులు జారీచేశారు. ప్రస్తుతం ఈ కోటాలో 50మంది భక్తులకు మాత్రమే అవకాశం కల్పిస్తున్నారు. ఇకనుండి ఈ కోటాను పెంపుదలచేస్తూ అదనంగా మరో 50మంది ఎన్ఆర్ఐలు ఆయారోజుల్లో తిరుమలకు చేరుకుని ముందురోజు ఆధారాలతో ఫారమ్ పూర్తిచేసి దాఖలుచేస్తే విఐపి బ్రేక్ దర్శన భాగ్యం కల్పిస్తారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ రామకృష్ణకు ఆదేశాలిచ్చారు. ఈ మేరకు ఏపిఎన్ఆరక్ఐలు బ్రేక్ టిక్కెట్లు కొనుగోలుచేసి ఈ సదవకాశం వినియోగించుకోవచ్చు.

## జాగ్రత్తలతో విధులు నిర్వహించండి

### - శుచిగా లడ్డూతయారీ చేయాలి - బూందీపోటులో అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,ఫిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో శ్రీవారి లడ్డూప్రసాదం తయారీలో కీలకమైన బూందీపోటులో పనిచేసే కార్మికులు, సిబ్బంది జాగ్రత్తలతో విధులు నిర్వహించాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సూచించారు. బూందీ తయారీలో నెయ్యివినియోగం, ఇతరత్రా ముడిసరుకులు వినియోగంలో మెళకువగా ఉండాలన్నారు. బూందీపోటులో ఇటీవల అత్యాధునిక పరికరాలు ఏర్పాటుతో జాగ్రత్తలపై సూచనలు చేస్తూ ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాధంతో కలసి శనివారం రాత్రి కార్మికులతో ఆప్యాయంగా పలకరించారు. బూందీపోటులో కార్మికులు అన్ని విధాలా జాగ్రత్తలు తీసుకుని శుచిగా తయారుచేయాలన్నారు. అనంతరం లడ్డూల కౌంటర్‌లను తనిఖీ చేశారు. భక్తులకు నాణ్యతతో సేవలందించాలని సూచించారు.

## క్రీడాస్ఫూర్తిని, సమష్టితత్వాన్ని, రాష్ట్ర ఉనికిని చాటనున్న సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్

**విజయవాడ,ఫిబ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళగిరిలోని ఏసీఏ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఈనెల 10 నుండి 13వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ 2025 పోటీలు జరగనున్నాయి. విజయవాడలోని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఆడిట్) కార్యాలయం నేతృత్వంలో తొలిసారి సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ అంగరంగ వైభవంగా నిర్వహించబడుతోంది. ఈ ప్రతిష్టాత్మక క్రికెట్ టోర్నమెంట్ లో దక్షిణాది నుండి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తోన్న జట్లు పాల్గొని తలపడనున్నాయి. తొలిసారిగా ఈ క్రీడలను ఆంధ్రప్రదేశ్ లో నిర్వహిస్తోండటం గర్వించదగ్గ విషయం. ఆల్ ఇండియా క్రికెట్ టోర్నమెంట్ కు అర్హత పొందేందుకు ఈ టోర్నమెంట్ ఉపయోగపడనుందని ఆడిట్ కార్యాలయ వర్గాలు వెల్లడించాయి.

టోర్నమెంట్ లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన క్రీడాకారులు జాతీయస్థాయిలో వారి రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని పొందుతారు. టోర్నమెంట్ ప్రారంభోత్సవం 10 ఫిబ్రవరి, 2025న ఉదయం 8 గం.లకు జరుగుతుంది.

కుల గణనపై రాజకీయ దుమారం రేగుతోంది. కుల,మత, ప్రాంత వైషమ్యాలు లేని తెలంగాణ రాష్ట్రంలో కుల గణన కొత్తగా కులాల కుంపట్లు పెట్టినట్టు అవుతుంది. గత ప్రభుత్వ హయంలోని సమగ్ర కుటుంబసర్వే, ప్రస్తుత కులగణనసర్వే రెండు సర్వేలగురించి వాటి మధ్యఉన్న వ్యత్యాసాల గురించిప్రజల్లో ఉన్నఅపోహల్ని తొలగించే ప్రయత్నం చేయాలి. 2014 సర్వేలో బీసీ జనాభా శాతంలో ముస్లిం, మైనార్టీ జనాభాశాతాన్ని లెక్కించకుండా ఓసీ జనాభాశాతం 21ఉంటే అందులో నుండి13ముస్లిం మైనార్టీలను తీసేసి ఓసీ జనాభా పదిశాతంలోపు మాత్రమే అని ప్రచారం చేస్తున్నారు. అయితే అది వాస్తవ దూరమని కొంతమంది అభిప్రాయపడుతున్నారు. ఓసీల్లో ఉన్నముస్లిం,మైనార్టీల జనాభా శాతాన్ని తీసివేసినప్పుడు, బీసీల్లో ఉన్న ముస్లిం, మైనార్టీల (బీసీఈ)జనాభా శాతాన్ని తీసి వేసినపుడే అసలు ఎంతమంది ఉన్నారో తెలుస్తుంది. 2024కులగణన సర్వేలో బీసీజనాభా ముస్లిం మైనార్టీలను మినహాయించి 46.25 ఓసీ జనాభా 13.31.వాస్తవానికి బీసీజనాభా శాతం ఎక్కువగా ఉంటుందని కొంతమంది, లేదు ముస్లిం, మైనార్టీలను మినహాయించి ఓసీ జనాభా ఎక్కువగా ఉంటుందని కొన్ని కుల సంఘాల వారు వాదిస్తున్నారు. ఎవరికీ ఇష్టం వచ్చినట్టువాళ్లు మాట్లాడుతుంటే ప్రభుత్వం చేసిన ఈబృహత్తర కార్యక్రమంబూడిదలో పోసిన పన్నీరు అవుతుంది. అందుకే ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ వివరాల్లో ఏవైనా పొరపాట్లు ఉంటే సరిదిద్దుకోవాలి. వివరాలపై ప్రజల్లో ఉన్నఅనుమానాలను నివృత్తి చేయాలి. ప్రజల్లో ఉన్న అపోహలుతొలగించి, ప్రభుత్వమే ఈ వివాదానికి తెరదించాలి. తమ పరిధిలో ఉన్న అన్నిఅంశాలను పరిగణనలోకి తీసుకుని బీసీలకు న్యాయంచేస్తామనిచెబుతూ పంచాయితీ ఎన్నికలకు వెళ్లాలనేది కాంగ్రెస్ ప్లాన్. స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ వైపు జనం మొగ్గుచూపుతారా లేదా అన్నదే ఇప్పుడు ఉత్కంఠ రేపుతోంది.

# కుల గణనపై దుమారం

సిహెచ్ వి వి రఘుబాబు

బీసి రిజర్వేషన్ల రచ్చ తెలంగాణ పాలిటిక్స్‌లో హీట్ క్రియేట్ చేస్తోంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సర్వేకు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిచేసిన కుల గణన నివేదికలకు తీవ్ర వ్యత్యాసం ఏర్పడంతో రాష్ట్ర ప్రజల్లో గందరగోళం ఏర్పడింది. అధికారంలోకి వస్తే స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు పెంచుతామని, కులాల లెక్కలు తేలుస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అందుకు తగ్గట్లుగా కులగణన సర్వేచేసింది. కానీ ఇచ్చిన హామీ ప్రకారం బీసీ రిజర్వేషన్ల పెంపు పాజిబుల్ అయ్యేలా కనిపించడం లేదు. అయితే సాధ్యమైనంత త్వరగా స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహించాలనుకుంటోంది ప్రభుత్వం. అందుకే ఇప్పుడు రిజర్వేషన్స్ ఇష్యూ హాట్ టాపిక్ అయింది. మరోపక్క తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కులగణనలో రాష్ట్రంలో బిసి జనాభా 46.25 శాతమని తేల్చారు. ముస్లిం మైనార్టీలకు చెందిన బీసీలు 10.08 శాతంగా ఉన్నారని నివేదిక చెబుతోంది. అంటే తెలంగాణలో మొత్తం బీసీల జనాభా 56.33శాతంగా తేలింది. ఇక తెలంగాణ స్వరాష్ట్రం సాధించుకున్నాక మొదటిసారి 2014లో బిఆర్ఎస్ హయంలో ఇంటింటా సమగ్ర కుటుంబ సర్వే జరిగింది. ఈ సర్వేలో దాదాపు 3.63 కోట్ల జనాభా ఉన్నట్టు ప్రభుత్వం తెలిపింది. ఇందులో సామాజిక వర్గాల వారీగా జనాభా శాతం చూస్తే ఓసి21, బీసీ51, ఎస్సీ18, ఎస్టీ10 శాతంగా తేల్చగా, ఇందులో ముస్లిం, మైనార్టీలు దాదాపు 14 ఉన్నట్టు తెలిపింది. ఇందులో కూడా బీసీ, ఓసీలు ఉంటారు. కానీ ప్రత్యేకంగా ముస్లిం మైనార్టీ బీసీ, ముస్లిం మైనార్టీ ఓసీలని ప్రత్యేకించి చెప్పలేదు. ఈ సర్వే నివేదికతో తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కులగణనను బేరీజు వేసుకుంటే కొన్నివర్గాల జనాభ తగ్గడంతో ఈ సర్వేలు ప్రజలు, రాజకీయ పార్టీల్లో గందరగోళాన్ని కలిగిస్తున్నాయి. ఇకకాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిన సమయం వచ్చింది. కానీ సుప్రీంకోర్టు తీర్పుప్రకారం రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదు. అంటే ప్రస్తుతమున్న 22 శాతం బీసీ రిజర్వేషన్లను పెంచడానికి వీల్లేదు. ఇక్కడే కాంగ్రెస్ ప్రభుత్వం ఓ స్ట్రాటజీని ఫాలో అవుతోందనేది అర్థమవుతోంది. బీసీ రిజర్వేషన్లను పెంచుకునేలా పార్లమెంట్‌లో చట్ట సవరణ చేయాలని కోరుతూ అసెంబ్లీలో తీర్మానంచేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించనుంది. అప్పుడు బీసీ రిజర్వేషన్ల బాల్ బీజేపీ సర్కార్ కోర్టులోకి వెళ్తుందని, తమ పరిధిలో ఉన్నంత వరకు చేశామని ప్రజలకు చెప్పుకోవచ్చని కాంగ్రెస్‌ప్లాన్ అనే చర్చ సాగుతోంది. ఇదే సమయంలో 42శాతం బీసీ రిజర్వేషన్ హామీని చట్ట పరంగా కాకుండా, పార్టీ పరంగా నిలబెట్టుకుంటామని సీఎం



రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. స్థానికసంస్థల ఎన్నికల్లో 42శాతం సీట్లు డెడికేటెడ్‌గా బీసీలకే ఇచ్చి మాట నిలబెట్టుకుంటామంటున్నారు. అయితే ఇది స్థానిక సంస్థల వరకే పరిమితమా లేక అసెంబ్లీ, పార్లమెంట్ ఇతర ఎన్నికలకు కూడా పార్టీ పరంగా బీసీలకు 42 శాతం టికెట్లు ఇస్తారా అనేదానిపై మాత్రం స్పష్టత లేదు. ఇక మిగతా పార్టీలు కూడా బీసీలకు 42శాతం సీట్లు ఇవ్వాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. ఇప్పటికే ఉన్న 22 శాతం రిజర్వేషన్ ప్రకారం ఆ సీట్లు బీసీలకు ఇస్తూనే, జనరల్ స్థానాల నుంచి మరో 20శాతం సీట్లు బీసీ కోటాలో చేర్చేలా ఆలోచనచేస్తోంది. సాంకేతిక కారణాలతో ప్రభుత్వ పరంగా 42శాతం బీసీ రిజర్వేషన్ల అమలు సాధ్యం కాకపోయినా పార్టీపరంగా ఎక్కువ సీట్లు బీసీలకు ఇచ్చామని చెప్పుకోవాలన్నది రేవంత్ సర్కార్ ఆలోచన. తాము బీసీలకు ఎక్కువ సీట్లు ఇవ్వడానికి రెడీగా ఉన్నాం మీ సంగతి ఏంటంటూ బీఆర్ఎస్, బీజేపీపై ఇప్పటికే సీఎం సవాల్ చేశారు. ప్రభుత్వ పరంగా రిజర్వేషన్లు పెంచాలంటే రాజ్యాంగ సవరణ చేయాల్సి ఉంటుందని కేంద్రంలో తమ ప్రభుత్వం లేదు. కాబట్టి ఇప్పుడు అది సాధ్యం కాదని ప్రజలకు చెప్పాలనుకుంటూనే, పార్టీ పరంగా 42శాతం బిసిలకు స్థానికసంస్థల టికెట్లు ఇచ్చి కామారెడ్డి డిక్లరేషన్‌ను తు.చ తప్పకుండా అమలు చేశామని చెప్పేందుకు సిద్ధమవుతోంది. మరోపక్క దేశవ్యాప్తంగా సగటున ప్రతి జనాభా లెక్కల్లో 13 పెరుగుదల కనిపిస్తుంది. కానీ తెలంగాణ ప్రభుత్వం చేసిన బీసీ కులగణన లెక్కల్లో మాత్రం బీసీ జనాభా తగ్గినట్లు, ఓసి జనాభా పెరిగినట్లు కన్పిస్తుండటంతో వివాదం చెలరేగింది. అయితే ఇందులో ఒక లాజిక్ ఉందంటున్నారు అధికారులు. 2014లో సకుటుంబ సర్వే ఫలితాల్లో మొదటగా ముదిరాజ్, 2వ స్థానంలో మున్నూరు కాపు, 3వ స్థానంలో గౌడ, 4వ స్థానంలో యాదవ సామాజిక వర్గాలున్నాయి. కానీ ఇప్పుడు మాత్రం మున్నూరుకాపు సామాజిక వర్గం 4వ స్థానంలో ఉందనేది అనధికార సమాచారం. ఇందువల్లనే మొత్తం బీసీలు తగ్గిపోయారనే వాదన ఉంది. కాపులు గతంలో ఓసీ కేటగిరీలో ఉండేవాళ్లు. ఇప్పుడు కూడా ఆంధ్రప్రదేశ్‌లో కాపులు ఓసి క్యాటగిరీలోనే ఉన్నారు. 1950 తర్వాత తెలంగాణలో మున్నూరు కాపులోని కొన్ని వర్గాలను గుర్తించి బీసీలలో చేర్చారు. ఇప్పటికీ తెలంగాణ పల్లెల్లో మున్నూరు కాపులకు, రెడ్లకు పెద్ద తేడా ఉండదు. దీంతో మున్నూరు కాపులు చాలామంది రెడ్డి అని పేరు వెనకాల తగిలించుకున్నారు. తాజాగా జరిగిన సర్వేలో రెడ్డి అనే పేరు చివరి అక్షరాన్నిచూసి వాళ్ళందరినీ సర్వేయర్లు ఓసి జాబితాలో చేర్చినట్లు తెలుస్తోంది. రెడ్డి అని పేరుచివర్లో తగిలించుకున్న వారంతా మున్నూరు కాపులే అయి ఉండడంతో వారి జనాభా తగ్గిపోయింది. కానీ సాంకేతికంగా పేరు చివర రెడ్డి ఉన్న వాళ్లంతా బీసీ సర్టిఫికెట్ పొంది ఉన్న మున్నూరు కాపు సామాజిక వర్గం. సర్వే చేసేందుకు వెళ్లిన సర్వేయర్లకు ఈ విషయం పూర్తిస్థాయిలో తెలియకపోవడంతో వారిని ఓసిక్యాటగిరీలో చేర్చారు. ఇందువల్లనే తెలంగాణలో బీసీ జనాభా తగ్గి ఓసి జనాభా పెరిగినట్లుగా కనిపిస్తుంది అనేది ఒక ప్రచారం. అసలు మొత్తం జనాభా తగ్గింది అనేది మరో ఆరోపణ. ఇందులో కూడా ఓటర్ లిస్టును ఇప్పుడున్న కులగణ సర్వేతో పోల్చిచూడడం వల్ల వస్తున్న ఇబ్బంది అని కొంత మంది అధి కారులు చెబుతున్నారు. ఇక బీసీల్లో బీసీ ఏ, బీసీ బి, బీసీడి లు మాత్రమే హిందూ బీసీలు. బీసీ సి వర్గంలో ఎస్సీ సామాజిక వర్గంలోని ప్రజలెవరైనా క్రైస్తవ మతంలోకి వెళ్తే వారు బీసీ సి కింద పరిగణింపబడతారు. బీసీ ఈలోముస్లిం, మైనార్టీల్లో సామాజిక, ఆర్థిక వెనకబాటు ఉన్నవారు వస్తారు. దాదాపుగా బీసీ ఏలో 68 కులాలు, బీసీ బిలో 28 కులాలు, బీసీ సీలో ఒకటి, బీసీ డిలో 51 కులాలున్నాయి. ముస్లిం మైనార్టీలకు సంబంధించి బీసీలైన బీసీ ఈ వర్గంలో 14 కులాలు ఉన్నాయి. మొత్తంగా బీసీ సామాజిక వర్గంలో 162 కులాలు ఉన్నాయి. ఇప్పుడు పదేళ్ల తర్వాత 2024లో జరిగిన కులగణన సర్వేలో పాల్గొన్న మొత్తం జనాభా 3.54 కోట్లు అయితే సర్వేకు దూరంగా ఉన్న జనాభా దాదాపు 16 లక్షలని ప్రభుత్వం తెలిపింది. అంటే మొత్తం జనాభా 3.70 కోట్లు. 2011 జనగణనలో తెలంగాణ జనాభా 3.51 కోట్లు. 2014 నాటికి సమగ్ర సర్వేలో పెరిగిన జనాభా 3.63 కోట్లు అంటే దాదాపు మూడు ఏండ్లలో 12 లక్షలు పెరిగింది. అంటే ఏడాదికి సగటున 4 లక్షల జనాభా పెరిగింది. ఈ సగటును పరిగణనలోకి తీసుకున్నా 2014 నుండి 2024 వరకు జనాభా దాదాపు 35 40 లక్షలు పెరగాలంటే 4 కోట్లకు పైగా ఉండాలి. కానీ లక్షల్లో జనాభా తక్కువగా నమోదైంది. అంటే సర్వేలో పాల్గొన్నది 97 శాతం కాదు. అంత కంటే తక్కువే. దాదాపు 56 మంది ప్రజలు సర్వేకు దూరంగా ఉండి ఉంటారు. ఇదే సమయంలో రాష్ట్రంలో గతంతో పోలిస్తే బీసీ జనాభా పెరిగిందని కులగణన సర్వేపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో 51.09 గా నమోదైన బీసీ జనాభా శాతం ఇప్పుడు 56.33కు పెరిగినట్లు లెక్కలు చెప్పారు. అలాగే షెడ్యూల్డ్ జనాభా 9.8నుండి 10.45కు, ఇతర కులాల జనాభా 21.55 నుండి 15.79 కు తగ్గిందని తేల్చారు. ఏది ఏమైనా ప్రభుత్వం దీనిపై స్పష్టత ఇచ్చే వరకూ బీసీ జనాభాపై ఆందోళన తగ్గే అవకాశం కనిపించడం లేదు. ●

రాష్ట్రం

పంజాబ్

జీవితం కొత్త బంగారు లోకంలా మారుతుందని కన్న కలలు ఒక్కక్షణంలో పగిలిపోయాయి. ఏదో విధంగా అమెరికా చేరితే అక్కడ కనీసం ఏ హోటల్ లోనో, ఫాంహౌస్‌లోనైనా పనిదొరకకపోతుందా! అనే ఆశతో అడ్డదారులగుండా వెళ్లి హాయిగా బతకొచ్చనుకొన్న చాలా మంది చేతులకు బేడీలు, కాళ్లకు సంకెళ్ల వేయించుకొని 'ప్రత్యేక సైనిక విమానం'లో తిరిగి వచ్చారు. వాళ్లని అలా తోసేసింది అమెరికాప్రభుత్వం. ట్రంప్‌తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకొన్న అనేకానేక 'విపరీత చర్యల'లో ఇది ఒకటి. అన్ని అనుమతులు, అధికార పత్రాలతో వెళ్లి ఉద్యోగాలు సంపాదించుకొని ఇక అక్కడ స్థిరపడతామనుకొన్న వారికి కూడా ఆందోళనకర పరిస్థితి ఏర్పడుతున్నప్పుడు అడ్డదారిలో, అక్రమంగా అమెరికా చేరుకొన్న వారి పరిస్థితి ఎలా ఉంటుంది? నయవంచన చేసే ఏజెంట్లకు 20 నుంచి 80లక్షల దాకా సమర్పించుకొని అక్రమంగా అమెరికా చేరిన భారతీయులు దాదాపు 18 వేల మంది ఉన్నారంటే ఆశ్చర్యం కలుగుతుంది. వారందరిని వెనక్కి పంపడం కోసం అమెరికా ప్రభుత్వం కంకణం కట్టుకొంది. అలాగే మరికొన్ని దేశాల నుంచి అక్రమంగా వలసవచ్చిన వారిని కూడా. అక్రమంగా అమెరికాలోకి ప్రవేశించడానికి అడ్డదారులు చూపిన ఏజెంట్లు దాదాపు 12వేల కోట్లు జేబులో వేసుకొన్నట్లు తెలుస్తోంది. ఒక్క పంజాబ్‌లోనే ఎనిమిదివేల మంది యువకులు దాదాపు నాలుగువేల కోట్ల రూపాయలు పోగొట్టుకున్నట్లు సమాచారం. గత బుధవారం (5,ఫిబ్రవరి) అమృత్‌సర్‌లో వాలిన అమెరికా 'లోహ విహంగం' లోంచి 104మంది అక్రమవలసదారులు వెర్రిముఖాలు వేసుకొని దిగారు. వారిలోచాలా మంది చేతులకు, కాళ్లకు సంకెళ్ల కనిపించాయి. విమానంలో కదలడానికి కూడా అవకాశం లేకుండా వారిని కూర్చోబెట్టారుట. అమెరికా దృష్టిలో వారు తప్పుచేసినవారైతే కావచ్చు! కానీ వాళ్ల మనుషులే కదా! అమృత్‌సర్‌లో దిగిన 'సి-17' ఒక సైనిక విమానం. ఆ విమానంలో సంకెళ్ల వేసి పంపించిందంటే 'బందీ'లుగా వారిని పరిగణించిందని అర్థం. అంటే బందీలకు ఎలాంటి 'శిక్ష'లు వేస్తారో వారు కూడా అవన్ని అనుభవించివచ్చారన్నమాట. కొన్ని లక్షలు పోగొట్టుకుని

# 'కల్లల' దారిలో..

ఎ.వి.వి ప్రసాద్

అక్కడికి వెళ్లడమేకాక, ఎంతో దీనావస్థలోఅక్కడి నుంచి వచ్చారంటే వారి జీవితం ఎంత దుర్భరంగా మారిందో చెప్పడానికి ఇంకేం కావాలి! 15 లక్షల మంది ఇతర దేశాల వారిని ఇలాపంపించివేయడానికి అమెరికా రూపొందించిన వ్యూహంలో ఇదొక అంకం మాత్రమే. అమెరికాలో అక్రమవలసదారులు ఎంతమంది ఉన్నారనే అంశంపై రకరకాల లెక్కలు చెబుతున్నారు. రోజుకోకథ చెబుతున్నారు. మొత్తం అక్రమ వలస దారులు 7.25లక్షలని మరోలెక్క. దాని ప్రకారంభారతీయుల సంఖ్యకూడా పెరుగుతుంది. రానున్న రోజుల్లో అటువంటి 'విమానాలు' మరికొన్ని మన ఎయిర్ పోర్టుల్లో దిగవచ్చు. మొన్న అమృత్ సర్‌కు వచ్చిన విమానం లో పంజాబ్‌కు చెందిన వారు 30మంది



సైనిక విమానం

ఉండగా, హర్యానా-33, గుజరాత్-33, మరికొన్ని రాష్ట్రాల వారుఉన్నారు. వారిలో కొందరు మహిళలు, పిల్లలు కూడా ఉన్నారు. నిజానికి ఇది మొదటిసారికాదు. అక్రమ వలసదారులంటూ ముద్రవేసి గతంలో కూడా వందల సంఖ్యలో భారతీయుల్ని వెనక్కిపంపిన సందర్భాలున్నాయి. గత అక్టోబర్‌లో 100 మంది అమెరికా నుండి తిరిగొచ్చారు. అంతకుముందు 2023 అక్టోబర్ నుంచి గత సెప్టెంబర్ దాకా 1100మందిఅక్రమ వలసదారులు వెనక్కి వచ్చారంటే నిత్యం ఎంత మంది అక్కడికి అక్రమంగా చేరుతున్నారో అర్థం చేసుకోవచ్చు. దీనంతటికి ప్రధాన కారణం దళారులు. వారు చెప్పేమాటలు నమ్మే అమాయకులు. ఉన్న కాస్త ఇల్లు, కొద్దిపాటి పొలం అయినకాడికి అమ్మేసి, దళారుల మాటలు నమ్మి వారి వెనుక అమెరికా వెళ్తున్నవారే ఎక్కువ. కొడుకులు అమెరికావెళ్తే బాగా డబ్బుసంపాదించి తమ కష్టాలు తీరుస్తారనే గంపెడాశతో ఉన్న ఆస్తులన్నీ కుదువబెట్టి పంపించే తల్లిదండ్రులే ఎక్కువ మంది. టెన్త్ పాసవ్వగానే చాలా మంది ఈ ఏజెంట్ల చేతిలో పడుతు న్నారు. పేదరికంలో మగ్గుతున్నవారిని దళారులు తేలికగా ఆకర్షించి రకరకాల మార్గాల ద్వారా అమెరికా చేరుస్తున్నారు. వారిదగ్గర ఎటువంటి అనుమతులు, అధికార పత్రాలు ఉండవు. వాటి గురించి తెలియనివారే వారిలోఎక్కువ. రకరకాల అడవి మార్గాల ద్వారా ప్రయాణించి వారందరిని తీసుకువెళ్తుంటారు. కొంత మంది డ్రగ్స్, దోపిడీ ముఠాలలో చేరి ఆ వక్రమార్గం కూడా పడుతుంటారు. ముఖ్యంగా పనామా, గ్వాటెమాలా, కోస్టారికా వంటి దేశాల నుంచి అమెరికాకు అక్రమంగా చేర్చడానికి ఏజెంట్లు ప్రయత్నిస్తుండగా, మార్గమధ్యంలో వారిలో కొందరు యువకులను డ్రగ్స్ ముఠాలు ఆకర్షించి తమతో చేర్చుకుంటాయి. ఎంతో ప్రతికూల వాతావరణం ఎదురైనా ఎలాగోలా అమెరికా చేరుతామనే ఆశవారిని ముందుకు నడిపిస్తూఉంటుంది. తీరాఅక్కడికి చేరాక ఏజెంట్లు వదిలే యడంతో దిక్కుతోచని పరిస్థితిలోపడి బిచ్చమెత్తుకునేస్థాయికి చేరుకుంటారు. కొందరు అలవాటైనదోపిడీలు, అక్రమపనులకు పాల్పడుతూ పోలీసులకు దొరికిపోయి జైళ్లపాలవుతుంటారు. ఉన్నతవిద్య కోసం కెనడా, అమెరికా వెళ్లినదాదాపు 20వేలమంది భారతీయ విద్యార్థులు అక్కడ కళాశాలల్లో చేరలేదని ఇటీవల ఓ నివేదిక వెల్లడించింది. మరి వారంతా ఏమయినట్లు? పార్ట్‌టైం ఉద్యోగాలు చేస్తున్నామంటూ చెప్పేకొందరు నేరస్తులుగా మారినట్లు వార్తలు వినిపిస్తుంటాయి. ఇటువంటి విచారకర ఘటనలు అనేకానేకం. అమెరికాను ఒక భూతల స్వర్గంగా భావించేవారు ఉన్నంతవరకు ఇలాంటి ఘోరమైనపరిస్థితులే ఏర్పడుతుంటాయి. సగటు భారతీయుడు అమెరికా కలలుకంటూ కూర్చుంటే ముందు ముందు ఇంకా ఘోరమైన ఉదంతాలు వినవలసి వస్తుందేమో! సురక్షితమైన వలసలను ప్రోత్సహించేలా కేంద్రం పటిష్టమైన చట్టం రూపొందిస్తే కొన్నివేలమంది భారతీయులకు ప్రయోజనం చేకూరుతుంది. ఇప్పుడున్న చట్టాలను చాలా మెరుగుపరచవలసి ఉంది. ●

దేశం

కొసావో

ఆగ్నేయ యూరోప్‌లోని చిన్న దేశం ఆఇప్పుడు సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సిద్ధం అవుతోంది. నాలుగేళ్ల క్రితం అద్వితీయ మెజార్టీతో గెలిచిన ప్రస్తుత ప్రధాని ఆల్బిన్ కుర్తి మళ్లీ తన అదృష్టం పరీక్షించుకోనున్నాడు. ఎన్నికల బరిలో మరో ఇద్దరుముగ్గురు నిలిచినా ప్రధానంగా కుర్తిపేరే ఎక్కువ వినిపిస్తోంది. పాలనాపరంగా సంస్కరణలు తీసుకురావడంతోను పొరుగుననే ఉన్న సెర్బియాతో ఉన్న వివాదాలను పరిష్కరించుకునే దిశగా ఆయన వేసిన అడుగులు అక్కడి ప్రజలను ఆకర్షించాయి. తొమ్మిదో తేదీ జరిగే ఎన్నికలు ఆ దేశ సార్వభౌమత్వానికి ప్రతీకగా నిలుస్తున్నాయి. 2008లో స్వాతంత్ర్యం ప్రకటించుకున్న తర్వాత ప్రపంచ దేశాలు ప్రత్యేకించి ఐక్యరాజ్యసమితి కూడా గుర్తించిన ఈ దేశాన్ని సెర్బియా మాత్రం గుర్తించలేదు. ఎందుకంటే మెజార్టీ ప్రాంతాలన్నీ సెర్బియా భాష మాట్లాడే ప్రజానీకమే ఎక్కువ నివసిస్తుంటారు. యూరోప్ కూటమిలో ఎగువ మధ్యతరగతి కేటగిరీ దేశంగా గుర్తించినాకొసావో ఐక్యరాజ్యసమితి లెక్కల ప్రకారం అత్యంత పేద దేశంగానే కొనసాగుతోంది. మొత్తం 26రాజకీయ పార్టీలు ఒక స్వతంత్ర అభ్యర్థి తమతమ అభ్యర్థులను ఎన్నికల్లో పోటీకి దించాయి. మొత్తం 120 మందిని పార్లమెంటుకు ఎన్నుకోవడం ఆపై మెజార్టీ సాధించిన పార్టీకి అధికార పగ్గాలు కట్టబెట్టడం రివాజుగానే వస్తోంది. సెర్బ్ మైనార్టీలకు పది, మరో పది ఇతర మైనార్టీలకు స్థానాలు రిజర్వుచేసారు. కొసావోకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పూర్తికాలం పనిచేసిన పార్టీగా ఆల్బిన్ కుర్తి పార్టీకి పేరుంది. అందువల్లనే ఈసారికూడా పాలనా పగ్గాలుచేపట్టే దిశగా ఆయన వ్యూహాలు అమలు చేస్తున్నారు. అల్బేనియా, మాంటెనెగ్రో, సెర్బియా, ఉత్తర మెసిడోనియా దేశాలు సరిహద్దులుగా ఉన్న ఈ చిన్నదేశంలో ఈ సరిహద్దు దేశాల ప్రభావం కూడా ఎక్కువగానేకనిపిస్తుంది. 18 లక్షల జనాభా ఉన్న ఈ దేశ జిడిపి 9.4 బిలియన్ డాలర్లుగా ఉంది. యూరో కరెన్సీనే వినియోగిస్తున్న ఈదేశం స్వతంత్రంగా ఆవిర్భవించిన తర్వాత ఇప్పుడు ఐరోపా కూటమిలో సభ్యత్వం తీసుకోవాలని నిర్ణయించుకుంది. దేశంలో రాజకీయ అనిశ్చితిని పారద్రోలి ఏకపార్టీ పాలననే తీసుకురావాలన్న లక్ష్యంతో కుర్తి

# ప్రధానికి ఎన్నికల పరీక్ష

గన్ని మోహన్

ఎన్నికల బరిలో నిలిచారు. అల్బేనియా వేర్పాటువాదులు, సెర్బియా ప్రభుత్వదళాల మధ్యఏడాది కాలంపాటు జరిగిన యుద్ధం తర్వాత జరుగుతున్న పార్లమెంటు ఎన్నికలుకావడంతో ఇప్పుడు ఇరుగుపొరుగు దేశాలకు సైతంవీటిపై ఆసక్తి పెరిగింది. వామపక్ష వెటెవెండోస్తే పార్టీ అధినేతగా కుర్తీ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇక ఇతరత్రా డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ కొసావో పిడికే దేశంలోని అత్యంత పురాతన పార్టీ లిబరల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ కొసావో ఎల్డీకే ఈ రెండూ కూడాకుర్తీ వామ పక్ష పార్టీకి గట్టిపోటీఇస్తున్నాయి. వీటిలో పిడికే పార్టీనాయకులకు యుద్ధ నేరాలకు పాల్పడినట్లు అంతర్జాతీయ న్యాయ స్థానంలో అభియోగాలు ఎదుర్కొంటున్నారు. ఇక



అల్బిన్‌కుర్తి

మరోపార్టీ ఎల్డీకే నేత ఇబ్రహీం రుగోవా 2006 లో మరణించిన తర్వాత ఆపార్టీకి ప్రాభవం తగ్గిపోయింది. పింఛన్లు పెంచుతామని, విద్య, ఆరోగ్య సేవలు సమూలంగా ప్రక్షాళనచేసి మరింతచేరువ చేస్తామని ఉద్యోగుల జీతభత్యాలు కూడా పెంచుతామని వాగ్దానాలు చేస్తున్నాయి. అయితే ఇందుకు నిధులు ఎలా సమకూరుస్తారు. ఎక్కడినుంచి తెస్తారు అన్న వివరాలేమీ లేకపోయినా కొసావోలో మెరుగైన జీవితాన్ని ఇస్తామని మాత్రం అటు పిడికే, ఇటుఎల్డీకే పార్టీలు ముమ్మర ప్రచారంతో దూసుకువస్తున్నాయి. దేశంలోని ప్రతినగరంలోను, ప్రతి కుటుంబంలోను తమ పార్టీకి మెరుగైన మద్దతు కనిపిస్తోందని భావిస్తున్నా చివరినిమిషంలో కుర్తీకే ఎక్కువ అవకాశాలుంటాయని సర్వేలు చెపుతున్నాయి. విదేశీ సాయంపై ఎక్కువ ఆధారపడిన ఈ దేశానికి ఇప్పుడు ట్రంప్ రద్దుచేస్తానని చెపుతున్న యుఎస్ ఎయిడ్ సంస్థ నుంచి 200 కోట్ల డాలర్లవరకూ పెట్టుబడులసాయంఅందింది. అయితే కుర్తీ మాత్రం సెర్బియన్ దినార్ కరెన్సీ వినియోగంపై నిషేధం ప్రకటించారు. దీనితో ఐరోపాకూటమి రెండేళ్ల క్రితం కొన్ని ప్రాజెక్టులకు నిధులు కూడా నిలిపివేసింది. తాత్కాలికఆంక్షలు, చర్యలను పక్కనపెట్టి ఎన్నికలపై దృష్టికేంద్రీకరించిన కుర్తీ భవిష్యత్తు ధోరణి ఎలా ఉంటుందన్న దానిపై సెర్బ్ మైనార్టీలు ఎక్కువ ఆసక్తిచూపుతున్నారు. ఉత్తరప్రాంత సెర్బ్‌మైనార్టీల పట్ల అనుసరించే వైఖరిని స్పష్టం చేయాలంటూ అమెరికా, యూరోపియన్‌కూటమి ఒత్తిడితెస్తున్నాయి. ఈయూతో భాగస్వామ్యం పునరుద్ధరించుకోడానికి కొత్తప్రభుత్వం నిర్మాణా త్మక చర్యలు చేపట్టాల్సి ఉంటుందని ఆ దిశగానేవచ్చే ప్రభుత్వానికి మద్దతు కూడాఉంటుందని ఐరోపా కూటమి తెగేసి చెప్పింది. సెర్బియాతో సత్సంబంధాలు నెలకొల్పేందుకు రెండుదేశాల మధ్య సాధారణ స్థితిరావాలని అటు ఐక్యరాజ్యసమితితోపాటు యూరోపియన్ యూనియన్, అమెరికా దేశాలు అభిలషిస్తున్నాయి. షరతుల్లో భాగంగా సెర్బ్‌జనాభా మెజార్టీ ఉన్న మున్సిపాలిటీలకు ప్రత్యేక కౌన్సిల్ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన తెరపైకివస్తోంది. ముందు సెర్బియా తమదేశాన్ని గుర్తించినట్లు అధికారిక ప్రకటన చేసిన తర్వాతనే ఎలాంటి చర్చలైనా అనిప్రధాని కుర్తీ తెగేసి చెపుతున్నారు. ఈతరుణంలో జరు గుతున్న ఎన్నికలు ప్రపంచ దేశాలను ఆకర్షిస్తు న్నాయి. అంతేకాకుండా ఈ ఎన్నికలను పరిశీ లించేందుకు యూరోపియన్ యూనియన్ నుంచి 100 మంది పరిశీలకుల బృందం, యూరోప్ మండలినుంచి 18 మంది, అంతర్జాతీయంగా ప్రపంచస్థాయి సంస్థలనుంచి మరికొందరితో కూడిన ప్రతినిధుల బృందం తొమ్మిదోతేదీ జరిగే ఎన్నికలను పరిశీలించి నివేదికలు ఇస్తుంది. ఆ తర్వాతనే ఎన్నుకునే ప్రభుత్వాన్ని, దేశాన్ని యూరోపియన్ యూని యన్ ఐక్యరాజ్యసమితిలు ప్రత్యేక గుర్తింపు నివ్వడంతోపాటు సభ్యత్వం ఇస్తాయని తెలుస్తోంది. అందువల్లనే ఇప్పుడు కొసావోకు జరిగే ఈపార్లమెంటు ఎన్నికలు అక్కడిప్రజలకు అధికార పార్టీకి అత్యంత ప్రతిష్టాత్మకం అయ్యాయి. ●

# ప్లాస్టిక్ విష వలయంలో ప్రపంచం..



సుంకవల్లి సత్తిరాజు

పెరుగుతున్న ప్లాస్టిక్ వాడకం ప్రపంచం ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యల్లో ఒకటి. ప్లాస్టిక్ వాడకం అత్యంత ప్రమాదకరమైన సమస్యగా మారిన నేపథ్యంలో పర్యావరణానికి పెను ప్రమాదం ఏర్పడింది. ప్రకృతి, పర్యావరణం, వాతావరణ మార్పులు, కాలుష్యం, భూతాపం వంటి సమస్యలపై దశాబ్దాల తరబడి అనేక అంతర్జాతీయ సంస్థలు పోరాడుతూనే ఉన్నాయి. కాని వీటిన్నింటినీ తలదన్నే విధంగా జనవాహినిలోకి నిశ్శబ్దంగా చొచ్చుకొచ్చిన ప్లాస్టిక్ భూతం తన పంజా విసిరి, సకల జీవరాశుల మనుగడపై తీవ్రమైన ప్రభావం చూపుతున్నది. పర్యావరణ సమస్యలకు, వాతావరణంలో అవాంఛనీయమైన మార్పులకు ప్లాస్టిక్ వాడకం కారణం కాబోతున్న విషయం ప్లాస్టిక్ ఉత్పత్తులు ప్రారంభమైన తొలిదశలో అంతగా ఎవరూ పట్టించుకోలేదు. కాని రానురాను ప్లాస్టిక్ వాడకం" ఇంతింతై వటుడింతై..."అన్న మాదిరిగా పెరిగి పెద్దదై మానవాళితోపాటు, ఇతర జీవరాశుల మనుగడను మట్టుబెట్టడానికి సంసిద్ధంగా ఉంది. ఇంతటి ప్రధానమైన సమస్యను ఈనాటికీ ప్రపంచం సరిగా గుర్తించకుండా నాన్పుడిధోరణి అనుసరించడం భవిష్యత్తును విస్మరించడమే కాగలదు. ప్లాస్టిక్ వలన జీవవైవిధ్యం దెబ్బతింటున్నది. పర్యావరణ సమస్యలు ఏర్పడుతున్నాయి. ప్లాస్టిక్ వలన ఏర్పడే గ్రీన్ హౌస్ ఉద్గారాల వలన వాతావరణంలో అనేక మార్పులు సంభవిస్తున్నాయి. భూతాపంలో కూడా ప్లాస్టిక్ ప్రధాన భూమిక పోషించడం ఆందోళనకరం. సముద్రాల్లో సుమారు 200 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలున్నట్టు కొన్ని నివేదికలు సూచిస్తున్నాయి. ఏటా సముద్ర జలాల్లో కోటి టన్నుల ప్లాస్టిక్ కలుస్తుందని ఒక అంచనా. ఇలా ఉండగా కొన్నిసర్వేల ప్రకారం సముద్రాల్లో 5 ట్రిలియన్లకు పైగా ప్లాస్టిక్ వ్యర్థాలున్నాయని, ఈ సంవత్సరం ఈ పరిమాణం మూడు రెట్లకు పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. మనం వినియోగించి అవతలపారేసిన ప్లాస్టిక్ వ్యర్థాలు వివిధ మార్గాల్లో తిరిగి తిరిగి మన దగ్గరకే చేరుతున్నాయి. మైక్రోప్లాస్టిక్, నానోప్లాస్టిక్ రూపాల్లో మనం తినే ఆహారంలో కలిసి మన ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తున్నది. సముద్రాల జలాల్లో కలుస్తున్న ప్లాస్టిక్ వలన సముద్ర జీవరాశుల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. దట్టమైన మంచులో కూడా అత్యంత సూక్ష్మమైన ప్లాస్టిక్ పదార్థాలను కనుగొన్నట్టు శాస్త్రవేత్తలు కనుగొన్నారు. సముద్ర జీవుల ఉదరాల్లో ప్లాస్టిక్ ఉన్నట్టు తెలిసింది. మిలియన్ల సంఖ్యలో సముద్ర జీవులు ప్లాస్టిక్ వ్యర్థాల వలన మరణిస్తున్నట్టు తెలిసింది. జల జీవులను ఆహారంగా తినడం వలన మానవాళి అనేక ఆరోగ్యం పరమైన దుష్పరిణామాలను ఎదుర్కోవడం జరుగుతున్నది. చైనా, థాయిలాండ్, ఇండోనేషియా వంటి దేశాలు అత్యధికంగా ప్లాస్టిక్‌ను సముద్ర జలాల్లోకి విడుదల చేస్తున్నాయి. సముద్ర వ్యర్థాల్లో 85 శాతం భాగాన్ని ప్లాస్టిక్ ఆక్రమించింది. ప్లాస్టిక్ వలన ఏర్పడుతున్న అనర్థాలు తెలిసికూడా అనేక దేశాలు ప్లాస్టిక్ ఉత్పత్తిని, వినియోగాన్ని, ఎగుమతులను విరివిగా పెంచేశాయి. ఆసియా ప్లాస్టిక్ ఉత్పత్తిలో అగ్రగామిగా ఉంది. చైనా, ఇండో నేషియా, జపాన్ మెక్సికో, వియత్నాం వంటిదేశాలు ప్లాస్టిక్ ను అధికంగా వినియోగిస్తున్నాయి. చైనా, ఉత్తర అమెరికా దేశాలు ప్లాస్టిక్‌ఉత్పత్తిలో ముందంజలో ఉన్నాయి. ఇండియా, బంగ్లాదేశ్, పాకిస్థాన్, రష్యా తదితర దేశాలు కూడా ప్లాస్టిక్ ఉత్పత్తిలో ముందుకు దూసుకుపోతున్నాయి. 2025 నాటికి సముద్రాల్లో కలిసే ప్లాస్టిక్ వ్యర్థాలు 250 మిలియన్ మెట్రిక్ టన్నులకు చేరుకునే అవకాశముంది. ఒక వైపు ప్లాస్టిక్‌ను వాడకూడదని ప్రభుత్వాలు నియంత్రణ పెడుతున్నాయి. ప్లాస్టిక్ కవర్లను వాడితే జరిమానాలు విధిస్తామని ప్రజలకు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. మరోవైపు ప్రభుత్వాలేప్లాస్టిక్ ఉత్పత్తులకు అనుమతులు మంజూరు చేస్తున్నాయి. ఎగుమతులు చేస్తున్నాయి. ప్లాస్టిక్ వినియోగించని ప్రభుత్వ కార్యాలయాలంటూ ఉన్నాయా? ఒక్కసారి ఆత్మవిమర్శ చేసుకోవాలి. వివిధ రాష్ట్రాల్లో



పౌరసరఫరాల శాఖలు ప్రజాపంపిణీ వ్యవస్థలో వివిధరకాల వస్తువులకు ప్లాస్టిక్ సంచులనే వినియోగించడం హాస్యాస్పదం. ప్రజలను ప్లాస్టిక్ వాడొద్దని చెబుతూనే ప్రభుత్వాలే ప్లాస్టిక్‌ను వినియోగించడం ద్వంద్వ ప్రమాణాలకు నిదర్శనం. పర్యావరణంపై పలు అంశాలు తీవ్రప్రభావంచూపుతున్నాయి. ఒకవైపు కాలుష్యం, మరో వైపు చెట్లనునరికి పచ్చదనం లేకుండా చేయడం, ఇంకోవైపు పారిశ్రామిక వ్యర్థాలు పంట పొలాల్లో పురుగు మందులను విచక్షణారహితంగా వినియోగించడం వలన ప్రకృతిలో ఏర్పడుతున్న ప్రమాదకరమైన మార్పులు తీవ్రమైన కలతకు గురిచేస్తున్నాయి. ప్రకృతి రచయితగా, ప్రపంచ పర్యావరణ ఉద్యమంలో అమెరికాకు చెందిన రాచెల్ లూయిస్ కార్సన్ ప్రసిద్ధి గాంచిన విషయం లోకవిదితమే. జీవావరణం, పర్యావరణం, సముద్రాలను కాలుష్యం నుండి రక్షించడానికి ఉద్యమించిన కార్సన్ తరహాలోనే సుమారు అర్థశతాబ్దం క్రితం అప్పటి అమెరికా సెనేటర్ "గేలార్డ్ ఆంటోన్ నెల్సన్" పర్యావరణ పరిరక్షణ గురించి, మనం నివసించే భూమి గురించి, మానవ నిర్లక్ష్యం వలన రాబోయే విపత్తుల గురించి ఈ ప్రపంచాన్ని ముందే హెచ్చరించాడు. అతని ఆలోచనలకు, ఉద్యమాలకు ప్రజల్లో మంచి స్పందన లభించింది. గేలార్డ్ నెల్సన్ కోట్లాదిమంది అమెరికన్లతో భారీ పర్యావరణ ఉద్యమాన్ని నిర్మించాడు. మనం నివసించేభూమిని కాపాడుకోవాలంటే పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని ప్రజల్లో అవగాహన కలిగించాడు. పర్యావరణ కార్యశీలతలో కదం తొక్కిన కెరటంగా" గేలార్డ్ నెల్సన్" పేరొందాడు. ప్రస్తుత ఆధునిక యుగంలో ఇలాంటి ఉద్యమాలు ఎంతో అవసరం. ముఖ్యంగా ప్లాస్టిక్ వస్తువులు హోరెత్తుతున్న నేటి కాలంలో రాబోయే విపత్కర పరిణామాల గురించి అట్టడుగు స్థాయి వరకు అవగాహన అవసరం. 2050 నాటికి సముద్రాల్లో నివసించే జీవజాలం కంటే ప్లాస్టిక్ వ్యర్థాలే అధికంగా ఉంటాయని శాస్త్రవేత్తలు ఆందోళన చెందుతున్నారు. ప్రపంచంలో సముద్ర కాలుష్యంలో 80శాతం వ్యవసాయ వ్యర్థాలు, పురుగు మందుల అవశేషాల వలన ఏర్పడుతున్నది. దాదాపు వెయ్యిరకాల సముద్ర జీవజాతులు ప్లాస్టిక్ వలన ప్రభావితం అవుతున్నాయి. ప్రపంచంలో సగానికి పైగా జీవజాలం అనుకూల పరిస్థితుల్లో ఈ శతాబ్దాంతానికి అంతరించిపోయే అవకాశముంది. ప్రపంచంలో 60 శాతం ప్లాస్టిక్ వ్యర్థాలకు సుమారు 12 దేశాలు కారణమవుతున్నాయని కొన్ని సర్వేల వాదన. చైనా, అమెరికా, భారత్, బ్రెజిల్, మెక్సికో దేశాలు అత్యధిక ప్లాస్టిక్ వ్యర్థాలకు కారణంగా పేర్కొంటున్నారు. కోకోకోలా, పెప్సీ వంటి ఉత్పత్తుల వలన ప్లాస్టిక్ వ్యర్థాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. చైనా బంగారంలోనే కాదు ప్లాస్టిక్ తయారీలో కూడా ప్రథమ స్థానంలోఉంది. ప్రపంచంలో అత్యధిక ప్లాస్టిక్ తయారీ చేస్తూ కేవలం 17శాతం మాత్రమే రీసైక్లింగ్ చేస్తున్న దేశంగా చైనా పేర్కొనబడుతున్నది. సమస్యను సృష్టించడం సులభం. సమస్యను పరిష్కరించడం చాలాకష్టం. మనకు తెలియకుండానే మనం సమస్యల వలయంలో కూరుకుపో యాం. వీటి పరిష్కారం చేతగాక దాదాపుగా చేతులెత్తేశాం. అయినా పరిష్కార మార్గాలను అన్వేషిస్తూ, ప్రజలకు అవగాహన పేరుతో తూతూ మంత్రంగా ఏవేవో కార్యక్రమాల ను నిర్వహిస్తూ, ఏదో జరిగిపోవాలని, సమస్యలు పరిష్కా రమైపోవాలనిఆశిస్తున్నాం. ఆధునికంగా జీవించాలనే పేరుతో లేనిపోని అలవాట్లను మనజీవితానికి అన్వయింప చేసుకున్నాం. ప్రకృతిని విధ్వంసం చేసుకున్నాం. పర్యావరణాన్ని చేజేతులా నాశనం చేసుకున్నాం. కాలుష్యాన్ని కొని తెచ్చు కున్నాం. మానవ స్వార్థం జీవవైవిధ్యాన్ని దెబ్బతీసింది. అందమైన ప్రకృతిని అంధవికారంగా మార్చి, వాతావరణాన్ని విష వాయువులతో ప్లాస్టిక్ వ్యర్థాలతో నింపి, మనం నివ సించే భూగ్రహాన్ని మానవాళి అస్థిత్వానికి అననుకూలంగా మార్చేశాం. భూతల ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగిపోతు న్నాయి. గ్లోబల్ వార్మింగ్ ఒక క్లిష్టమైన సమస్యగా మారిపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో భూఉష్ణోగ్రతలు తగ్గించడానికి కుదిరిన పారిస్ ఒప్పందం నుండిఇటీవల అధికార పగ్గాలు చేపట్టిన ట్రంప్ నేతృత్వంలోని అమెరికా ప్రభుత్వం తప్పుకోవడం బాధ్యతారాహిత్యం. మానవ అవసరాల కోసం సృష్టించుకున్న అనేక విధానాలు మానవ విధ్వంసానికి దారితీస్తున్నాయి. ప్లాస్టిక్ వినియోగం నిత్యజీవితంలో పెనవేసుకుపోయింది. వినియోగం ఇలాగే కొనసాగితే భూగోళం ప్లాస్టిక్ నిలయంగా మారి, అనేక దుష్పరిణామాలు సంభవిస్తాయి. ప్లాస్టిక్ విషవలయంలో చిక్కుకుని విలవిల్లాడుతున్న ప్రపంచాన్నికాపాడాలి. ●

# కన్నుల పండుగగా శాంతి కళ్యాణం





**బల్లికురవ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, శాంతి కళ్యాణ మహోత్సవం రెండవ రోజు శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగింది. బ్రహ్మగుండం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉదయం గణపతి పూజ, సుదర్శన హోమం, రుద్రాభిషేకం, వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ప్రత్యేక అలంకరణ వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ కొనసాగింది. పంచ గవ్యపాసన మండపారాధనతో కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. మధ్యాహ్నం అన్న వితరణ కార్యక్రమాలు భక్తుల జయజయ ద్వాహనాల నడుమ నిర్వహించారు. ఒంగోలుకు చెందిన వేద పండితులు నవీన్ కుమార్ శర్మ, సాయిరాం శర్మ, పరంకుశం రామకృష్ణ ఆచార్యులు ఆధ్వర్యంలో కొనిదెన, గంగపాలెం గ్రామాల్లో స్వామివారి ఉత్సవ విగ్రహాల నగరోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా కొనసాగింది. ఈ మహోత్సవంలో కొనిదెన, గంగపాలెం గ్రామాలకు చెందిన దంపతులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# సన్ రైజ్ ఆగ్రో సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్

## నూతన వ్యవసాయ ప్రోడక్ట్ ఆవిష్కరణ







**ఒంగోలు ,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాములో సన్ రైస్ అగ్రోసీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవసాయ ఉత్పత్తులను శనివారం జిల్లా కేంద్రంలో ఒంగోలులో ఆవిష్కరించారు.. సుమారు తొమ్మిది రకాల అగ్రో ప్రోడక్ట్స్ ను రైతులకు అందుబాటులోకి తీసుకువస్తున్నారు.. ఈ సందర్భంగా కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ ఏ శివ నాగిరెడ్డి మాట్లాడుతూ ఈ నూతన వ్యవసాయ ఉత్పత్తుల ద్వారా ఆంధ్రప్రదేశ్లోని రైతులకు అధిక దిగుబడులు మరియు అననుకుల పరిస్థితులు కూడా ఎదుర్కొని రైతులకు పూర్తిస్థాయి పంటలు చేతికి వచ్చేలా ఈవ్యవసాయ ఉత్పత్తులను రూపొందించినట్లు క్లినికల్ ట్రైల్స్ లో 100!! ఫలితాలు వచ్చిన తర్వాతే మార్కెట్లకు తీసుకొస్తున్నట్లు తెలిపారు .సన్ రైజ్ అగ్రో సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఫౌండర్ మరియు చైర్మన్ డాక్టర్ ఎన్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుతం మేము తీసుకొస్తున్న ఈ తొమ్మిది రకాల ప్రోడక్ట్స్ రైతులకు ప్రస్తుతం అడ్వాన్స్ టెక్నాలజీతో పాటు భూమి యొక్క సారంతో ముడిపడి వారి పంట పొలాలలో సాగు చేసే పంటలను అధిక దిగుబడిలో వచ్చేలా తయారు చేశామని తెలిపారు .కంపెనీ డైరెక్టర్ డాక్టర్ ఎన్ పురుషోత్తం మాట్లాడుతూ ప్రస్తుతం విదేశాల్లో ఇప్పటికే నూతన వంగడాలు ఈ ప్రొడక్ట్స్ ద్వారా అక్కడ పంటల అభివృద్ధి చెందాయని మార్కెట్లోకి తీసుకు వస్తున్న ఈ ప్రొడక్ట్స్ నుండి ఆంధ్రప్రదేశ్ రైతులకు వారి పండించే పంటలన్నీ మంచి ఉత్పాదనలతో అధిక దిగుబడి వచ్చేలా ఉపయోగపడతాయని తెలిపారు .ప్రధానంగా సన్రైజ్ ఆగ్రో సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నుండి రాయల్ సామ్రాట్, సూపర్ స్మార్ట్ 1.2.3త్రిశూలం. గ్రోమిన్ స్పెషల్ సన్ రైస్ బూస్టర్ గ్రో ఫ్లవర్ రాయల్ స్వర్ణ గోల్డ్ లాంటి ప్రొడక్ట్స్ ను నేడు మార్కెట్లో లాంచ్ చేసినట్లు తెలిపారు..... ఇందులో రాయల్ స్వర్ణ గోల్డ్ ఈ ప్రోడక్ట్ ద్వారా బెంగాలీ గ్రామ్. పొగాకు కూరగాయల పంటలకు వాటిల్లే అన్ని రకాల పురుగులును అరికట్టటానికి మరియు ఫైరు ఎదుగుదలకు బాగా ఉపయోగపడుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రామకృష్ణ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు .

## శ్రీశ్రీశ్రీ ప్రగ్యానంద సరస్వతి ( బాలస్వామి జీ ) వారి పట్టాభిషేకం

### - పాల్గొన్న శిద్దా లక్ష్మీ పద్మావతి





**ఒంగోలు ,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త**
పెనుగొండ, ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ అఖిలభారత వాసవి పెనుగొండ ట్రస్ట్ (శాంతిధామ్) పెనుగొండ క్షేత్ర పీఠాధిపతిగా పరమ పూజ్య శ్రీశ్రీశ్రీ ప్రజ్ఞానంద సరస్వతి( బాల స్వామీజీ) వారి పీఠాధిరోహణ పట్టాభిషేక మహోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మంత్రివర్యులుశ్రీ శిద్దా రాఘవరావు గారి సతీమణి రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ గౌరవధ్యక్షురాలు శ్రీమతి శిద్దా లక్ష్మీ పద్మావతి గారు పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొన్నారు. శ్రీశ్రీశ్రీ బాలస్వామిజీ వారికి పండ్లు అందజేసి శుభాకాంక్షలు తెలిపి శ్రీశ్రీశ్రీ బాలస్వామిజీ ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం అఖిలభారత శ్రీ వాసవి పెనుగొండ దేవస్థానం ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ పి ఎం.గోవిందరాజులు లక్ష్మీ పద్మావతిని ఘనంగా సన్మానించారు. అంతకుముందు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి విచ్చేసిన ఆర్యవైశ్య మహిళలు శ్రీమతి లక్ష్మీ పద్మావతి గారితో ఫోటోలు దిగారు.ఈ సందర్భంగా శ్రీమతి లక్ష్మీ పద్మావతి మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆమె ఆకాంక్షించారు. శ్రీ బాల స్వామీజీ వారి పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొనటం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని లక్ష్మీ పద్మావతి అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు దంపతులు, ఆర్యవైశ్య ప్రముఖులు రావిపూడి లక్ష్మీనారాయణ, ఏల్చూరి బాలకొండలరావు దంపతులు, వంక శ్రీను, చుండూరి ఉమామహేశ్వరరావు, ఆర్యవైశ్య సోదరీ సోదరీమణులు పాల్గొన్నారు.

# బూచేపల్లిని కలిసిన మన్నం బ్రదర్స్

**చీమకుర్తి,ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన చీమకుర్తి పట్టణానికి చెందిన మన్నం శ్రీధర్ బాబు ప్రకాశం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మను, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దర్శి శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద రెడ్డిలను వారి నివాసానికి శనివారం వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసారు. వారి సోదరులు హరికృష్ణ, రామకృష్ణ లతో కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి పదవి ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు, ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు,చిన్నపరెడ్డి మస్తాన్రెడ్డి మండల వైఎస్ఆర్సిపి వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.



ప్రకాశం

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



# ఎమ్మెల్యే ఉగ్ర జన్మదిన వేడుకలు

## పాల్గొన్న టీడీపీ నాయకులు





**కనిగిరి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
కనిగిరి పట్టణంలోని అమరావతి మైదానం, పాతూరు తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శనివారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు టీడీపీ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసులురెడ్డి, పట్టణ యూత్ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు కేక్ కట్ చేసి, శాసనసభ్యుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేయడంతో పాటు అన్నా క్యాంటీన్లో మూడు పూటలా పేదలకు అన్నదానం నిర్వహించారు. కనిగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని టీడీపీ శ్రేణులు ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో టీడీపీ మండల అధ్యక్షులు పిచ్చాల శ్రీనివాసరెడ్డి, ఒంగోలు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి తమ్మినేని వెంకటరెడ్డి, బాలు ఓబుల్రెడ్డి, మాజీ కౌన్సిలర్ బుల్లా బాల బాబు, మస్తాన్బాబు, షేక్ రహిమాన్, ఐవీ నారాయణ, గుడిపాటి ఖాదర్,చింతం కిరణ్, రాచపూటి వెంకటేశ్వర్లు, కోట సురేష్, నరసయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఉగ్ర పుట్టిన రోజు సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు



**కనిగిరి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం పామూరులోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత మదన వేణుగోపాలస్వామి ఆలయంలో తెలుగుదేశం, బీజేపీ, జనసేన నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని వేద మంత్రాల మధ్య మేళతాళాలతో పంచామృత అభిషేకం, తులసి అర్చన వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యారవ శ్రీనివాసులు, పిడుగు శ్రీను, వాయినేని రాఘవ, ఎంపీటీసీ బి.నరసింహారావు, మాజీ సర్పంచ్ డీవీ మనోహర్ ప్రసాద్, దేవవరపు మాల్యాద్రి, మోపాడు రిజర్వాయర్ వైస్ చైర్మన్ ఎం.నరసింహారావు, పామూరు పాత చెరువు చైర్మన్ పాలపర్తి రమణయ్య, బీజేపీ నాయకులు కొశెట్టి వెంకటరమణయ్య, పోక వినోద్, వి.రాఘవ, తడికమల్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పామూరులో ఘనంగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర జన్మదిన వేడుకలు



**కనిగిరి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో శనివారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ శ్రేణులు మాట్లాడుతూ అభివృద్ధే అజెండాగా చేసుకుని అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్ధిస్తున్నట్లు టీడీపీ శ్రేణులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనిగిరి బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్య, మండల తెలుగు యువత అధ్యక్షులు ఉప్పలపాటి హరిబాబు, పామూరు పట్టణ అధ్యక్షులు షేక్ ఖాజా రహంతుల్లా, బొల్లా నరసింహారావు, పువ్వాడి రామారావు, మాజీ సర్పంచ్ డీవీ మనోహర్ ప్రసాద్, మొబీనా మౌలాలి, ఇర్రి కోటిరెడ్డి, షేక్ గౌస్ భాషా, మెంటా నరసింహారావు, షేక్ హాజీగౌస్, పందిటి హరీష్, తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి, వాటి బాధ్యతను తీసుకోవాలి



**చీమకుర్తి,ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
మొక్కలు నాటడంతో పాటుగా, వాటిని వృక్షాలుగా పెరిగే వరకు బాధ్యత తీసుకోవాలని వృక్ష మిత్ర రాష్ట్ర ఫౌండర్, ఆర్టీసీ రిటైర్డ్ ఈడి ఎం.వి నాగేంద్రరావు కోరారు. చీమకుర్తి ఆర్టిసి బస్టాండు నందు 25 ఏళ్ల క్రితం నాటిన మొక్కలు మహావృక్షాలుగా మారడంతో వాటిని శనివారం చూడటానికి ఆయన చీమకుర్తి వచ్చారు.ఆ సమయంలో తాను ఆర్టీసీ రీజనల్ మేనేజర్గా పనిచేస్తున్నానని గుర్తుకు తెచ్చుకున్నారుచెట్లు నాటి వాటి ని సంరక్షి ంచిన ఆర్టీసీ మేస్త్రి లను, చనిపోయిన కంట్రోలర్ మిలటరీ మాబు కుమారుడైన షేక్ ఛాంద్ బాష, చింత గింజల సుబ్బరావు, ఎనిమిరెడ్డి, ఎరుకల రెడ్డి సత్కరించి బహుమతులు అందచేసారు. ఈ కార్యక్రమానికి ముందు బస్ స్టేషన్ ఆవరణలో మెక్కలు నాటి వాని సంరక్షి తను అక్కడి షాపు యజమాని,కార్గోనిర్వాహకునికి అప్పజెప్పినారు. ఈ సందర్భముగా జరిగిన సభలో రీజినల్ మేనేజర్ బి.సంధాకర్ అద్యక్షత వహించారు. ముఖ్యఅతిధులు వృక్ష మిత్ర రాష్ట్ర ఫౌండర్ రిటైర్డ్ నాగవేంద్రరావుతో పాటుగా, డాక్టర్ బి.జవహర్, ఒంగోలు డిపో మేనేజర్ శ్రీనివాసరావు, కనిగిరి డిపో మేనేజర్ షయనా బేగం, పాదిలి,ఒంగోలు, అసిస్టెంట్ మేనేజర్ ధనలక్ష్మీ ృ,చినయసూరి వృక్ష మిత్ర రాష్ట్ర ఫౌండర్ కె.సుబ్బారెడ్డి, కంట్రోలర్ పరాంకుశ శ్రీనివాసమూర్తి,ముఖర్జీ, ఎస్ కే ఆర్ ప్రిన్సిపాల్ అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్ర పుట్టిన రోజున వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో పూజలు చేసిన దారపనేని, బైరెడ్డి



**కనిగిరి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
కనిగిరి నియోజకవర్గం కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జన్మదినం సందర్భంగా నెల్లూరు జిల్లాలో ప్రసిద్ది చెందిన కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, కనిగిరి నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. కనిగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ, నిత్యం ప్రజలతో మమేకమై ఉంటూ, ఉచిత వైద్య శిబిరాలతో ప్రజలకు ఆరోగ్యంపై భరోసా కల్పిస్తూ, సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే స్వర్గీయ ఎన్టీఆర్ నానుడిని నిజం చేస్తున్న డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బైరెడ్డి జయరామిరెడ్డి వెంకటేశ్వరస్వామికి బంగారు ఉంగరాన్ని బహుకరించారు. టీఎన్ఎస్వీ ప్రకాశం జిల్లా మాజీ కార్యదర్శి పోక నాయుడు బాబు, దారపనేని రాజేంద్రప్రసాద్, నరసింహనాయుడు, గాజుపల్లి వెంకటేశ్వరరెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న వారిలో ఉన్నారు.

## ఎమ్మెల్యే ఉగ్ర పుట్టిన రోజున పల్లకి సేవలో పాల్గొన్న దారపనేని



**కనిగిరి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
కనిగిరి నియోజకవర్గం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జన్మదినం సందర్భంగా నరవాడ గ్రామంలో వెలసి ఉన్న జగన్మాత శ్రీశ్రీశ్రీ వెంగమాంబ అమ్మవారి పల్లకిని శనివారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి పోక నాయుడు బాబు భక్త బృందం తాళ్లూరు సౌజన్య తాళ్లూరు సుఖేష్, వారి కుటుంబ సభ్యులతో కలిసి పల్లకి మోశారు. కనిగిరి నియోజకవర్గం అహర్నిశలు అభివృద్ధివైపు పయనింపచేస్తూ, నిత్యం ఉచిత వైద్యశిబిరాలతో వృద్ధులకు ఆరోగ్యంపై భరోసా కల్పిస్తున్న శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వెంగమాంబ అమ్మవారి దేవస్థానంలో డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పేరు మీద దేవస్థానం ప్రధాన అర్చకులు వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పేరు మీద వేదమంత్రాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం అర్చకులు దారపనేని చంద్రశేఖర్, దారపనేని రాజేంద్రప్రసాద్, నరసింహనాయుడు, పోక నాయుడు బాబులకు అమ్మవారి తీర్ధప్రసాదాలు అందజేశారు.

## చెట్టు కాదు.. అది తీగాకు అల్లుకున్న పాతతపాల టవర్

### - ఆశ్చర్యపరుస్తున్న దృశ్యం



**కొనకనమిట్ల, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
మండలంలోని గరిమెనపెంట గ్రామ శివారులో పాతతపాల టవర్ను కప్పేసి తీగాకు అల్లుకుపోయింది. అటుగా వెళ్లే వారు తీగాకు అల్లుకున్న దృశ్యాన్ని చూసి ఆశ్యర్యానికి గురవుతున్నారు. దగ్గరికి పోయి చూస్తే తప్ప అప్పటివరకు చెట్టేనని కొద్దిసేపు పరికించి చూసి ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

## ఘంటసాల గానామృతం నేటి రేపటి తరాలకు అందించుదాం



**చీరాల టౌన్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
ఘంటసాల 51వ వర్ధంతి మహోత్సవాల సందర్భంగా చీరాలలోని ఘంటసాల విగ్రహ వద్ద ప్రపంచ తెలుగు వారి సాంస్కృతిక ప్రతీక పద్మశ్రీ ఘంటసాల ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు కోట వెంకటేశ్వరరెడ్డి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఘంటసాల 51వ వర్ధంతి మాసోత్సవాల సందర్భంగా ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక ఆధ్వర్యంలో చీరాలలోని ఘంటసాల విగ్రహం వద్ద కరపత్రాలు ఆవిష్కరణ జరిగింది. కామాక్షి హాస్పిటల్ ఎండీ తాడివలస దేవరాజు మాట్లాడుతూ ఘంటసాల 51వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహం వద్ద కరపత్రాన్ని ఆవిష్కరించి వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని యువత వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అడే నరసింహారావు, బక్క జయరామిరెడ్డి, నంగు రాజశేఖర్, బి.చిన్నబాబు, నేలధరరాజు, గురుముచ్చు సుధీర్, మల్లెల రత్నరాజు, డేటా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# యువత మేలుకో ఆరోగ్యమే మహాభాగ్యం

## - నడక.. వ్యాయామం ఆరోగ్యానికి మేలు - ఎమ్మెల్యే ఏలూరి



**మార్టూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి ఒక్కరికి నడకే ఆరోగ్యానికి వరమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి తన క్యాంపు కార్యాలయంలో మార్నింగ్ వాక్ నిర్వహించారు. అనంతరం కొద్దిసేపు జిమ్ చేశారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఏలూరి యూత్ ఫిట్నెస్ సెంటర్‌కు వచ్చే పలువురు యువతతో ఎమ్మెల్యే ఏలూరి రచ్చబండ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా యువత ఆర్యోంపై దృష్టి సారించాలన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వ్యాయామం చేయాలని ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా సాధించవచ్చని అన్నారు. ప్రజలకు ఏలూరి యూత్ ఫిట్నెస్ సెంటర్ ద్వారా మంచి సదా అవకాశం కల్పించామని ప్రతి ఒక్క యువత ఈ వ్యాయామ శాలను ఉపయోగించుకుని ఆరోగ్యానికి బాటలు వేసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరికి ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించి దేహదారుఢ్యం పెంపొందించుకునేలా చూడాలన్నారు. దేహదారుఢ్యం క్రీడా రంగంలో మంచి ఫలితాలు సాధించవచ్చని దీనికి తోడు ఉద్యోగాల్లో మంచి అవకాశాలు వస్తాయన్నారు.

## ఎమ్మెల్యే ఏలూరిని కలిసిన ఏపీ జెన్కో ఎస్ఈ శివరామాంజనేయులు



**మార్టూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుని ఏపీజెన్కో ఎస్ఈ పి.శివరామాంజనేయులు శనివారం మర్యాదపూర్వకం కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేశారు.

# ఘనంగా ఎమ్మెల్యే ఉగ్ర జన్మదిన వేడుకలు





**హనుమంతునిపాడు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి 52వ పుట్టిన రోజును పురస్కరించుకుని హనుమంతునిపాడు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్వమత ప్రార్ధనల అనంతరం ఉగ్ర నరసింహారెడ్డి 52వ పుట్టిన రోజు సందర్భంగా 52కేజీల భారీ కేక్‌ను పార్టీ నాయకులు కటింగ్ చేసి ఉగ్ర నరసింహారికి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ నాయకుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో 60 మంది దాతలు రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరం కత్తి తిరుపాలు పర్యవేక్షణలో జరగగా రక్తదాన శిబిర నిర్వహణ జయప్రదంగా జరిగినందుకు తెలుగుదేశం పార్టీ నాయకులు కత్తి తిరుపాలును అభినందించారు. ఈ రక్తదాన శిబిరానికి సహకరించిన తెలుగుదేశం పార్టీ నాయకులకు, రక్తదాన దాతలకు కత్తి తిరుపాలు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం 500 మందికి భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోమాజీ మండల పార్టీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, కనిగిరి టీడీపీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు బాలసాని కోటయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షులు కూరాకు బాల నారాయణ యాదవ్, వాలిచర్ల టీడీపీ అధ్యక్షులు దేవిరెడ్డి రాజరామిరెడ్డి, టీడీపీ యువ నాయకులు గంగిరెడ్డి రమేష్‌రెడ్డి,గాయం కృష్ణారెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, కోటపాటి శేషయ్య, తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ అరుణ దశరధ, ఉమ్మనిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు యలనాటి చిన్న కోటయ్య, ఉప సర్పంచ్ కత్తి కిషోర్, జనసేన పార్టీ అధ్యక్షులు ఆకుపాటి రమణ, ఆవులయ్య, సుమిత్ర తిరుపతిరెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎదురెదురుగా ఢీకొన్న రెండు మోటారు సైకిళ్ళు

## - ఇరువురికి తీవ్ర గాయాలు - క్షతగాత్రుల పరిస్థితి విషమం





**కొనకనమిట్ల, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
పొదిలి మండలం బట్టువారిపల్లి గ్రామం ఎస్సీ కాలనీ వద్ద పొదిలి- మార్కాపురం ప్రధాన రహదారిపై రెండు మోటారు సైకిళ్లు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. కొనకనమిట్ల మండలం మునగపాడు గ్రామానికి చెందిన పాశం గురవారెడ్డి పొదిలికి వచ్చి స్వగ్రామం తిరిగి వెళ్తుండగా, గురుగుపాడు గ్రామానికి చెందిన కూడలి నరసింహారావు అనే యువకుడు కొండాయపాలెం పని మీద వచ్చి తిరిగి వెళ్తూ కాలనీ వద్ద ఎదురుగా మోటారు సైకిళ్లు ఢీకొన్నాయి. తీవ్రంగా ఇద్దరు గాయపడటంతో సమాచారం అందుకున్న 108 సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని వారిద్దరిని పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఇద్దరిని ఒంగోలు తరలించారు. పొదిలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేయాలి



**దర్శి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
దర్శి మండలం దర్శి గ్రామ సర్వే నెంబరు 791/1, 792/2లోని క్రైస్తవ మిషనరీ స్థలాలను సంబంధించిన ఆస్తుల విషయంలో సీఎస్‌నెం.124 ఆఫ్ ఏఎస్ 3863 ఆఫ్ 2024 మద్రాసు హైకోర్టు వారి జడ్జిమెంట్ ప్రకారం 2000 సంవత్సరంలో జరిగిన క్రయ విక్రయాలు చెల్లనేరవు అని క్రైస్తవ మిషనరీ స్థలంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేయాలని ఆస్తులను పరిరక్షించాల్సిందిగా స్థానిక తహశీల్దార్ వారికి హైకోర్టు ఆర్డర్ కలిగియున్న గంగవరపు భాస్కరరావు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక అడల్ట్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు మల్లెల జాన్ ప్రసాద్, మల్లెల ప్రభాకరరావు, మక్కెన దేవేంద్రరాజు, దాసరి చిన్న నాగేశ్వరరావు, కంభంపాటి సన్నిబాబు, గొల్లపాటి మార్కు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే అన్నాను సన్మానించిన జిల్లా వైసీపీ ఆర్గనైజేషనల్ కార్యదర్శి శిరుగూరి




**కొనకనమిట్ల, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
వైసీపీ జిల్లా ఆర్గనైజేషనల్ కార్యదర్శిగా నియమితులైన శిరుగూరి కోటేశ్వరరావు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజక వర్గ సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబును శనివారం మార్కాపురం లోని ఆయన నివాసం లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మురళీకృష్ణ, వైసీపీ మండల కన్వీనర్ మోరా శంకరరెడ్డి, సోషల్ మీడియా కోకన్వీనర్ కోటపాటి బ్రహ్మారెడ్డి, మార్కాపురం నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు ఏలూరి సంజీవరెడ్డి, గనివానిపాడు గ్రామ సర్పంచ్ పాలూరి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పాలూరి వెంకటనారాయణ, నాయకులు పాలూరి కాశయ్య, పాలూరి వెంకట సుబ్బయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు బంకు కాశిం తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా వేదికలో సమస్యల వినతిపత్రాలు అందించిన ప్రజలు



**పెద్దదోర్నాల, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన పెద్దదోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ఇన్‌ఛార్జ్ ఎంపీడీఓ నాసర్‌రెడ్డి అధ్యక్షతన ప్రజాదర్బార్ వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజల నుంచి వచ్చిన అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి పింఛన్లు, ఇంటి స్థలాలు కావాలని, తమ పొలాలను ఆక్రమించిన ఆక్రమణదారుల నుండి విడిపించి తమ పొలాలు తమకు ఇప్పించాలని గిరిజనులు అర్జీలు ఇచ్చారు. రెవెన్యూ, పంచాయతీ సమస్యలతో కూడి వినతి పత్రాలు ఎక్కువగా వచ్చాయి. ఈ సందర్భంగా గూడూరి ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ వారం రోజుల లోపల ప్రజలు ఇచ్చిన అర్జీలకు పరిష్కారం చూపాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, టీడీపీ నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నిశ్చితార్ధ వేడుకలో పాల్గొన్న గూడూరి ఎరిక్షన్‌బాబు



**పెద్దదోర్నాల, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
పెద్దదోర్నాల మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ వెచ్చ హరగోపాల్ తనయురాలు సాయి హర్షిత, వెంకట్‌ప్రణవ్‌ల నిశ్చితార్ధం శనివారం స్థానిక లహరి ఫంక్షన్ హాల్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు, కూటమి నాయకులు, బంధువులు శ్రేయోభిలాషులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యాచవరం ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహం నిర్మానుష్యం

## - రెండవ శనివారం కావడంతో స్కూల్ సెలవు - ఉన్న వసతి గృహంలో పిల్లలు కరువు

## - జిల్లా కలెక్టర్ తగిన చర్యలు తీసుకోవాలని యాచవరం ప్రజల విన్నపం





**అర్ధవీడు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ఉన్న జిల్లాలో హాస్టళ్లపై పర్యవేక్షణ కరువు అనే దానికి ఇదొక్కటి నిదర్శనం. ప్రభాతవార్త రాబట్టిన విశ్వసనీయ సమాచారం మేరకు.. అర్ధవీడు మండలంలోని యాచవరం గ్రామంలో గల ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉండవలసిన వసతి గృహం నిర్మానుష్యంగా దర్శనమిస్తుంది. రెండవ శనివారం కావడంతో బడికి వెళ్లే పిల్లలు హాస్టల్ దగ్గర భోజన సమయంలో కూడా ఎవరు కనిపించకపోవడం గమనార్హం. స్థానికంగా ఉండే సిబ్బంది హాస్టల్లో నమోదైనటువంటి పిల్లల ఇంటి దగ్గరికి వెళ్లి ఈకేవైసీ వేయించుకొని వస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ హాస్టల్లో జరుగుతున్న దోపిడీని ఎవరు గుర్తించక సిబ్బంది పెట్రేగిపోతున్నారు. హాస్టల్లో ఎంత మంది చిన్నారులు ఉన్నారు అనే విషయంపై సంక్షేమాధికారి యలమంద గిద్దలూరు సహాయ సాంఘిక సంక్షేమ అధికారిణి అమ్మాజీ సైతం మీడియా వాళ్ళ ఫోన్లు ఎత్తడం లేదు. ఈ హాస్టళ్లపై పర్యవేక్షించాల్సిన అధికారులు వారి కార్యాలయాలకే పరిమితం కావడంతో సంక్షేమ అధికారులు వారి చేతివాటం ప్రదర్శిస్తున్నారు. పిల్లల నోటికాట కూడును హాస్టల్స్ సిబ్బంది సంక్షేమ అధికారి తింటున్నట్లు యాచవరం గ్రామ ప్రజలు ప్రభాతవార్త ప్రతినిధి వద్ద వాపోయారు. వీరిని ఇలాగే వదిలేస్తే సభ్య సమాజానికి మరొక హాస్టల్‌కు ఇవే నిర్వీర్యం అవుతాయని స్థానికులు తెలుపుతున్నారు. వీరికి పడే శిక్ష పక్క హాస్టల్‌కు పిల్లల నోటికాటిది తీసుకోవాలన్న భయపడే విధంగా ఈ యాచవరం సిబ్బందిపై సంక్షేమాధికారిపై తగిన చర్యలు తీసుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ ఉన్నతాధికారులను, జిల్లా కలెక్టర్‌ను యాచవరం ప్రజలు కోరుకుంటున్నారు.

# హాస్పిటల్‌కు మౌలిక సదుపాయాలు ఏర్పర్చుకోవాలి



**దర్శి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
దర్శి ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధికి కృషి చేస్తానని దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. శనివారం దర్శి హాస్పిటల్‌లో అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్పిటల్‌కు కావాల్సిన మౌలిక సదుపాయాలు ఏర్పర్చుకోవాలని అన్నారు. హాస్పిటల్ ఆవరణంలో మార్చురీ గది త్వరగా నిర్మించాలని, హాస్పిటల్‌లో సిబ్బంది అందరూ ఉన్నారు కాబట్టి ప్రజలకు సేవ చేసి మంచి పేరు తీసుకొని రావాలని కోరారు. ఆపరేషన్ థియేటర్‌లో సామాగ్రి కొనుగోలుకు, బెడ్స్ కొనుగోలుకు, అత్యవసర మందులు కొనుగోలుకు, హాస్పిటల్ ఆవరణంలో డోజర్‌తో చదును చేసి పిచ్చి చెట్లను తొలగించడానికి నిధులు ఖర్చు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ సుమన్, కమిటీ సభ్యులు సోనార్‌బాబు, జీవీరత్నం, హాస్పిటల్ డాక్టర్‌లు పాల్గొన్నారు.

# ఢిల్లీ బీజేపీ గెలుపుతో దర్శిలో నాయకులు సంబరాలు



**దర్శి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
జిల్లా పర్యటనలో భాగంగా ప్రకాశం జిల్లా బీజేపీ నూతన అధ్యక్షులుగా నియమితులైన సెగ్గం శ్రీనివాసులు దర్శి నియోజకవర్గ మండల అధ్యక్షులతో దర్శి నియోజకవర్గ కన్వీనర్ మాడపాకుల శ్రీనివాసు లు ఇంట్లో సమావేశమయ్యారు. అధ్యక్షులు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ప్రజలు నమ్ముతున్నారని అందుకు ఈ రోజు ఢిల్లీ విజయం నిదర్శనమని అన్నారు. తదుపరి దర్శి గడియారస్తంభం సెంటర్లో బాణసంచా కాల్చి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. వారితో పాటు మాజీ జిల్లా అధ్యక్షులుశివారెడ్డి, ఉపాధ్యక్షులు తిండి నారాయణరెడ్డి, ముండ్లమూరు మండల అధ్యక్షులు ఎం.శేషయ్య, దొనకొండ మండల అధ్యక్షుడు మునయ్య, కురిచేడు మండల అధ్యక్షుడు కోరంగి నాగేశ్వరరావు, దర్శి రూరల్ మండల అధ్యక్షుడు కాకర్ల నాగసాయి ఆంజనేయులు, అత్యుత్త గురువార్జునరావు, చెరుకూరి అనిల్, బత్తుల ప్రసాద్, నియోజకవర్గ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం



**దర్శి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
దర్శితూర్పు చౌటపాలెం వాస్తవ్యులు కాలే మోక్షిత శ్రీ పుట్టిన రోజు సందర్భంగా దర్శి కురిచేడు రోడ్డులోని శ్రీ షిర్డీ సాయిబాబా వృద్ధాశ్రమంలో వృద్ధులకు 50 కేజీల బియ్యం, పండ్లు మిఠాయిలు, అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నిర్వహించిన వారు వారి తండ్రి వెంకట రావు, తల్లి కాలే సుకన్య, అక్కతేజశ్రీ, నిర్వాహకు రాలు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్‌కు విశేష స్పందన

## - ప్రజల నుంచి 140 అర్జీలు స్వీకరణ

## - కొన్ని సమస్యలు సత్వరమే పరిష్కారం

## - హర్షం వ్యక్తం చేసిన నియోజకవర్గ ప్రజలు





**మార్కాపురం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. శనివారం ఉదయం జవహర్ నగర్ కాలనీలోని పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించగా నియోజకవర్గంలోని మార్కాపురం, తర్లుపాడు, కొనకనమిట్ల, పొదిలి మండలాల్లోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రజా దర్బార్ కార్యక్రమానికి మొత్తం 140 అర్జీలు రాగా వాటిలో మార్కాపురం పట్టణం నుండి 49, మండలం నుండి 41, కొనకనమిట్ల మండలం నుండి 31, పొదిలి నుండి 19 అర్జీలు ఎమ్మెల్యే స్వీకరించారు. వచ్చిన అర్జీల సమస్యలను కొన్నింటిని అక్కడికక్కడే అధికారులతో చర్చించి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పరిష్కరించారు. పరిష్కారం కాని సమస్యలను అక్కడికక్కడే ప్రజలకు వివరించి కారణాలు తెలిపారు. సమయం పట్టే సమస్యలను అధికారులు కొంత గడువు ఇచ్చి సూచించిన సమయంలో పరిష్కారం చూపుతామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో సంకల్ప స్ఫూర్తితో ప్రజా దర్బార్ కార్యక్రమం రూపొందిందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు సమస్యల నుండి సత్వర పరిష్కారం పొందేందుకు వీలుగా ఉంటుందని, ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. ప్రతి శనివారం ఇదే క్యాంపు కార్యాయలంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తామని నియోజకవర్గంలోని ప్రజలు ఏ సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువచ్చి అధికారుల ద్వారా సత్వర పరిష్కారం పొందాలని సూచించారు.

### కొనకనమిట్ల తహశీల్దార్‌పై ఎమ్మెల్యే కందుల ఆగ్రహం :

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెమ్యే కందుల నారాయణరెడ్డి నియోజకవర్గంలోని కొనకనమిట్ల తహశీల్దార్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని చిన్నారికట్లలో ఉన్న 17 ఎకరాల 32 సెంట్లు భూమిని తప్పుడు పత్రాలు సృష్టించి వైకాపా నేత సోదరుడు ఆన్‌లైన్ చేయించుకున్నాడని బాధితుడు ఒంగోలు శ్రీనివాసరావు ప్రజా దర్బార్‌లో ఆరోపించగా తహశీల్దాట్ తీరుపై ఎమ్మెల్యే కందుల మండిపడ్డారు. న్యాయం కోసం పలుమార్లు తహశీల్దార్‌కు వినతిపత్రాలు అందజేసినా పట్టించుకోకపోవడంతో నేడు ప్రజాదర్బార్‌కు హాజరు కావాల్సి వచ్చిందని న్యాయం చేయాలని ఎమ్మెల్యే కందుల ముందు బాధితుడు తనగోడును వెలబోసుకున్నాడు. స్పందించిన కందుల తహశీల్దార్‌ను పిలిచి సమస్యపై చర్చించి న్యాయం కోస వచ్చిన వారిపై ఎందుకు అసభ్య చేస్తున్నారని, మండిపడ్డారు.ప్రజల కోసం భాధ్యతగా పని చేయడం నేర్చుకోవాలని సూచించారు.

### అర్జీ స్వీకరించిన వెంటనే స్పందన :

దళితుల స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని కోరుతూ కౌన్సిలర్ హర్షితబాబి ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే దళితులకు స్మశాన భూమిని కేటాయించాలని తహశీల్దార్ కే.చిరంజీవికి ఆదేశించారు. ప్రజా దర్బార్ కార్యక్రమం ముగిసిన వెంటనే తహశీల్దార్ కే.చిరంజీవి, సర్వేయర్ సంజీవయ్యతో కలిసి దళిత నాయకులతో భూమిని పరిశీలించి, స్మశాన వాటికకు సమయత భూమిని కేటాయించేందుకు చర్యలు తీసుకున్నారు. సత్వరమే స్పందించిన ఎమ్మెల్యే కందులకు దళిత సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# దూదేకుల నూర్‌భాషా కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలి

## - టీఎన్‌టీయుసీ రాష్ట్ర కార్యదర్శి దూదేకుల మస్తానయ్య



**మార్కాపురం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
ఎన్నికల హామీలలో భాగమైన దూదేకుల నూర్ భాషా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తద్వారా రాష్ట్రంలోని దూదేకుల నూర్ భాషా కులస్తులకు అభివృద్ధిలో న్యాయం జరిగేలా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్‌బాబులు సత్వరమే చర్యలు తీసుకుని దూదేకుల నూర్ భాషా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర టీఎన్‌టీయుసీ కార్యదర్శి, రాష్ట్ర దూదేకుల నూరుభాష సంఘం ఉపాధ్యక్షులు దూదేకుల మస్తానయ్య కోరారు. శనివారం పట్టణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలో అంతర్భాగమైన దూదేకుల నూర్‌భాష కులస్తులమైన తాము అన్ని అవకాశాలు కోల్పోతూ వస్తున్నామని తద్వారా అభివృద్ధికి నోచుకోక చిన్నచూపు చూడబడుతూ వస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దూదేకుల నూర్‌భాషా కులస్తుల మీద వివక్షతోతో వక్ఫ్‌బోర్డు, హజ్ కమిటీ, మైనార్టీ కమీషన్, మైనార్టీ కార్పొరేషన్ ఫైనాన్స్ వంటి ప్రాధాన్యత కలిగిన కమిటీలలో దూదేకుల నూర్ భాషా కులస్తులకు జనాభా ప్రాతిపదికన ప్రాధాన్యం లేక చిన్న చూపు చూడబడుతున్నామని అన్నారు. నేడు రాష్ట్రంలో సుమారు 20 లక్షల దాటి దూదేకుల నూర్‌భాషా కులస్తులు జనాభా ఉందని అందుకు అనుగుణంగా ముస్లిం మైనార్టీలతో సమానంగా ప్రభుత్వ పథకాలు మైనార్టీ కార్పొరేషన్ రుణాలతో పాటు తదితర అన్ని అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దూదేకుల నూర్ భాషా కులస్తులు 99శాతం తెలుగుదేశం పార్టీకి అనుబంధంగా ఉన్నారని అందువలన గత ఎన్నికల వాగ్ధానంగా తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు దూదేకుల నూర్ భాషా కార్పొరేషన్ ఏర్పాటు చేసి 100 కోట్ల నిధులు ఇస్తామని చెప్పిటన్లు చేయడం ద్వారా దూదేకుల నూర్‌భాషా కులస్తులకు న్యాయం జరుగుతుందని కోరారు. అంతే కాకుండా నూర్‌భాషా దూదేకుల కులస్తులకు జరుగుతున్న వివక్షను రూపుమాపేది మీరు మాత్రమే అని, మీ తెలుగుదేశం పార్టీకే సాధ్యమని, ఆయన పేర్కొన్నారు. 2025 జనాభా లెక్కల దామాషా ప్రకారం ముస్లిం మైనార్టీలతో పాటు దూదేకుల నూర్ భాషా కులస్తులకు సమానంగా 50:50 రేషియోలో అవకాశాలు కల్పించాలని ముఖ్యమంత్రిని కోరారు. ప్రభుత్వ నామినేటెడ్ పదవులలో, ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్ , డైరక్టర్ పదవులలో జరుగుతున్న న్యాయాన్ని గుర్తించి దూదేకుల నూర్‌భాషా కులస్తులకు సమాన పదవులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు దూదేకుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న ఎరిక్షన్‌బాబు



**యర్రగొండపాలెం,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త**
యర్రగొండపాలెం పట్టణంలోని వైష్ణవి ఫంక్షన్ హాల్‌లో వేగినాటి వారి వివాహ వేడుకల్లో యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వధించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ రాందాస్‌కు ఎమ్మెల్యే విజయ్‌కుమార్ ఘన నివాళులు



**సంతనూతలపాడు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం వేములపాడు గ్రామంలో శనివారం నాడు మాజీ సర్పంచ్ వలేటి రాందాసు(84)కు సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ ఘన నివాళులర్పించారు. రాందాస్ మృతదేహాన్ని ఎమ్మెల్యే విజయ్‌కుమార్ సందర్శించి వారి కుమారుడు తిరుపతిస్వామికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు, చీమకుర్తి మండలాల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, గొట్టిపాటి రాఘవరావు, జిల్లా టీడీపీ నాయకులు మన్నం ప్రసాద్, మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు, చీమకుర్తి పట్టణ టీడీపీ అధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు, టీడీపీ నాయకులు రావిపాటి రాంబాబు, వి.రంగనాయకులు, నల్లూరి గోపి, నాగులుప్పలపాడు మండల టీడీపీ అధ్యక్షులు తెళ్ళ మనోజ్‌కుమార్, సంతనూతలపాడు మండల టీడీపీ ప్రధానకార్యదర్శి టి.నరసింహారావు తదితరులు మాజీ సర్పంచ్ రాందాస్‌కు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## విద్యార్థులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలి

### - విద్యార్థులు ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ డీప్ టెక్నాలజీ పై అవగాహన తప్పనిసరి



**సింగరాయకొండ, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త**
గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ పిలుపునిచ్చారు. శనివారం గీతం విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని గీతం విద్యాసంస్థల అధినేత జి. లక్ష్మణరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా దామచర్ల సత్య మాట్లాడుతూ రోజు రోజుకు దేశంలో అభివృద్ధి చెందుతున్న శాస్త్ర సాంకేతిక రంగాలలో వస్తున్న అభివృద్ధి కొత్త కొత్త ఆవిష్కరణల గురించి గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. దేశంలో శాస్త్ర సాంకేతిక వైజ్ఞానిక పరిశోధనల రంగంలో అభివృద్ధి చెందుతున్న విజ్ఞానాన్ని కొత్త కొత్త పరిశోధనలు ఆవిష్కరణలు గురించి పాఠశాల స్థాయినుంచి అవగాహన కలిగి ఉండాలని పిలుపు ఇచ్చారు.ఎన్.డి.ఎ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకునేందుకు ప్రత్యేకంగా రాష్ట్రం లో ముఖ్యమంత్రి విజన్ 2020 తరహాలో 2047 కి శ్రీకారం చుట్టారని దాన్ని గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు అందిపుచ్చుకునేవిధంగా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని పిలుపు ఇచ్చారు. ప్రత్యేకించి ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్, డీప్ టెక్నాలజీ, విజన్ 2047 దిశగా ముందుకు సాగుతున్న ప్రభుత్వ పథకాలు కార్యక్రమాలను గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులు అందిపుచ్చు కుని ఆధునిక సమాజ నిర్మాణానికి ఆవిష్కరణలకు తోడ్పడాలని ఆయన కోరారు.గ్రామీణ ప్రాంతంలో విద్యార్థులకు రోబోటెక్, డీప్ టెక్నాలజీ ద్వారా విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న సింగరాయకొండ గీతం విద్యా సంస్థల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా గీతం విద్యాసంస్థల చైర్మన్ లక్ష్మణ రావు మాట్లాడుతూ కొంత కాలంగా ప్రత్యేకించి గ్రామీణ విద్యార్థులు కార్పొరేట్ విద్యార్థులకు తీసిపోరని వారిలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించి యువ శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకు పునాదులు వేయడం జరుగుతుందని దీన్ని విద్యార్థులు అందిపుచ్చు కోవాలని కోరారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శనలను సత్య నారాయణ, సింగరాయకొండ సిఐ చావా హాజరత్తయ్య, సంస్థ చైర్మన్ లక్ష్మణ రావు పరిశీలించి విద్యార్థులను ఆయా ఆవిష్కరణల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గీతం విద్యా సంస్థల సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## బైకును ఢీ కొట్టిన కారు..వ్యక్తి మృతి



**సింగరాయకొండ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వ్యక్తిని వెనక నుండి వస్తున్న కారు ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం మధ్యాహ్నం కనుమళ్ళ జాతీయ రహదారి ఆంజనేయస్వామి విగ్రహం వద్ద జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు జరుగుమల్లి మండలం వావిలేటు పాడు గ్రామానికి చెందిన మిడసల మాల్యాద్రి అనే వ్యక్తి వ్యక్తిగత పనులపై కావలి వైపు వెళుతుండగా సింగరాయకొండ పరిధిలోని కనుమల్ల జాతీయ రహదారిపై గుంటూరుకు చెందిన కారు వెనక నుండి బలం గా ఢీ కొట్టింది. ఈ ఘటనలో బైక్ పై ప్రయాణిస్తున్న మాల్యాద్రి రోడ్డుపై పడి తల కు తీవ్ర గాయాలతో రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న సింగరాయకొండ ఎస్సై బి మహేంద్ర సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం 108 సహాయంతో ఒంగోలు రిమ్స్ కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఎస్సై తెలిపారు. మృతి చెందిన వ్యక్తి హెల్మెట్ ధరించి ఉంటే ప్రాణాపాయం తప్పేదని స్థానికులు తెలిపారు.

## మద్యం మానుకునేందుకు మద్యంలో నాటుమందు

### కలుపుకొని మద్యం సేవించి యువకుడు మృతి



**రాచర్ల, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
మద్యం మానుకునేందుకు మద్యంలో నాటుమందు (ఆకుపసురు) కలుపుకొని మద్యం సేవించి యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం సాయంత్రం 7.30గంటల సమయంలో జరిగింది. మండలంలోని అనుముల పల్లి గ్రామానికి చెందిన బొట్టే సునీల్ (25) అను యువకుడు కంభం పట్టణంలోని అక్షయ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లో దినసరి కూలీగా పనిచేస్తున్నాడు. అక్కడ వాతావరణం ప్రభావమో ? లేకా మరి ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయో తెలియదు కానీ అతను మద్యానికి బానిస అయ్యాడు. మద్యం తాగడం మానుకోవడానికి పసరు మందు (నాటుమందు) తీసుకుంటే మద్యం తాగడం మానేయవచ్చని ఎవరో చెప్పారని అతను మద్యంలో పసరు మందును కలుపుకొని తాను పనిచేస్తున్న ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న సమయంలో మద్యం సేవించాడు. మద్యం సేవించిన కొద్దిసేపటికి అతని ఆరోగ్య పరిస్థితి చేయిదాటడంతో ఫాస్ట్‌ఫుడ్ సిబ్బంది 108కు సమాచారమందించగా వారు వచ్చి సునీల్‌ను పరీక్షించి మృతిచెందినట్లు నిర్ధారించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని వైద్యసిబ్బంది కుటుంబ సభ్యులకు అప్పగించారు. దీంతో కుటుంబ సభ్యులు సునీల్ మృతదేహాన్ని అనుములపల్లికి తరలించారు. మృతునికి ఇంకా వివాహం కాలేదని తల్లి సంపూర్ణమ్మ, అన్న, అక్కలు ఉన్నట్లు తెలిసింది.

## ద్విచక్రవాహనదారులు బాధ్యతగా హెల్మెట్లు ధరించాలి

### - ఎస్పై కోటేశ్వరరావు



**రాచర్ల, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
ద్విచక్రవాహనదారులు బాధ్యతగా హెల్మెట్లు ధరించాలని రాచర్ల ఎస్సై పి కోటేశ్వరరావు అన్నారు. స్పందన విద్యాసంస్థల అధినేత పేర్ల సుధీర్ కుమార్ రెడ్డి, సామాజిక సేవా కార్యకర్త గిద్దలూరు నియోజకవర్గ చిరంజీవి యువత అధ్యక్షులు ఆర్టీసీ కండక్టర్ ఉలాపు శంకర్ నాయుడు సంయుక్తంగా మండల విలేకరులకు హెల్మెట్లు బహుకరించారు శనివారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, 'హెల్మెట్ ప్రాణ రక్షణకు దోహదపడుతుందన్నారు. సమాచారాన్ని సమాజానికి చేరవేసే పాత్రికేయులు ఈ విధానాన్ని పాటిస్తూ సమాజానికి కూడా హెల్మెట్ ధరించడం వలన కలిగే ప్రయోజనాలను తెలియజేయాలన్నారు. జరగరాని ప్రమాదాలు ఏవైనా జరిగినా హెల్మెట్ ధరించిన వారికి ప్రాణానికి ఎలాంటి ప్రమాదం ఉండదన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రభుత్వ ఆదేశాలను పాటించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా దాతలు సుధీర్ కుమార్ రెడ్డి, శంకర్ నాయుడులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై ఆదినేషయ్య, సురేష్, మణికంఠ, సురేష్, సాక్షి విలేకరి పల్నాటి రఫీయుద్దీన్, సీనియర్ విలేకరి మొహిద్దీన్, ఉదయం న్యూస్ ఛానల్ విలేకరి షేక్ ఖాదర్ వలి, టీవీ 95 విలేకరి వి రమేష్, ప్రజా పవర్ విలేకరి బత్తిని వినోద్, వార్త విలేకరి జి ప్రసాద్, ఆంధ్రజ్యోతి విలేకరి మాసులూరి శ్రీకాంత్, జనసేనా సభ్యులు అలిశెట్టి వెంకటేశ్వర్లు, వి చిన్న, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## 12న హనీఫ్ షా ఖాద్రి ఉరుసు మహోత్సవం



**పెద్దారవీడు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
మండలంలోని దేవరాజుగట్టు గ్రామంలో వెలసిన శ్రీ హజరత్ సయ్యద్ హనీఫ్ షా ఖాద్రి ఆవులియా బాబా ఉరుసు మహోత్సవం ఈనెల 11వ తేదీ ప్రారంభం కానుందని దర్గా పీఠాధిపతి సయ్యద్ తాజ్ హుస్సేన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 11వ తేదీన గుసుల్ ముబారక్ కార్యక్రమంతో మహోత్సవం ప్రారంభమవుతుందని, 12వ తేదీ బుధవారం సాయంత్రం 6గంటలకు జెండా ఉత్సవం మరియు గంధం ఉత్సవం, సాయంత్రం 6 గంటలకు జెండా ఉత్సవం, గంధోత్సవం, సాయంత్రం అన్నదాన కార్యక్రమం, ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 13వ తేదీ గురువారం సాయంత్రం 6 గంటలకు దీపారాధనతో మహోత్సవం ముగుస్తుందని వివరించారు.

## ఢిల్లీ ఎన్నికల్లో వికసించిన కమలం

### - 27 ఏళ్ళ తరువాత పాగా.. సంబరాలు చేసుకున్న బిజేపి నాయకులు





**మార్కాపురం రూరల్, పిబ్రవరి 8, ప్రభాతవార్త**
ఢిల్లీ ఎన్నికలలో భారతీయ జనతాపార్టీ 27ఏళ్ళ తరువాత ఘన విజయం సాధించిన సందర్భంగా జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసులు, మాజీ జిల్లా అధ్యక్షులు పివి శివారెడ్డితో కలిసి మార్కాపురం పట్టణంలోని దోర్నాల సెంటర్ నందు భారతీయ జనతాపార్టీ నాయకులు టపాసులు పేల్చి స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. రాష్ట్ర, జిల్లా బిజేపి అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసులు నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే రోజులలో ఆంధ్రప్రదేశ్‌లో బిజేపి బలమైన పార్టీగా రూపొందడానికి ప్రతి నాయకుడు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు శాసనాల సరోజినీ, కృష్ణారావు, పట్టణ అధ్యక్షులు పాదర్తి ఆంజనేయులు, బొంతల కృష్ణ, మద్దెల లక్ష్మీ, సతీష్, మరిప్రూడి రామకృష్ణ, వాసవి ప్రియ, బిజేపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదతరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ ఎన్నికలలో కమల వికాసం

### - సంబరాలలో బిజేపి నాయకులు



**గిద్దలూరు రూరల్, పిబ్రవరి 8, ప్రభాతవార్త**
భారతీయ జనతాపార్టీ 27 సంవత్సరాల తరువాత ఢిల్లీ ఎన్నికలలో ఘన విజయం సాధించిన సందర్భంగా జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసులు, మాజీ జిల్లా అధ్యక్షులు పివి శివారెడ్డిలతో కలిసి గిద్దలూరు పట్టణంలో బిజేపి నాయకులు టపాసులు పేల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా బిజేపి అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసులు నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే రోజులలో ఆంధ్రప్రదేశ్‌లో బిజేపి బలమైన పార్టీగా రూపొందడానికి ప్రతి నాయకుడు కృషిచేయాలని కోరారు. గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జేవి నారాయణ, జిల్లా బిజేపి ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యవర్గ సభ్యులు పిడతల రమేష్ రెడ్డి, జిల్లా ఎస్సిమోర్చ ప్రధాన కార్యదర్శి మట్టెమల్ల పుల్లయ్య, జిల్లా కార్యదర్శి రాజశేఖర్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలి షఫి, యువ నాయకులు కె కృష్ణ, జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి బాదుల్లా, ఓబిసి నాయకులు కొప్పుల నరసింహులు, సీనియర్ నాయకులు కె చంద్రమోహన్, కాసులు, బాదం మనోహర్, పళ్ళెం శ్రీనివాసులు, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వరరావు, పట్టణ బిజేవైఎం అధ్యక్షులు ఎ సాయి చరణ్, బిజేవైఎసం ఉపాధ్యక్షులు సంతోష్, రూరల్ మండల అధ్యక్షులు కె తిరుపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు దప్పిలివినోద్, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర కరాటే చాంపియన్‌షిప్‌కు

## ఎంపికైన స్ప్రింగ్ బోర్డు పాఠశాల విద్యార్థులు



**గిద్దలూరు రూరల్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
విజయవాడలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో ఈనెల 9వ తేదీన జరగనున్న రాష్ట్ర కరాటే చాంపియన్‌షిప్ - 2025 పోటీలకు గిద్దలూరు పట్టణంలోని స్ప్రింగ్ బోర్డు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ మణిచైతన్య, కరాటే మాస్టర్ సయ్యద్ షాషావలిలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో చదువుతున్న బి నేహ, బి రాహుల్ తేజ్ మరియు జహీయ అంజుమ్‌లు పోటీలకు ఎంపికైనట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారి కరాటే మాస్టర్ షాషావలి మాట్లాడుతూ అండర్ 14 కటా మరియు కుమితే కరాటే పోటీలలో ఈ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ జేవి నారాయణ, డైరెక్టర్ మణిచైతన్య, ప్రిన్సిపాల్ శ్వేతా ప్రియదర్శిని, కారాటే పోటీలకు ఎంపికైన విద్యార్థులకు, మాస్టర్‌కు అభినందనలు తెలిపారు. అలాగే విజయవాడలో జరుగబోయే రాష్ట్రస్థాయి కరాటే టోర్నమెంట్‌లో అద్భుత ప్రదర్శన కనబరచి గిద్దలూరుకు మంచిపేరు తీసుకురావాలని తెలిపారు.

## కంభంలో అతిగా మద్యం సేవించి యువకుడు మృతి



**కంభం రూరల్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
కంభంలో అతిగా మద్యం సేవించి యువకుడు మృతిచెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. కంభం పట్టణంలోని ఓ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో పనిచేస్తున్న సునీల్ అనే యువకుడు ఇటీవల మద్యం వ్యసనాన్ని మానుకునేందుకు ఓ నాటువైద్యుడిని సంప్రదించి నాటు వైద్యుడు ఇచ్చిన పసరును మద్యంలో కలుపుకుని సేవించాడు. అనంతరం సునీల్ అనారోగ్యానికి గురైన మృతిచెందాడు. సునీల్ రాచర్ల మండలం అనుములపల్లె గ్రామానికి చెందిన వ్యక్తికాగా కొద్ది రోజుల నుండి కంభం పట్టణంలోని ఓ పాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో పనిచేస్తున్నాడు. జరిగిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

## వైఎస్సార్సీపి జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీగా గొలమారి బాలకోటిరెడ్డి



**త్రిపురాంతకం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా వైఎస్సార్సీపి జిల్లా అధ్యక్ష పదవి తర్వాత మిగిలిన పదవులను నియోజకవర్గాల వారీగా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అందులో భాగంగా త్రిపురాంతకం మండలంలోని వెల్లంపల్లి గ్రామానికి చెందిన గొలమారి కోటిరెడ్డి గతంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కొనసాగారు. ఆ తరువాత వైసిపి ఆవిర్భావం నుండి పార్టీలో చేరి క్రియాశీలకంగా కొనసాగుతున్నారు. ఈ తరుణంలో జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా ఎంపిక చేసినందుకు తనకు పదవి కట్టబెట్టిన ఎర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## సిలీండర్ లీకై నలుగురికి గాయాలు









**రాచర్ల, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
గ్యాస్ లీక్ అవడంతో నలుగురికి గాయాలైన సంఘటన మండలంలోని పలుగుంటి గ్రామంలో శనివారం ఉదయం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన సుద్దమల్ల రాము ఇంటిలో అతని భార్య వంట చేసేందుకు గ్యాస్ వెలిగించగా ప్రమాదవశాత్తు గ్యాస్ లీకై మంటలు వ్యాపించాయి. దీంతో ఆమెకు గాయాలు కాగా ఆమెను రక్షించేందుకు దగ్గరకు వెళ్ళిన రాముకు, రాము పిల్లలకు కూడా మంటలు తాకిడి తగిలింది. దీంతో కుటుంబ సభ్యులు నలుగురు గాయాలకు గురికావడం జరిగింది. స్థానికులు 108కు సమాచారమందించగా వారు వచ్చి గాపడిన వారికి ప్రదమ చికిత్స నిర్వహించి గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ సంఘటనపై సమాచారం అందుకున్న రాచర్ల ఎస్సై పి కోటేశ్వరరావు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను స్థానికులను అడిగి తెలుసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా అంకాలమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకలు



**సంతనూతలపాడు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
సంతనూతలపాడులోని అంకాలమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకలను శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. అంకాలమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. అర్చకులు ఉప్పుటూరి రామయ్య ఆధ్వర్యంలో అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ నల్లగట్ల శ్రీనివాసరావు, సంతనూతలపాడు టీడీపీ అధ్యక్షులు బొడ్డు శంకర్‌బాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, టీడీపీ, గ్రామ నాయకులు చిట్టెంశెట్టి శ్రీనివాసరావు, సీహెచ్ వెంకట సుబ్బయ్య, పి.నారాయణస్వామి చౌదరి, దుంపా సుబ్బారెడ్డి, ఎం.బ్రహ్మయ్య, వి.అంకంశెట్టి, ఎస్.ఉమా, బొడ్డు వెంకటరావు, పి.భాస్కరరావు, ఎం.రాఘవ, మాజీ సర్పంచ్‌చెరువు సంఘం ప్రెసిడెంట్ మన్నం రంగనాయకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ రంగనాయక స్వామివారి కళ్యాణం



**రాచర్ల, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
మండలంలోని జెపిచెరువు అటవీ ప్రాంతంలో వెలసియున్న శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి దేవస్థానంలో శ్రీ స్వామివారి కళ్యాణ మహోత్సవం శనివారం వైభవంగా జరిగింది. ఆలయ పూజారులు వేదమంత్రాల నడుమ స్వామివారి కళ్యాణ క్రతవును జరిపించారు. కళ్యాణ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని వీక్షించారు. రెండవ శనివారం కళ్యాణ కార్యక్రమం సందర్భంగా భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. స్వామివారి దర్శణానికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి బద్దెపూరి రమేష్ ప్రత్యేక వసతులు కల్పించారు. ఆలయ సిబ్బంది రాజేశ్వరరావు, రాంబాబు, లక్ష్మయ్య, తదితరులు భక్తులకు అందుబాటులో ఉండి అవసరమైన సహకారం అందించారు. ప్రత్యేక పూజల సందర్భంగా ఆలయంలోని శ్రీ కృష్ణదేవరాయ కాపు బలిజ సత్రంలో సత్ర నిర్వాహకులు కన్నసాని గోపాలరావు, తోట చంద్రయ్యలు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## మూడుముక్కలాటలో త్రిపురాంతకం మండల వైసీపి

**త్రిపురాంతకం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
యర్రగొండపాలెం నియోజకవర్గంలోని త్రిపురాంతకం మండలంలో వైసిపి పార్టీకి గత ఐదేళ్ళు గ్రామ పంచాయితీ ఎన్నికల్లో మండల ప్రాదేశిక, మండలంలోని విద్యాకమిటీ ఎన్నికల్లో అన్ని పదవులు ఏకగ్రీవం చేసి పాలన కొనసాగించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూడా ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని త్రిపురాంతకం మండలం వైసిపికే ఓటర్లు మద్దతు ఇచ్చారు. ప్రధానంగా త్రిపురాంతకం మండలంలోని 24గ్రామ పంచాయితీలోని 18 ఎంపిటిసి స్థానాలను కైవసం చేసుకుని నాటి ఎర్రగొండపాలెం నియోజకవర్గం నుండి గెలుపొందిన డాక్టర్ ఆదిమూలపు సురేష్ మంత్రి స్థానాన్ని పొంది త్రిపురాంతకం మండలంలోని నాయకులతో మంచి సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకున్నారు. అందులో వైసిపి అభ్యర్థి కోట్ల సుబ్బారెడ్డి మండల పరిషత్ అధ్యక్ష పదవికి రెండున్నర సంవత్సరాలు వరకే పార్టీ నాయకులతో మాట్లాడుతకుని పదవి అలంకరించి ఆ తరువాత ఒప్పందం ప్రకారం రాజీనామా చేశారు. ఆ తరువాత మండల పరిషత్ ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఆళ్ల సుబ్బమ్మ మాజీ మండల పరిషత్ అధ్యక్షులు ఆళ్ళ ఆంజనేయరెడ్డి సతీమణి, రెండవ మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు గొట్టిముక్కుల రిబ్కా కూడా మండల ఉపాధ్యక్షురరాలుగా ఎంపికయ్యారు. ఒడలంలో వైసిపి పార్టీలో ఆధిపత్యం కొంతమేరా విభేదాలు చోటుచేసుకున్నాయి. దీంతో కోట్ల సుబ్బారెడ్డి రాజీనామా అనంతరం ఆళ్ల సుబ్బమ్మ పదవి చేపట్టాల్సి ఉండాల్సింది. కాగా పార్టీలో విభేదాల వలన ఉపాధ్యక్షురాలైన గొట్టుముక్కల రిబ్కాను మండల పరిషత్ అధ్యక్షురాలుగా కొనసాగించే విధంగా ప్రభుత్వం అనుమతించింది. మండల వైసిపి పార్టీలో రెండు వర్గాలుగా చీలిపోయిన వారు ఆంజనేయరెడ్డికి ప్రత్యామ్నాయంగా మరొకరిని ఎంపిక చేసేందుకు ఎంపిటిసిలను ఆంజనేయరెడ్డి కొంతమందిని ప్రత్యర్థి వర్గం కొంతమందిని కూడగట్టుకుని క్యాంపులు నిర్వహించారు. ప్రభుత్వం నుండి మండల పరిషత్‌లో ఎంపిటిసి సభ్యుల సంఖ్య ఎవరికి ఎక్కువ మందికి మద్దతు ఇస్తారో దాన్నిబట్టి మండల పరిషత్ అధ్యక్షుడు పదవి కట్టబెటాల్సి ఉంది. అప్పటిదాక రిబ్కా అమ్మ కొనసాగుతారు. ఈలోగా ఆంజనేయరెడ్డికి ప్రత్యర్థి వర్గం బలం పొందుకునేందుకు అధికార పార్టీ నాయకుల అండదండలతో అధికారం పొందేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని విశ్వసనీయుల సమాచారం దీంతో 2019 నుండి 2024 సార్వత్రిక ఎన్నికల వరకు ఎదురు లేకఉండా గ్రామాల్లో పట్టు సాధించిన వైసిపి పార్టీ నేడు మూడుముక్కలాట లాగా అధికార పార్టీ అండదండలు అందుకొని అధికారం పొందేందుకు ప్రయత్నాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ విషయంలో అధికార పార్టీ ఆడించే బొమ్మలాటలో అధికారుల పనితీరు, ఉద్యోగ బాధ్యత ఏవిధంగా ఉంటుందో వేచి చూడాల్సిందే మరి అన్నింటికీ కాలమే సమాధానం చూపుతుంది. ఈ తంతు ఒక ఎత్తు అయితే ఇన్నాళ్ళు పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన కార్యకర్తల పరిస్థితి అగమ్యగోచరంగా మారి స్వీయ రక్షణలో కాలం గడిపే పరిస్థితిలో ఉండటం గమనార్హం.


## రహదారిపై ప్రవహిస్తున్న కలుషిత మురికి నీరుపై

### టీడీపి ఆధ్వర్యంలో నిరసన



**సంతనూతలపాడు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
సంతనూతలపాడు బస్టాండ్ సెంటర్లో వంతెన దెబ్బతిని కలుషిత మురికి నీరు రహదారిపై ప్రవహించడం పట్ల సంతనూతలపాడు టీడీపీ ఆధ్వర్యంలో శనివారం నాడు టీడీపీ నేతలు నిరసన వ్యక్తం చేశారు. సంతనూతలపాడు లోని బస్టాండ్ సెంటర్ వద్ద గల కూరగాయాల మార్కెట్ ముందు వైపున్న ఉన్న వెంతెన దెబ్బతిని అందుగల మురికి నీరు, రహదారిపై వ్యాపించి ప్రజలు అంటు వ్యాధులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై సంతనూతలపాడు మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, సంతనూతలపాడు టీడీపీ అధ్యక్షులు బొడ్డు శంకర్‌బాబు, బాపట్ల పార్లమెంటు దేశం పార్టీ టీఎన్‌టీయుసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి పావులూరి నారాయణస్వామి చౌదరి, టీడీపీ నేతలు చిట్టెంశెట్టి శ్రీనివాసరావు, బొడ్డు వెంకటరావు, కొప్పోలు శ్రీనివాసరావు తదితరులు దీనిపై నిరసన వ్యక్తం చేశారు.గ త చాలా కాలం నుండి ఈ ప్రాంతంలో ఈ దుస్థితి ఏర్పడినట్లు దీనిపై అధికారులు, పంచాయతీ వారు నేటి వరకు చర్యలు తీసుకోకపోవడం పట్ల టీడీపీ నేతలు ఈ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేశారు. దెబ్బతిన్న వంతెనకు మరమ్మత్తులు నిర్వహించి కాలువలలో మురికిని తొగించి నీటిని రహదారిపై వ్యాపించకుండా దిగువకు మళ్లించి వ్యాధుల నుండి ప్రజలను విముక్తి కలిగించాలని వారు కోరారు. బస్టాండ్ ప్రాంతం దీని వల్ల కలుషిత మురికి నీరు వ్యాపించి ప్రజలు, ప్రయాణికులు, అంటు వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారని వారు ఈ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేశారు. ఇకనైనా సంబంధిత అధికారులు, పంచాయతీ వారు, తక్షణమే జోక్యం చేసుకొని దీనికి మరమ్మత్తులు నిర్వహించి వ్యాధుల పట్ల ప్రజలను, ప్రయాణికులను విముక్తి కలిగించాల్సిందిగా టీడీపీ నేతలు కోరారు.

## స్పీడ్ బ్రేకర్ లేక తరచూ ప్రమాదాలు







**సంతనూతలపాడు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
సంతనూతలపాడు పెద్ద బజార్ సీతారాముల వారి ఆలయం జంక్షన్ రోడ్డు నందు నాలుగు వైపులా రహదారిలో స్పీడ్ బ్రేకర్ లేనందువలన తరచూ వాహనదారులు ప్రమాదాలకు లోనవుతున్నారు. మరొక పక్క నాలుగు వైపులా జంక్షన్ రోడ్డు లు ఒకరినొకరు కనపడకుండా ప్రమాదాలకు గురవుతున్నారు. అదే విధంగా స్టేట్ బ్యాంకు, మద్దులూరు రోడ్డు బస్టాండ్ సెంటర్ వద్ద కూడా స్పీడ్ బ్రేకర్స్ లేనందువల్ల వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ రహదారి జంక్షన్‌లు వద్ద స్పీడ్ బ్రేకర్స్‌ను వేసి ప్రమాదాలు నుండి వాహనదారులను విముక్తి కలిగించాల్సిందిగా పలువురు కోరుతున్నారు.

## ఢిల్లీలో బీజేపీ గెలుపు పట్ల సంతనూతలపాడులో సంబరాలు



**సంతనూతలపాడు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
ఢిల్లీలో బీజేపీ ఘన విజయం పట్ల సంతనూతలపాడులో మండల బీజేపీ అధ్యక్షులు బాలినేని కళ్యాణ్‌రెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చి స్వీట్స్ పంపిణీ చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ, నాయకత్వంలో ఢిల్లీలో బీజేపీ ఘన విజయం సాధించడం పట్ల సంతనూతలపాడు మండల బీజేపీ అధ్యక్షులు బాలినేని కళ్యాణ్‌రెడ్డి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. దేశంలో ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో అన్ని రంగాలు అభివృద్ధి చెందుతున్నట్లు కళ్యాణ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ కౌన్సిలర్ సంకే సుబ్బారావు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మందాడి సుబ్బారావు, సంతనూతలపాడు మండల బీజేపీ మాజీ ఉపాధ్యక్షులు తెల్లమేకల శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు బాలినేని చెంచిరెడ్డి, మన్నం రామారావు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలందరికి ఆల్బెండజోల్ మాత్రలు మింగించాలి

**ఒంగోలు, ప్రభాతవార్త**

ప్రకాశం జిల్లా వ్యాప్తంగా ఈ నెల 10న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల దినోత్సవంపై డాక్టర్ టి.వెంకటేశ్వర్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి అధ్యక్షతన శనివారం డీఎంహెచ్ఓ కార్యాలయంలో ముఖ్య అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ టి.వెంకటేశ్వర్లు జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి 1నుండి 19ఏళ్లలోపు పిల్లలందరికి ఆల్బెండజోల్ మాత్రలు మింగించాలని తెలిపారు. ఏడాది నుంచి రెండేళ్లలోపు పిల్లలు అరమాత్ర నీళ్లలో కరిగించి మింగించాలని చెప్పారు. ఒక రోజు ముందే ఎంపీడీఓ ఆధ్వర్యంలో స్కూల్ టీచర్లకు పంపిణీ చేయాలని వెల్లడించారు. నులిపురుగులు పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు హాని కలిగిస్తాయి. రక్తహీనత కలిగిస్తాయి వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా నులిపురుగులను నివారించవచ్చు నులిపురుగుల వల్ల పిల్లల హాజరు తగ్గుతుంది. నులిపురుగుల నివారణకు సకాలంలో సరైన డీవార్మింగ్ అవసరం. దేశవ్యాప్తంగా నులిపురుగుల నివారణ దినోత్సవం చేపట్టింది. అంగన్వాడీ కేంద్రాలు ప్రభుత్వ, ప్రైవేటు బడులు కాలేజీల్లో వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. చేతులు శుభ్రంగా కడిగిన తరువాత మందులు మింగించవలెను తర్వాత కూడా రెండు గంటల పాటు ఆశా కార్యకర్తలు, ఆరోగ్యకార్యకర్తలు, స్కూల్ టీచర్లు పిల్లలను గమనిస్తూ ఉండాలని చెప్పారు. స్కూల్ పిల్లల డైరీలో ముందుగానే రాసి నులిపురుగుల నివారణ కార్యక్రమం గురించి తల్లిదండ్రులకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల స్వస్థ కార్యక్రమం ప్రోగ్రాం అధికారి డాక్టర్ భగీరథదేవి పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు



**కనిగిరి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

కనిగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం 56వ వార్షికోత్సవ వేడుకలు, ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు సమావేశం కళాశాల ప్రిన్సిపాల్ పి.రమణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమణారెడ్డి తన సొంత నిధులతో రూ.2లక్షల వ్యయంతో నిర్మించిన కళా ప్రాంగణాన్ని ప్రారంభించడం విశేషం. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా పామూరు జేజేసీ ప్రిన్సిపాల్ కే.రాజశేఖర్, పొన్నలూరు జేజేసీ ప్రిన్సిపాల్ జి.రాజేంద్రబాబు, పీసీపల్లి ఎంఈఓలు జి.సంజీవి, నారాయణరెడ్డి, రామిరెడ్డి, జేవీపీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ గయాజ్ భాషా, బాలు శ్రీనివాస్‌రెడ్డి, టంగుటూరి గోవిందరావు, కళాశాల సీనియర్ అధ్యాపకులు ఎస్‌కే కాశింపీరా, సీహెచ్ చెన్నకేశవులు, కే.సురేష్ పాల్గొని తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. కళాశాలలో గత సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన అభినాష్ రాజు, ప్రతి తరగతి నుండి టాప్ స్కోర్ చేసిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరిగింది. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలు వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను ఉత్సాహపరిచాయి.

# క్విస్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం..



**ఒంగోలు,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త**

క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం ఉత్సాహంగా సాగింది. క్విస్ కాలేజీ మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు పాస్ ఔట్ అయిన పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరై తమ స్నేహితులతో కలిసి గడిపారు. తమ విద్యాబుద్ధులు నేర్పుకున్న కాలేజీకి తిరిగి రావడం చాలా ఆనందంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి తమను ఆహ్వానించిన విద్యా సంస్థల అధినేత డాక్టర్ సూర్య కల్యాణ్ చక్రవర్తి గారు, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ శ్రీ గాయత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాలేజీలో చాలా సమూలమైన మార్పులు జరుగుతున్నాయని అవన్నీ చూసి చాలా ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఇక క్విస్ కాలేజీలోనే చదువుకుని, ఇక్కడే ఉన్నత స్థానాల్లో ఉన్న కొంతమంది పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. క్విస్ కాలేజీ పూర్వ విద్యార్థి, ప్రస్తుతం ఈసీఈ హెచ్ ఓడీ హిమబిందు మాట్లాడుతూ తనకు క్విస్ కుటుంబం లాంటిదని వెల్లడించారు. సీఎస్ ఈ హెచ్ ఓడీ బుజ్జిబాబు మాట్లాడుతూ క్విస్ కాలేజీ తనకు చాలా విషయాల్లో అనుభవం అయ్యేలా చేసిందని తెలియజేశారు. మాదాల శ్రీనివాస్, ఆర్ కోటేశ్వరరావు, శిరీష తదితరులు తమ అనుభవాలను పంచుకున్నారు. అనంతరం వారికి కాలేజీ యాజమాన్యం గుర్తుగా జ్ఞాపికలు అందజేసింది. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ వై. హనుమంతరావు, క్విస్ కళాశాల డీన్ ఫర్ అకడమిక్స్ డాక్టర్ చల్లారావు, ప్లేస్ మెంట్ సెల్ కో ఆర్డినేటర్ డాక్టర్ జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన సినీ సంగీత విభావరి



**ఒంగోలు కల్చరల్ ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**


జిల్లా రంగభూమి కళాకారుల సంఘం ఒంగోలు వారి ఆధ్వర్యంలో శనివారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఎన్టీఆర్ కళాక్షేత్రంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. మయూరి ఆర్కెస్ట్రా మరియు ఈవెంట్స్ ఒంగోలు వారి ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి ప్రేక్షకులను విశేషంగా అలరించింది.కి బోర్డు ఆర్టిస్ట్ ఇర్మియ ఆధ్వర్యంలో జరిగిన ఈ సినీ సంగీత విభావరి లో గాయని గాయకులుగా రాజేష్, శైలజ ,యశోద, హరిబాబు, సాగర్, అశోక్, ఉషారాణి, రాఘవయ్య తదితరులు ఆలపించినటువంటి గీతాలు శ్రోతలను మంత్రముగ్ధులను చేశాయి. ఆనవాయితీగా చేస్తున్నటువంటి కార్యక్రమం ఈ నెలలో మరణించినటువంటి రంగస్థలం ప్రముఖులు ఘంటసాల వెంకటేశ్వరరావు, ఈలపాట రఘురామయ్య, షణ్ముఖి ఆంజనేయరాజు, షేక్ నాజర్ వర్ధంతులు, జిల్లా అవతరణ దినోత్సవం గురించి చిట్టా వెంకట శివప్రసాద్, కనుమల రాఘవులు, ధేనువకొండ సుబ్బయ్య తదితరులు మాట్లాడారు .ఈ కార్యక్రమ నిర్వహకులుగా జిల్లా రంగభూమి కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి అంగలకుర్తి ప్రసాద్, సభ్యులు నరేంద్ర , రంగారావు తదితరులు వ్యవహరించారు.

# పద్మశ్రీ ఘంటసాల స్వరాంజలి



**ఒంగోలు కల్చరల్ ఫిబ్రవరి 8 ,ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ రాష్ట్ర సృజనాత్మక సాంస్కృతిక సమితి సౌజన్యంతో, పద్మశ్రీ ఘంటసాల స్వరాంజలి వారి ఆధ్వర్యంలో ఘంటసాల వర్ధంతి సందర్భంగా ఈనెల పదకొండు మంగళవారం ఉదయం తొమ్మిది గంటల నుండి రాత్రి తొమ్మిది గంటల వరకు ప్రకాశం జిల్లా సంగీత నాట్య కళా వైభవం కార్యక్రమం స్థానిఎన్.టి. ఆర్ కళాక్షేత్రం ఒంగోలులో నిర్విరామంగా జరుగుతుంది. పద్మశ్రీ ఘంటసాల ,ఎస్పిబాసుబ్రమణ్యంపాడిన పాటలతో ఈ కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను పద్మశ్రీ ఘంటసాల స్వరాంజలి గౌరవాధ్యక్షులు మండవ మురళీకృష్ణ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. కరపత్ర ఆవిష్కరణలో డాక్టర్ చల్లా నాగేశ్వరమ్మ చాందిని వెంకటలక్ష్మీ ్మ మనోహర్ చందు మొదలగువారు పాల్గొన్నారు. ఏడు గంటలకు ముఖ్య అతిథులతో సభా కార్యక్రమం ప్రారంభమవుతుంది ఘంటసాల బాసుబ్రమణ్యం అభిమానులు మరియు 40 మంది గాయని గాయకులు, 15 మంది నృత్య కళాకారులు పాల్గొంటున్నారు. అభిమానులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నిర్వాహకు తెలిపారు.



ఒంగోలుకు చెందిన డా. దామచర్ల శ్రీమన్నారాయణ డా. హిమ బిందు దంపతుల కుమారుడు దామచర్ల ఆంజనేయ అఖిలేష్ పంచల వేడుకలకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన పారిశ్రామిక వేత్త శిద్దా సుధీర్ కుమార్ గారు.

# మిర్చి రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలి

- మిర్చి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి
- ఎమ్మెల్యే వైసీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి
- జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ





**ముండ్లమూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

ముండ్లమూరు మండలంలో రైతులు పండించిన మిర్చి పంటకు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని దర్శి ఎమ్మెల్యే వైసీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మలు అన్నారు. శనివారం మండలంలోని ఉమామహేశ్వరపురం గ్రామం లోని రైతులు పండించిన మిర్చి పంటలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో మిర్చి క్వింటా రూ.23000 ధర ఉందని ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో మిర్చి ధర రూ.12000 గా ఉందని రైతులు వారి దృష్టికి తీసుకు వచ్చారు. గత సంవత్సరం ఎకరాకు 35 నుండి 42 వరకు దిగుబడి వచ్చిందని, ఈ ఏడాది తెగుళ్ళతో మిర్చి పంట ఎకరాకు 20 క్వింటాలు మాత్రమే దిగుబడి వచ్చిందని, ఎకరానికి పెట్టుబడి లక్ష వరకు అయిందని ప్రస్తుతం 11 తాలూకాయులు పది క్వింటాళ్లు మించి కాయలు దిగుబడి వచ్చాయని దీంతో పెట్టిన పెట్టుబడి రాక రైతులు అప్పులు ఊబిలో కూరుకుపోతున్నారని వారి దృష్టికి తీసుకువచ్చారు. వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో మిర్చి పంటకు మంచి ధరలు కల్పించడం పాటు రైతు భరోసా ద్వారా నగదు అందజేశామని తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో విఫలమైందని ఆయన అన్నారు. రైతు భరోసా కింద నగదు వేస్తామని చెప్పారే కానిఆచరణలో శూన్యమన్నారు. ప్రభుత్వం కళ్ళు తెరిచి ఎకరాకు నష్టపరిహారం కింద రూ.20వేలు అందజేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**కార్యకర్తలను పరామర్శించిన బూచేపల్లి :**

మండలంలోని మారెళ్ళ గ్రామంలో గుండెపోటుతో మరణించిన బొగ్గరపు కోటేశ్వరరావు కుటుంబ సభ్యులను, అదే విధంగా ఉమామహేశ్వరపురంలోని సాధు కోటిరెడ్డి కుటుంబాన్ని, ఎస్సీ కాలనీలోని ఎలుగందల దెబ్బయ్య కుటుంబాన్ని వరగాని సీతమ్మ కుటుంబాన్ని, చొప్పరపు గోవిందు మీనిగా వెంకటేశ్వర్లు కుటుంబాలను ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మలు పరామర్శించి వారి కుటుంబాలకు అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సూదిదేవర అంజయ్య, సంకర బ్రహ్మానందరెడ్డి, టి.రత్నారాజు, బంక నాగిరెడ్డి,గోంధిఅప్పిరెడ్డి,సోమేపల్లి సుబ్బయ్య,చింతలరెడ్డి వేములశ్రీనివాసరావు, వంగల శ్రీనివాసులు రెడ్డి, ఇరుగుల కొండారెడ్డి, అబ్బాని అంజిరెడ్డి, గోపనబోయిన శ్రీనివాసరావు, బిజ్జం కృష్ణారెడ్డి, పుచ్చ రవీంద్రరెడ్డి, వరుణ్, వాకా రామిరెడ్డి, అన్నపురెడ్డి ఆదినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఉగ్రన్న పుట్టిన రోజున పాఠశాలకు వాటర్ ఫ్రిజ్ అందజేసిన ఆకుపాటి



**పామూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కుఉగ్ర నరసింహారెడ్డి పుట్టినరోజు సందర్భంగా పామూరు పట్టణంలోని అంకాలమ్మ వీధిలో గల మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలకు విద్యార్థుల సౌకర్యార్థం మంచి నీటి ఫ్రిజ్‌ని ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు స్థానిక ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చెన్నంశెట్టి పద్మ, విద్యా కమిటీ చైర్మన్, టీడీపీ నాయకులు నీరుకట్టు రసూల్ పాఠశాల సిబ్బందితో కలిసి ఆకుపాటి వెంకటేష్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చెన్నంశెట్టి పద్మ, విద్యా కమిటీ చైర్మన్, టీడీపీ నాయకులు నీరుకట్టు రసూల్, ఇండ్ల నరసింహారావు, జైపాల్‌రెడ్డి,గాడి మాలకొండయ్య,పుప్పాలరామ్మూర్తి, పాతపాటి బ్రహ్మానాయుడు, షేక్ చాంద్‌భాషా, లక్కనబోయిన ఏడుకొండలు, గంజికుంట సుబ్రహ్మణ్యం, సిద్ధవటం ఆదినారాయణరెడ్డి, కటకం భాను, రాగి ఏడుకొండలు, జి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటులో జేసీ జోక్యం తగదు

- వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారు
- తెలుగుదేశం పార్టీ నాయకులే విగ్రహా నిర్మాణాన్ని అడ్డుకుంటున్నారు
- అధిష్టానం దృష్టికి జేసీ వ్యవహారం - డాక్టర్ పాలేటి



**చీరాల టౌన్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

చీరాల నియోజకవర్గంలో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహ నిర్మాణ విషయంలో బాపట్ల జాయింట్ కలెక్టర్ కలుగజేసుకోవడం కరెక్ట్ కాదు అని చీరాల మున్సిపల్ కౌన్సిల్ సభ ఉండగా ఆయన ఏకపక్షంగా వ్యవహరించడం స్థలాన్ని కేటాయించి ఇక్కడ నిర్మించుకోవచ్చు అని చెప్పడం ఆయనకి సబబు కాదని మాజీ మంత్రి పాలేటి రామారావు అన్నారు. స్థానిక చీరాల పాలేటి రామారావు హాస్పిటల్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నేను కోరగా కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. దానికి అనుగుణంగానే చీరాల నియోజకవర్గంలో ప్రధాన సెంటర్ అయినా గడియారస్తంభం వద్ద నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు అక్కడ కొబ్బరికాయ కొట్టి చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమం నిర్వహిస్తే ఆ కార్యక్రమాన్ని టీడీపీ నాయకులే అడ్డుకునే ప్రయత్నం చేసి కౌన్సిల్ సభ్యుల్లో కొంత మందిని ఉద్దేశపూర్వకంగానే కార్లస్టాండ్ వద్ద ఏర్పాటు చేయాలని వారితో కూడా అర్జీ పెట్టించి ఎన్టీఆర్ విగ్రహాన్ని గడియారస్తంభం వద్ద పెట్టనీయకుండా అడ్డుకుంటున్నారని దీనికి సపోర్టుగా జాయింట్ కలెక్టర్ రాజకీయ నాయకులతో నిన్న సమావేశం ఏర్పాటు చేసి ఇరు అభిప్రాయాలు తీసుకున్నారని, ఈ సందర్భంగా ఆయన విగ్రహ ఏర్పాటుకు ఎటువంటి పర్మిషన్లు కాని అనుమతి ఇచ్చేఅధికారం నాకు లేదని వారు చెప్పారు. అటువంటి అప్పుడు పట్టణంలో కార్లు స్టాండ్ వద్ద విగ్రహాన్ని ఏర్పాటు చేయండి అని లేకపోతే కౌన్సిల్లో పెట్టి ఈ అంశాన్ని రద్దు చేయండి అని ఎలాచెబుతారు ఆయనకి ఎలాంటి అధికారం ఉంది. కేవలం జాయింట్ కలెక్టర్ వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నాడని నా అభిప్రాయంఅన్నారు. అందుకే ఆయన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహ ఏర్పాటు విషయంలో జోక్యం చేసుకొని ప్రజలకు ఆమోదయోగ్యంగా లేని స్థలంలో ప్రజా సేకరణ తీసుకోకుండా విగ్రహాన్ని కార్లస్టాండ్ వద్ద ఏర్పాటు చేసుకోవచ్చని చెప్పటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నానని, ఈ విషయంపై తెలుగుదేశం పార్టీ పెద్దల దృష్టికి జాయింట్ కలెక్టర్ విషయాన్ని తీసుకెళ్తానని పాలేటి రామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రొటోకాల్ పాటించకుండా ప్రజాప్రతినిధులను అగౌరవపరుస్తున్న అధికారులు

- ఎంపీడీఓపై చర్యలు తీసుకోవాలి - వైసీపీ మండల కన్వీనర్ ఘంటా వెంకటరమణారెడ్డి



**పెద్దదోర్నాల, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి ప్రొటోకాల్ నిబంధనలు పాటించకుండా ప్రజా ప్రతినిధులను అధికారులు అగౌరవ పరుస్తున్నారని, ఎమ్మెల్యే ఎంపీ స్థాయి ప్రజా ప్రతినిధులనే ఆహ్వానించకుండా ఇష్టానుసారం గా వ్యవహరిస్తున్నారని శనివారం పెద్దదోర్నాల లో జరిగిన ప్రజా దర్బారే నిదర్శనమని, స్థానిక ఇన్‌ఛార్జ్ ఎంపీడీఓ నాసర్‌రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పెద్దదోర్నాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఘంటా వెంకటరమణారెడ్డి అధికారులను డిమాండ్ చేశారు. శనివారం పెద్దదోర్నాలలో విలేకర్ల సమావేశం నిర్వహించి ఎంపీడీఓ చర్యలను తీవ్రంగా ఖండించారు. ఎంపీడీఓ పంపే సర్క్యులర్‌లో యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి పేరును కూడా పొందుపరచలేదని, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌రెడ్డిను ప్రజా దర్బార్ కు ఆహ్వానించలేదని, ఎమ్మెల్యే కానీ, టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబుతో అర్జీలు స్వీకరించారని, ఇలా నిబంధనలు ఉల్లంఘించి ప్రజలతో ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులను ఆహ్వానించకపోవడం చట్ట విరుద్ధమని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించేది అధికారులు, ప్రజలతో ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు మాత్రమేనని, ప్రజలతో ఎన్నుకోబడిన పార్టీ నాయకులతో ప్రభుత్వ కార్యక్రమాలు నడిపించరాదని, వారికి అర్హత లేదన్నారు. ప్రొటోకాల్ నిబంధనల ప్రకారం ప్రొటోకాల్ అధికారిగా జిల్లా స్థాయిలో కలెక్టర్, డివిజన్ స్థాయిలో ఆర్డీఓ వ్యవహరిస్తారని, అధికారులు ప్రొటోకాల్ నిబంధనలు పాటించకపోతే వీరు చర్యలు తీసుకుంటారన్నారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ప్రొటోకాల్ ప్రకారం మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాజ్యసభ సభ్యులు జడ్పీ చైర్మన్ పేర్లు వరుస క్రమంలో ఉంటాయని, వారితర్వాత జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచ్‌లు, వార్డు సభ్యులు పేర్లు పొందుపరిచి 48 గంటల ముందు సంబంధిత ప్రజాప్రతినిధులకు సమాచారం అందించాలి. అలా చేయకుండా అధికారులు పెద్దదోర్నాల్లో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని , భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూడాలని వారు కోరారు. ఈ సమావేశంలో మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు జోగి వెంకటనారాయణ, ఎంపీపీ భర్త గుమ్మా ఎల్లేష్, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు ఎక్కంటి వెంకటేశ్వరరెడ్డి, షేక్ షరీఫ్, గోల్మారు రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విజయ దుందుభి మ్రోగించిన బిజెపి



**ఒంగోలు,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త**

ఇటీవలి ఢిల్లీ శాసన సభకు జరిగిన ఎన్నికలలో బిజెపి 27 సంవత్సరాలు తర్వాత విజయ దుందుభి మోగించి అఖండ విజయం చేకూర్చిన ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈరోజు ఒంగోలులో చర్చి సెంటర్లో బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ శ్రీ వైసీ యోగ య్యాయాదవ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున విజయోత్సవ సంబరాలు బాణా సంసా పేల్చి చేసుకున్నారు. ఈ సందర్భంగా యోగయ్య యాద వ్ మాట్లాడుతూ 27 సంవత్సరాలు తర్వాత తిరిగి ఢిల్లీలో బిజెపి విజయదుర్గం మోగించిందని గత 11 సంవత్సరాలు కేజ్రీవాల్ ఆప్ ప్రభుత్వముఢిల్లీలో ఎలాంటి అభివృద్ధి లేకుండా దేశ రాజధాని ఎంతో వెనుకబడి పోయిందని. చీమల పు ట్టలో పాము చేరినట్లు అన్నా హజారే ప్రారంభించిన అవినీతి వ్యతిరేక ఉద్యమంలో పాల్గొని ఆ ఉద్యమాన్ని నీరుగార్చి అన్నా హజారే మాటను లెక్కచేయకుండా రాజకీయ పార్టీని స్థాపించి 11 సంవత్సరాలు కేజ్రీవాల్ ముఖ్యమంత్రిగా అనేక అవినీతి ఆరోపణ ఎదుర్కొంటూ కొట్లాది రూపాయల అవినీతి కిపాల్పడి ఈరోజు చిత్తుచిత్తుగా ఓడిపోయారని. కేజ్రీవాల్ అర్బన్ నక్సలైట్ గా తయారై జాతీయ వాదానికి వ్యతిరేకముగా దేశ వ్యతిరేక శక్తులకు ముఖ్యముగా ఖలిస్తాన్ తీవ్రవాదులకు మద్దతు తెలుపుతూ దేశ వ్యతిరేక కార్యక్రమాలు తలపెట్టాడు కనుక నే ఢిల్లీ ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించారని విమర్శించారు. ఇంత విజయానికి కారకులైన ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాకినేని అమరసింహ. రాయపాటి అజయ్ కుమార్. దీ. శివాజీ యాదవ్.బి విజయ రావు .శ్రీ లక్ష్మి .మోజే .సీతారామయ్య. కాటా రాధాకృష్ణమూర్తి. బొద్దు లూరి ఆంజనేయులు .నాగేంద్ర యాదవ్ .దామోదర్.తి అనిల్ .కటారి సుధాకర్ .తిరుమల శెట్టి శ్రీరాములు. కోలా వాసు బాబు డాక్టర్ కొమ్మి నరసింహారావు సంజీవ్ కుమార్ .పి మధు యాదవ్ .కే రవి యాదవ్ గుర్రం రంగనాథ్ గుర్రం సత్యనారాయణ శివ శ్రీనివాసరావు సురేష్ విజయ్ మోడీ బి తిరుమలపెట్లురి ప్రసాదరావు.తదితరులు పాల్గొన్నారు

# ఉత్సాహంగా కొనసాగుతున్న క్విస్ ఫెస్ట్..




**ఒంగోలు,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త**

రెండోరోజూ అదే జోష్ పాల్గొన్న పదివేలకు పైగా విద్యార్థులు అలరించిన సాంస్కతిక కార్యక్రమాలు సందడి చేసిన ప్రముఖ సింగర్ సమీర ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులుక్విస్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో జరుగుతున్న క్విస్ ఫెస్ట్ 2025 ఉత్సాహంగా సాగుతోంది. రెండో రోజు రికార్డు స్థాయిలో విద్యార్థులు హాజరయ్యారు. టెక్నికల్, కల్చరల్స్, స్పోర్ట్స్ లో వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారని క్విస్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి గారు, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ శ్రీ గాయత్రి గారు మీడియాకు తెలియజేశారు. ఏటా ప్రతిష్టాత్మకంగా జరిగే క్విస్ ఫెస్ట్ ఈసారి మరింత ఉత్సాహంగా జరుగుతోందని చెప్పారు. దేశంలోని చాలా రాష్ట్రాల నుంచి విద్యార్థులు వచ్చి ప్రదర్శనలు ఇచ్చారు. అనేకమంది ఆన్ లైన్ ద్వారా కూడా పేపర్ ప్రజంటేషన్ లు చేసినట్లు యాజమాన్యం వెల్లడించింది. ఇక టెక్నికల్ ఎక్స్ పోలో భాగంగా నిర్వహించిన పేపర్ ప్రజంటేషన్, రివైవ్, రీయూజ్, రీసైకిల్ థీమ్ ఎక్స్ పో, టెక్ క్విజ్, టెక్ ఫన్, పోస్టర్ ప్రజంటేషన్, గ్రూప్ డిస్కషన్ తదితర అంశాల్లో 40 కాలేజీల నుంచి దాదాపు 700 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. వారు ప్రదర్శించిన అన్ని అంశాలను స్కృతినీ చేసి బహుమతలు సాధించిన వారికి జ్ఞాపికలు, ప్రశంసపత్రాలు, నగదు బహుమతి ఇచ్చారు. స్పోర్ట్స్ లో పలు కాలేజీలకు చెందిన దాదాపు 1200 మంది అథ్లెట్లు పాల్గొన్నారు. కబడ్డీ, కోకో, వాలీబాల్, బాస్కెట్ బాల్ లో పోటీలు నిర్వమించారు. ఇక సాంస్కృతి కార్యక్రమాలు సైతం ఉత్సాహంగా సాగాయి. క్విస్ స్కూల్ విద్యార్థుల నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. సమాజానికి ఉపయోగపడే, పర్యావరణ పరిరక్షణ, జానపద నృత్యాలు తదితర అంశాలు అందరినీ అలరించాయి. ఇక ఫిబ్రవరి 9న ముగింపు సభ ఫౌండర్స్ డే జరపనున్నారు. ముగింపు కార్యక్రమానికి ఎన్ ఐటీ రాయ్ పూర్ డైరెక్టర్ ఎన్వీ రమణారావు ముఖ్య అతిథి. క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైవి. హనుమంతరావు గారు, ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ కిశోర్ బాబు గారు, క్విస్ కళాశాలలోని వివిధ విభాగాల డైరెక్టర్లు, డీన్ లు, హెచ్ వోడీలు కార్యక్రమాలను పర్యవేక్షి ంచారు.

## కోవిలంపాడులో ఘనంగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర జన్మదిన వేడుకలు



**సీఎస్‌పురం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

కనిగిరి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు శనివారం మండలంలోని కోవిలంపాడులో ఒంగోలు పార్లమెంటు వేడుకలు శనివారం మండలంలోని కోవిలంపాడులో ఒంగోలు పార్లమెంటు తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జబ్‌భాషా, పార్టీ సీనియర్ నాయకులు అమడసాని బాలకేశవరెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన 7 మాసాల్లోనే మండలంలో సుమారు రూ.3.50కోట్లతో సీసీ రోడ్లు నిర్మించి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి దక్కిందన్నారు. భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ నాయబ్‌రసూల్, పాలపర్తి నారాయణరావు, నీటి సంఘం అధ్యక్షుడు డి.మోహన్‌రెడ్డి, షేక్ రుసుం అహమ్మద్ భాషా, ఎస్ఎంసీ చైర్మన్‌లు కాలువ నరసయ్య, సీహెచ్ బాలకాశయ్య, ఖాజావలి, రావుల సూరి, చావా వెంకట సుబ్బయ్య, మోషే కోటయ్య, ప్రేమ రాజు, కాలువ సునీల్, సేలం, షేక్ ఖలీల్, షేక్ హజరత్, టీకానం లక్ష్మీ నారాయణ, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వెలిగండ్లలో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**వెలిగండ్ల, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు శనివారం వెలిగండ్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి అనతి కాలంలోనే మండలానికి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలైన గన్నవరం బ్రిడ్జి నిర్మాణం, సిమెంట్ రోడ్లు, వైద్యశాల అభివృద్ధి గోకులం షెడ్లు, విత్ సబ్ స్టేషన్లు మంజూరు చేయించిన అభివృద్ధి దాత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, మండల రైతు అధ్యక్షుడు మీనిగ కాశయ్య, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, గుంటక జయరామిరెడ్డి, బొబ్బ రమణారెడ్డి, సోమిశెట్టి వెంకట సుబ్బారావు, బైసాని మనోహర్, ఆకుల రాజ్ కుమార్ నాయుడు, కామిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కేలం చెన్నకేశవరెడ్డి, నాసర్, సిద్దు తదితర కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# విద్యార్థినీ, విద్యార్థులు బాగా చదివి రాణించాలి

- ఈఎన్ఆర్ఎస్ ప్రిన్సిపాల్ ఈశ్వర్ సింగ్ భరద్వాజ్



**పెద్దదోర్నాల, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

ప్రభుత్వం కల్పించే పథకాలతో విద్యార్థినీ, విద్యార్థులు క్రమశిక్షణతో ఇష్టపడి చదివి ఎదిగి భవిష్యత్తులో మంచి ప్రయోజకులుగా రాణించాలని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కళాశాల ప్రిన్సిపాల్ ఈశ్వర్‌సింగ్ భరద్వాజ్ అన్నారు. స్థానిక ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో శనివారం ఫేర్వెల్ ఫంక్షన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఈశ్వర్ సింగ్ భరద్వాజ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఆశయ సాధన కోసం విద్యార్థినీ, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు గాలయ్య నాయక్ మాట్లాడుతూ విద్యార్థి దశలో పదో తరగతి, ఇంటర్మీడియట్ కీలకమైనవి, ఈ తరగతులలో ఉత్తీర్ణత సాధించి మంచి మార్కులు తెచ్చుకుంటే భవిష్యత్తులో ఎన్నో ఉద్యోగాలు సంపాదించుకోవచ్చని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ వివేక్ సింగ్, ఎస్టీ ఉద్యోగుల సంఘం నాయకులు భూమిని మంతన్న, రిటైర్డ్ ఉద్యోగ సంఘ నాయకులు గాలయ్య నాయక్, స్కూల్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ నాయక్, సీనియర్ అసిస్టెంట్ బంక జెర్మియా, ఉపాధ్యాయులు ఎన్.చౌదాయి, చందన్ సర్కార్, రామేశ్వర్, రాజు బాబు, ఎల్లంపర్తి, టీడీపీ నాయకులు షేక్ మౌలాలి, తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కళా నృత్య ప్రదర్శనలు చూపరులను ఎంతగానో ఆకర్షించాయి.

9-2Pg5exH.qxd:9-2Pg5exH.qxd 01/01/01 7:17 AM Page 1



# ఇజ్రాయెల్‌కు అమెరికా భారీ బహుమానం!

## 7.4 బిలియన్ డాలర్ల ఆయుధాల విక్రయానికి ఆమోదం

**వాషింగ్టన్, ఫిబ్రవరి 8:** ఇజ్రాయెల్, గాజా యుద్ధం తాజా పరిస్థితిపై చర్చించడానికి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ అయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే టెల్‌అవీవ్‌కు అమెరికా భారీ గిఫ్ట్‌ను ప్రకటించింది. అగ్రరాజ్యం తయారుచేసిన 7.4 బిలియన్ డాలర్ల విలువైన బాంబులు, క్షిపణులను ఇజ్రాయెల్‌కు విక్రయించేందుకు ఆమోదం తెలిపింది. అమెరికా డిఫెన్స్ సెక్యూరిటీ కో ఆపరేషన్ ఏజెన్సీ (డిఎస్‌సిఎ) ఈ విషయాన్ని ఓ ప్రకటనలో పేర్కొంది. 600 మిలియన్ డాలర్ల హెల్‌ఫైర్ క్షిపణులతోపాటు 6.75 బిలియన్ డాలర్ల బాంబులు, మార్గదర్శక కిట్‌లు విక్రయించేందుకు నిర్ణయించినట్లు తెలిపింది. 'ఇజ్రాయెల్ ప్రస్తుత, భవిష్యత్తు బెదరింపులను ఎదుర్కొనేందుకు, దాని మాతృభూమి రక్షణ బలోపేతానికి ఇది ఉపయోగపడుతుంది. సరిహద్దులు, కీలకమైన మౌలిక సదుపాయాల రక్షణకు ఐడిఎఫ్ సామర్థ్యాన్ని ఇది మెరుగుపరుస్తుంది' అని డిఎస్‌సిఎ పేర్కొంది. ప్రస్తుతం నెతన్యాహు అమెరికాలో పర్యటిస్తున్న క్రమంలోనే ఇంత మొత్తంలో ఆయుధాల విక్రయానికి ఆమోదం రావడం గమనార్హం.



ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య కాల్పుల విరమణకు ముందు రఫాలో పౌరుల భద్రత, వారికి మానవీయ సాయంపై అమెరికా ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలోనే ఇజ్రాయెల్‌కు అందాల్సిన కీలక ఆయుధాల షిప్‌మెంట్‌ను అప్పటి అధ్యక్షుడు జో బైడెన్ నిలిపివేశారు. అయితే, తాజాగా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన వెంటనే ట్రంప్ ఆ దేశానికి ఆయుధాలను ఇచ్చేందుకు ఆమోదం తెలపడం గమనార్హం.

2023 అక్టోబరు 7న ఇజ్రాయెల్ హమాస్ మెరుపుదాడి చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 1200 మందికిపైగా ఇజ్రాయెల్ పౌరులు చనిపోగా, 250 మందిని హమాస్ మిలిటెంట్లు బందీలుగా చేసుకున్నారు. దీంతో హమాస్‌పై ఇజ్రాయెల్ భీకరంగా విరుచుకుపడింది. హమాస్ అగ్రనేత ఇస్మాయిల్ హనియా, అక్టోబరు 7 నాటి ఘటనకు సూత్రధారి యహ్యా సిన్వార్‌తోపాటు కీలక నేతలను హతమార్చింది. టెల్‌అవీవ్ దాడుల్లో గాజాలో 46,000 మందికిపైగానే పాలస్తీనీయులు మృతి చెందారు. ఈ నేపథ్యంలో అమెరికా, ఈజిప్టు, ఖతార్ మధ్యవర్తిత్వంతో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది.



# టిక్కెట్లు దక్కని వారు ఫిరాయించి పగ తీర్చుకున్నారు!

## ఆ 8 స్థానాలు బిజెపికి ఎలా దక్కాయంటే..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** దేశరాజధాని ఢిల్లీలో దాదాపు 26 యేళ్ల తర్వాత బిజెపి అధికార పీఠం దక్కించుకుంది. పదేళ్లుగా అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతిపక్షానికి పరిమితమైంది. ఈ ఎన్నికల్లో బిజెపి నాయకత్వం తోపాటు కార్యకర్తలు కూడా చెమటోడ్చి పని చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీలోని విభేదాలు కూడా రచ్చకెక్కి ఓటమికి కారణమయ్యాయి. గతేడాది ఆప్ ఎంపి స్వాతిమలివాల్ చేసిన ఆరోపణలు తీవ్ర సంచలనం రేకెత్తించాయి. అలాగే ఆప్ నుంచి బిజెపిలోకి ఫిరాయించిన 8 మంది ఎమ్మెల్యేలు కూడా బిజెపి విజయానికి కూడా పనిచేశారు. దీంతో ఆ మొత్తం 8 నియోజక వర్గాల్లోనూ బిజెపి అభ్యర్థులే గెలుపొందారు. ఢిల్లీలో పాలం, త్రిలోక్‌పురి, మదిపుర్, కస్తూర్బా నగర్, ఉత్తమ్‌నగర్, బిజ్వాసన్, మెహ్రౌలీ, ఆదర్శ్‌నగర్ అసెంబ్లీ స్థానాలను 2020 ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ గెలుచుకుంది. అయితే తాజా ఎన్నికల్లో ఆప్ పార్టీ అధినాయ కత్వం ఈ 8 నియోజకవర్గాల్లో అభ్యర్థులను మార్చింది. మొత్తం 8మంది సిట్టింగ్ ఎమ్మెల్యే లను పక్కన పెట్టింది. దీంతో ఆ ఎనిమిది మంది ఆప్ పార్టీకి రాజీనామా చేసి చేసి బిజెపిలో చేరిపోయారు. బిజెపి వారిలో ఒక్కరికి కూడా సీటు ఇవ్వలేదు. కానీ, వారి సేవలను వినియోగించుకుంది. దీంతో తాజా ఎన్నికల్లో ఆ 8నియోజక వర్గాల్లోనూ బిజెపి జయకేతనం ఎగురవేసింది. అలా 2020లో ఆప్ పార్టీకి కంచుకోటగా నిలిచిన ఆ 8నియోజకవర్గాలు తాజా ఎన్నికల్లో బిజెపి చెంతకు చేరాయి. తాజా ఎన్నికల్లో న్యూఢిల్లీ సీటు నుంచి పోటీ చేసిన కేజ్రీవాల్ కూడా ఓడిపోయారు. అలాగే డిప్యూటీ సిఎం మనీష్ సిసోసియాతో పాటు పలువురు కీలక నేతలు కూడాఓటమి పాలయ్యారు. పదేళ్ల అధికారంలో కొనసాగిన ఆప్ పార్టీలో అంతర్గత విభేదాలు కూడా బిజెపి ఘన విజయానికి తోడ్పాటునందించాయి.



# 'యమునా' శాపమే ఆప్‌ను ఓడించింది

## బిజెపి ఎంపి మనోజ్‌తివారి విమర్శ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఎన్నికల ఫలితాల్లో బిజెపి దూసుకుపోతోంది. ఆధిక్యాల్లో మ్యాజిక్ ఫిగర్ దాటి జోరు ప్రదర్శిస్తోంది. ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, మాజీ డిప్యూటీ సిఎం మనీష్‌సిసోడియా పరాజయం పాలయ్యారు. వెనుకంజలో ఉన్న ఆప్‌పై కాషాయపార్టీ విమర్శలు గుప్పిస్తోంది. యమునా నది శాపం తగలడంవల్లే వారు ఓడిపోయారంటూ వ్యాఖ్యానించింది. ఢిల్లీలో బిజెపి విజయం ఖరారైంది. త్వరలో రాజధానిలో మా ప్రభుత్వం కొలువుదీరనుంది. కేజ్రీవాల్ ప్రజలకు తీరని ద్రోహం చేశారు. మంచినీటికి బదులుగా మద్యం పంపిణీ చేశారు. యమునా నది శాపం వారికి తగిలింది. కాంట్రాక్టు కార్మికులు, ఉపాధ్యాయులు జీవితాలను అతలాకుతలం చేశారు. బస్సు డ్రైవర్లను తొలగించి వారి పెన్షన్‌ను నిలిపివేశారు. ఆయుష్మాన్ భారత్ ప్రయోజనాలను ప్రజలకు అందనివ్వకుండా అడ్డుపడ్డారు.

బిజెపి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాయక తొలి కేబినెట్ సమావేశంలో ఆరోగ్య పథకాల అమలుపై దృష్టిసారిస్తుంది అని బిజెపి ఎంపి మనోజ్ తివారి పేర్కొన్నారు. మా పార్టీ యమునా నదిని పరిశుభ్రంగా మారు స్తుంది. ప్రజలు ఎప్పుడు కావాలంటే అప్పుడు నదీ తీరాలకు వెళ్లేలా సౌకర్యాలు కల్పిస్తుంది. నీటిలో మునిగేలా శుభ్రపరుస్తాం. ఢిల్లీ సిఎం అభ్యర్థి అంశంపై బిజెపి అతి త్వరలో నిర్ణయం తీసుకుంటుంది. 20 ఏళ్ల పాటు ప్రభుత్వాన్ని నడిపించే సామర్థ్యం ఉన్న వ్యక్తినే నియమించే అవకాశం ఉంటుంది.

ఇక కేజ్రీవాల్ పంజాబ్‌కు పారిపోక తప్పదు అని ఎద్దేవా చేశారు. న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానంలో బిజెపి అభ్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ చేతిలో ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ పరాజయం పాలయ్యారు. జంగ్‌పురలో మనీష్‌సిసోడియా ఓడిపోయారు. ఈ స్థానంలో బిజెపి అభ్యర్థి తర్వీందర్‌సింగ్ గెలి చారు. మరోవైపు, కాషాయ పార్టీ అభ్యర్థి రమేష్ బిధూరిపై స్వల్ప తేడాతో సిఎం అతిశీ విజయం సాధించింది. ముందునుంచి వెనుకంజలో కొనసాగిన అతిశీ చివరి రౌండ్‌లో పుంజుకున్నారు.

# జోబైడెన్‌కు దేశరహస్య సమాచారం తెలుసుకునే అనుమతి రద్దు

## యుఎస్ అధ్యక్షుడు ట్రంప్ కీలక నిర్ణయం

**వాషింగ్టన్, ఫిబ్రవరి 8:** అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ దేశ రహస్య సమాచారం తెలుసుకోవాల్సిన అవసరం లేదని ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆయా అనుమతులను రద్దు చేస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ట్రూత్ సోషల్ వేదికగా ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. 'ప్రస్తుతం జో బైడెన్ రహస్య సమాచారం పొందాల్సిన అవసరం లేదు. అందువల్ల మేము వెంటనే ఆయన భద్రతా అనుమతులను రద్దు చేస్తున్నాం. ఆయన రోజువారీ ఇంటెలిజెన్స్ బ్రీఫింగ్‌లను నిలిపివేస్తున్నాం. 2021లో నాకు ఇంటెలిజెన్స్ కమ్యూనిటీ నుంచి జాతీయ భద్రతా సమాచారం తెలుసుకోవడాన్ని నిలిపివేశారు. దానికి ప్రతిగానే నేను ఈ చర్యలు తీసుకుంటున్నా. అంతేకాక.. ఆయన పేలవమైన జ్ఞాపకశక్తితో బాధ పడుతున్నట్లు తెలుస్తోంది. అందువల్ల దేశానికి సంబంధించిన సున్నితమైన సమాచారం విషయంలో జాగ్రత్తలు వహించాలని నిర్ణయించుకున్నా. నేను ఎల్లప్పుడూ జాతీయ భద్రతను రక్షిస్తా' అని ట్రంప్ రాసుకొచ్చారు. కాగా, ట్రంప్ నిర్ణయంపై బైడెన్ ఎలాంటి ప్రకటన చేయలేదు. అమెరికా సంప్రదాయం ప్రకారం అక్కడి మాజీ అధ్యక్షులకు జాతీయ భద్రతకు సంబంధించిన రహస్య సమాచారం తెలుసుకునే అధికారం ఉంటుంది. 2020 అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్‌పై జోబైడెన్ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయన గెలుపునకు



వ్యతిరేకంగా ట్రంప్ మద్దతుదారులు 2021 జనవరి 6న క్యాపిటల్ భవనంపై దాడి చేశారు. ఈ నేపథ్యంలో ట్రంప్‌నకు అప్పటివరకు ఉన్న ఇంటెలిజెన్స్ బ్రీఫింగ్ అనుమతులను బైడెన్ తొలగించారు. దీనికి ప్రతీకారంగానే ట్రంప్ తాజాగా ఈ నిర్ణయం తీసుకున్నారు.

# విసిగిపోయిన ఢిల్లీ జనం మార్పునకు ఓటేశారు

## కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి ప్రియాంకగాంధీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించింది. ఆప్ భారీ ఓటమిని చవిచూసింది. ఈ పరిణామాలపై కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ప్రియాంకాగాంధీ స్పందించారు. ఢిల్లీ ప్రజలు పదేళ్లుగా ఒకే ప్రభుత్వాన్ని చూసి విసిగిపోయారని, అందుకే మార్పు కోసం ఓటేశారని వ్యాఖ్యానించారు. ప్రజలు మార్పు కోరుకుంటున్న విషయం ఎన్నికలకు ముందు కాంగ్రెస్ సమావేశాల సందర్భంగానే తెలిపోయిందని ఆమె చెప్పారు.

'స్థానిక పరిస్థితులతో ప్రజలు విసిగిపోయారు. వారు మార్పును కోరుకున్నారు. మార్పు కోసమే ఓటేశారని అనుకుంటున్నా. ఈ ఎన్నికల్లో గెలిచిన అందరికీ నా శుభాకాంక్షలు. మిగిలిన వారు మరింతగా శ్రమించాలని ఈ ఎన్నికల ఫలితాలు చెబుతున్నాయి. నేతలు స్థానికంగా అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలపై స్పందించాలి' అని కేరళ పర్యటనలో ఉన్న ప్రియాంకగాంధీ సూచించారు.



కాగా, ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకుగాను బిజెపి 48 స్థానాల్లో గెలిచింది. అధికారపార్టీ కేవలం 22 స్థానాలకు పరిమితమైంది. ఇక కాంగ్రెస్ పార్టీ వరుసగా మూడోసారి కూడా ఒక్క ఎమ్మెల్యే సీటైనా గెలుచుకోలేకపోయింది. ఎన్నికల్లో గెలిచిన బిజెపి న్యూఢిల్లీలో కేజ్రివాల్‌ను ఓడించిన పర్వేష్‌వర్మకు సిఎం పదవి కట్టబెట్టే యోచనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

# ఓడినా బిజెపిపై మా పోరాటం కొనసాగిస్తాం

## కల్కాజీ ఎమ్మెల్యే, మాజీ సిఎం అతిశి మర్లేనాసింగ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కల్కాజీ స్థానంనుంచి బిజెపి ఎంపి రమేష్ బిదూరిపై విజయంసాధించిన సీఎం అతిశి మొర్లేనా తనను గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. తాను గెలిచినప్పటికీ సంబరాలుచేసుకునే తరుణం ఇది కాదని, ఎన్నికల ఫలితాలు తమ పార్టీకి గట్టి ఎదురు దెబ్బలేనని ప్రజల తీర్పును గౌరవిస్తామన్నారు. ఈ ఎన్నికల్లో తాను కల్కాజీనుంచి గెలిచానని కానీ వేడుకలు చేసుకునే సమయం కాదని, నాపై విశ్వాసం ఉంచి గెలిపించిన కల్కాజీ ప్రజలకు ధన్యవాదాలనిఎన్నికల ఫలితాలు ఆప్‌కు గట్టి షాక్ అని ప్రజల తీర్పును తలవంచాల్సిందేనని అతిశి వ్యాఖ్యలుచేసారు. బిజెపిపై మా పోరాటం ఆగదని ప్రతిపక్షంలో ఉన్నా నిరంతరం కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. బిజెపి సీనియర్



నాయకుడు రమేష్ బిదూరిపై ఆమె 3521 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఇదేస్థానంనుంచి కాంగ్రెస్ తరపున అల్కాలాంబ పోటీచేసారు. గతంలో 2020లో జరిగిన ఎన్నికల్లో ఇదే స్థానం నుంచి అతిశిమర్లేనాసింగ్ 52శాతం ఓట్లతో ప్రజల మద్దతును పొందారు.

# మిల్కిపూర్‌లో బిజెపి విజయం

**లక్నో, ఫిబ్రవరి 8:** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యజిల్లా మిల్కిపూర్ ఉప ఎన్నికల్లో బిజెపి ఘనవిజయం సాధించింది. సమాజ్‌వాదీపార్టీ పై జరిగిన పోరులో బిజెపని అభ్యర్థి చంద్రభాన్ పాశ్వాన్ గెలిచారు. ఎస్పీ అభ్యర్థి అజిత్‌ప్రసాద్‌ను 60వేల ఓట్లతేడాతో ఓడించారు. 2027లో జరగనున్న ఉత్యరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు మిల్కిపూర్ అసెంబ్లీ ఉప ఎన్నిక ఫలితాలు కేవలం ట్రైలర్ అని డిప్యూటిసిఎం కేశవ్‌ప్రసాద్ మౌర్య అన్నారు.

ఇది కేవలంట్రైలర్ మొత్తం చిత్రం 2027లో విడుదలవుతుందని సమాజ్ వాదీపార్టీ జీరో అవుతుం దని ఆయన అన్నారు. ప్రతి ష్టాత్మక రామాలయాన్ని నిర్మించిన అయోధ్య జిల్లాలోని ఫైజాబాద్ లోక్‌సభ స్థానంలో సమాజ్‌వాదిపార్టీ అభ్య ర్థి అవధేష్‌ప్రసాద్ బిజెపి అభ్యర్థిపై విజయం సాదించారు. పార్లమెంట్‌కు ఆయన



ఎంపిక కావడంతో ఎస్సీలకు రిజర్వు చేసిన అయోధ్య జిల్లాలోని మిల్కిపూర్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యం అయింది. ఆధిపత్య పాసీ వర్గానికి చెందిన అవధేష్ కుమారుడు అజిత్ ప్రసాద్‌ను ఎస్పీ పోటీకి దించింది. అయితే ఇరు పార్టీల మధ్య జరిగిన ప్రతిష్టాత్మకపోరులో అదేవర్గానికి చెందిన బిజెపి అభ్యర్థి చంద్రభాను పాశ్వాన్ ఘనవిజయం సాధించారు.

# ఇంకా కొట్టుకుంటూనే ఉండండి..

## ఆప్, కాంగ్రెస్‌పార్టీలపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆగ్రహం




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. ఎగ్జిట్‌పోల్స్ అంచనాలకు అనుగుణంగానే ఫలితాల్లో బిజెపి మ్యాజిక్ ఫిగర్‌ను దాటి దూసుకుపతోంది. అధికార ఆమ్ ఆద్మీ, కాంగ్రెస్ పార్టీలు వెనుకంజలో ఉన్నాయి. దీనిపై జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా స్పందిస్తూ ఆప్, కాంగ్రెస్‌లకు చురకలు అంటించారు. ఢిల్లీలో బలం ఉన్న ఆప్‌కు కాంగ్రెస్ సహకరించలేదని, అందువల్లే ఎన్నికల ఫలితాల్లో వెనుకబడిపోతున్నారని మండిపడ్డారు. ఇంకా మీలో మీరే కొట్టుకుంటూ ఉండండి అంటూ వారి తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఢిల్లీ ఎన్నికల విషయంలో ఇండియా కూటమిలో భాగమైన కాంగ్రెస్, ఆప్ పార్టీల మధ్య విభేదాలు తలెత్తాయి. దాంతో ఇరుపార్టీలు వేరువేరుగా పోటీ చేస్తున్నట్లు ప్రకటించాయి. అంతేకాకుండా ఎన్నికల ప్రచారాల సమయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆప్‌పై పలు ఆరోపణలు చేశారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత ఇండియా కూటమికి ప్రాముఖ్యం తగ్గిపోయిందంటూ ఆప్ సహా కూటమి నేతలు అసహనం వ్యక్తం చేశారు. దీనివల్ల ఆగ్రహానికి గురైన ఒమర్‌అబ్దుల్లా కలసికట్టుగా లేకపోతే కూటమికి ముగింపు పలకాలంటూ వ్యాఖ్యానించారు. కేంద్రంలోని ఎన్డీయే సర్కారును గద్దె దించడమే లక్ష్యంగా ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి ఇండియా కూటమిగా ఏర్పడ్డాయి. ఎన్నికల సమయంలో స్థానిక పార్టీలు బలంగా ఉన్న ప్రాంతాల్లో కాంగ్రెస్ పోటీ చేయకుండా వారికే అవకాశం ఇవ్వాలనే ఒప్పందంతో ఏర్పడింది. కాగా ఆప్ అధికారంలో ఉన్న ఢిల్లీలో తమకు ఎక్కువ సీట్లు ఇవ్వాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అయితే అప్పటికే జరిగిన లోక్‌సభ ఎన్నికలు, మహారాష్ట్ర , హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పరాజయాన్ని ఎదుర్కోవడంతో ఆప్ అందుకు అంగీకరించలేదు. దీంతో రెండు కూటమి పార్టీలు ఒంటరి పోరుకు సిద్ధమయ్యాయి.

# 54వేల ఓట్ల మెజార్టీతో ఈరోడ్ డిఎంకె అభ్యర్థి గెలుపు



**ఈరోడ్, ఫిబ్రవరి 8:** తమిళనాడులోని ఈరోడ్ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో అధికార డిఎంకె అభ్యర్థి విసి చందిరకుమార్ భారీ విజయం నమోదుచేసారు. ఈరోడ్ ఈస్ట్ స్థానానికి శనివారం ఉప ఎన్నిక పోలింగ్ జరిగిన సంగతి తెలిసిందే ఎన్టీకే అభ్యర్థి ఎంకె సీతాలక్ష్మిని భారీ ఆధిక్యంతో ఓడించారు.

మాజీ ఎమ్మెల్యే కూడా అయిన చంధిరకుమార్ మొద టిరౌండ్‌నుంచే ఆధిక్యంలో నిలిచారు. నియోజక వర్గంలో డిఎంకె ఆధిపత్యాన్ని చాటిచెప్పింది. కనీసం ఎన్నికల్లో సీతాలక్ష్మి తన ధరావత్తు అయినా దక్కించుకుంటుందా అన్న భావన నియోజకవర్గనేతల్లో కనిపించింది. చంధిరకుమార్‌కు లక్షోట్లకుపైగా రాగా సీతాలక్ష్మి కేవలం 23 వేల ఓట్లతోనే వెనకబడిపోయారు.

ఈ ఉప ఎన్నికలు తమిళనాడులో 2026లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు రిఫరెండమ్ వంటివని డిఎంకె నేతలు హర్షం ప్రకటించారు. ఈరోడ్ తూర్పునుంచి 54వేల ఓట్ల ఆధిక్యంతో తమ అభ్యర్థి గెలవడం డిఎంకెపార్టీకిప్రజల్లో ఉన్న ఆదరణను రుజువుచేస్తుందని డిఎంకె అధినేత సీఎం ఎంకె స్టాలిన్ అన్నారు. మొత్తం 46 మంది అభ్యర్థులు పోటీచేసారు.

వీరిలో 44 మంది స్వతంత్ర అభ్యర్థులే ఉన్నారు. ఎన్‌టికె, డిఎంకె ఎఐఎడిఎంకెతోపాటు ఇతర విపక్ష పార్టీల అభ్యర్థులు కూడా పోటీచేసారు.

ఈరోడ్ ఒకప్పటి ప్రముఖ నేత ఈవీ రామస్వామి పెరియార్ సొంత నియోజకవర్గం కావడం గమనార్హం.

# హ్యాట్రిక్ సున్నాలతో తుడిచిపెట్టుకుపోయిన కాంగ్రెస్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా మూడోసారి కూడా కాంగ్రెస్ ఒక్కస్థానం కూడా సాధించలేకపోయింది. ఒకప్పుడు హ్యాట్రిక్ విజయంతో ఢిల్లీ పీఠాన్ని పాలించిన హస్తంపార్టీ ఇపుడు కనీసం ఒక్కస్థానం కూడా గెలవలేని స్థితిలో నిలిచిపోయింది. ప్రత్యేకరాష్ట్రంగా ఏర్పడిన తర్వాత బిజెపి విజయం సాధించింది. 1998లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మొదటిసారి అధికారంచేపట్టింది. అప్పటినుంచి ప్రతి ఎన్నికల్లోను ఆ పార్టీ విజయం సాధించింది. సీఎంగా షీలాదీక్షిత్ నేతృత్వంలో ఆపార్టీ హస్తినలో తిరుగులేని శక్తిగా మారింది. 2003, 2008 ఎన్నికల్లోనూ గెలిచి హ్యాట్రిక్ విజయాలను నమోదు చేసింది. ఆ సమయంలో కేంద్రంలో యుపిఎ ప్రభుత్వం ఉండటం ఢిల్లీ రాష్ట్ర రాజకీయాల్లో కాంగ్రెస్‌పార్టీ హవా చూపించింది. ఆమ్ ఆద్మీపార్టీ రాకతోనే కాంగ్రెస్‌కు కష్టకాలం ప్రారంభం అయింది. 2013 ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఉన్న ఓటుబ్యాంకు చాలావరకూ ఆప్‌కు వెళ్లిపోయింది. దీనితో ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎనిమిది స్థానాలతోనే సరిపెట్టుకుంది. 2015 ఎన్నికల్లో ఉన్న సీట్లుకూడా కోల్పోయింది. సున్నాకే పరిమితం అయింది. 2015, 2020 ఎన్నికల్లోను కాంగ్రెస్ ఓటర్లు



వేరుగా ఇండియా కూటమి తరపున కాకుండా వేరువేరుగా పోటీ చేసాయి. అయినా కూడా తన ఓటు బ్యాంకును కాపాడు కోలేకపోయింది. దీనికితోడు కాంగ్రెస్‌కు దేశరాజధానిలో బలమైన నాయకుడేలేడు. షీలాదీక్షిత్ తర్వాత ఆపార్టీకి

కాంనరగెస్‌చేతిలో ఒక్కస్థానం కూడా గెలిపించి ఇవ్వ లేదు. ఉన్న ఓటు బ్యాంకు కూడా ఎగిరిపోయింది. ఉత్తరాదిరాష్ట్రాల్లో ఆప్ క్రమేపీ విస్తరించింది. కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా మారిపోయింది. కాంగ్రెస్ ఓటుబ్యాంకును మొత్తం సాధించుకోవడం కనిపించింది. ఢిల్లీ సహా సరిహద్దురాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ మనుగడ కష్టం కాసాగింది. కాంగ్రెస్ వ్యతిరేక ఓటర్లు, బిజెపి తీరు నచ్చనివారంతా ఆప్‌వైపు మళ్లారు. కాంగ్రెస్ ఓటుబ్యాంకు దారుణంగా పడిపోయింది. అందుకే ఈసారి ఎన్నికల్లో వేరు సరైన నాయకుడు లేకుండాపోయాడు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాడం చేయకపోవడం, కేంద్రంలో బిజెపిని ఎదిరించేందుకు ఆప్‌తో చేతులు కలిపిన కాంగ్రెస్ రాష్ట్రంలో ఆపార్టీని దూషించడం ఆపార్టీని ఓటర్లు హర్షించలేకపోయారు.

దీనికితోడు ఇపుడు ప్రభుత్వం ఏంచేస్తోంది, తమ ప్రభుత్వ లక్ష్యాలేమిటి అనేవి స్పష్టంగా చెప్పలేకపోయింది. మహిళలకు ఉచితాలు, 25 లక్షల ఆరోగ్యబీమా ప్రకటించినా ఓటర్లు ఆపార్టీని ఎన్నికల్లో పక్కన పెట్టేసారు.

# భారీ రాకెట్లలో ఉపయోగించే క్రయోజనిక్ ఇంజన్‌కు సరికొత్త పరీక్ష

## మహేంద్రగిరిలో విజయవంతంగా పూర్తి చేసిన ఇస్రో శాస్త్రవేత్తలు

## ఎన్‌జిఎల్‌వి రాకెట్లకు ఇది కీలకం


**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ అతిపెద్ద రాకెట్లను ప్రయోగించే సమయంలో క్రయోజనిక్ ఇంజన్‌ను సరికొత్తగా ఉపయోగించుకోవడానికి స్థిర పరీక్షను విజయవంతంగా నిర్వహించారు. ప్రస్తుతం ఎల్‌విఎం3 బాహుబలి రాకెట్లలో మూడవ దశలో సిఇ20 పేరుతో ఈ ఇంజన్‌ను ఉపయోగిస్తున్నారు. అయితే దీన్ని ప్రజ్వలన చేసిన ఆగిన తర్వాత కూడా మళ్లీ మండుకునే విధంగా సరికొత్త ఇంజన్‌ను రూపుదిద్దారు.

తమిళనాడు లోని మహేంద్రగిరిలోని ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్‌లో హై ఆటిట్యూడ్ టెస్ట్ (హెచ్‌ఎటి) తరహాలో ఈ పరీక్ష నిర్వహించారు. ఇది భవిష్యత్‌లో జరిగే న్యూ జనరేషన్ లాంచ్ వెహికల్ (ఎన్‌జిఎల్‌వి) రాకెట్ల తయారీకి కూడా కీలకం అవుతుందని శాస్త్రవేత్తలు తెలిపారు. టర్బో పంపులను ఉపయోగించి ప్రత్యేక ట్యాంకులో నిల్వ చేయబడిన ప్రెషరైజ్డ్ గ్యాస్ (స్టోర్డ్ గ్యాస్ సిస్టం) ఎంతో ఉపయోగపడనుంది. రాకెట్ ప్రయాణిస్తున్నప్పుడే క్రయోజనిక్ ఇంజన్‌ను మళ్లీ పునఃప్రారంభించే కొత్త తరహా



ప్రయోగంగా దీన్ని పేర్కొంటున్నారు. గగన్‌యాన్ మిషన్‌కు కూడా 19 టన్నుల నుంచి 22 టన్నుల క్రయోజనిక్ ఇంధనాన్ని వాడే సౌలభ్యం ఉంది.

ఈ విధానాన్ని ఇస్రో అమల్లోకి తీసుకురావడంతో భవిష్యత్ ప్రయోగాలపై మరింత దృష్టి పెట్టినట్లయింది.



**పెద్ద రాకెట్లలో ఉపయోగించే సిఇ20 క్రయోజనిక్ ఇంజన్ జ్వలన పరీక్ష ఇస్రో విజయవంతంగా పరీక్ష పూర్తి చేసిన స్వదేశీ సిఇ20 క్రయోజనిక్ ఇంజన్**

9- 02 Pg6exHMNWJQE.qxd:9- 02 Pg6exHMNWJQE.qxd 01/01/01 8:55 AM Page 1



# శ్రీకాళహస్తిలో శివరాత్రి తిరునాళ్లకు ముస్తాబులు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మహాశివరాత్రి తిరునాళ్ళకు ముస్తాబౌతుంది. ఈ నెల 21 నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాల పనులు యుద్ధ ప్రాతిపదికపై సాగుతున్నాయి.ఇప్పటికే దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులు పనుల నిర్వహణలో తలమునకలై ఉన్నారు. ఆలయ ఇఓ డి.బాపిరెడ్డికు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు కొత్త అయినా ఆయన రేయింబవళ్ళు నిద్రాహారాలు మాని పరుగులు తీస్తున్నారు. మరో వైపు కూటమి ప్రభుత్వ శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డికి ఇది మొదటి శివరాత్రి.దాంతో భారీ ఎత్తున నిర్వహించాలనే అంచనాలతో పరుగులు తీస్తున్నారు.అధికారులను పరుగులు తీయిస్తున్నారు. సకాలంలో పనులు పూర్తి కావాలని ఇంజనీరింగ్ అధికారులు పరుగులు తీస్తున్నారు. భక్తుల బస సదుపాయాలకు, సాంస్కృతిక వేదిక రూపకల్పనతో పాటు పార్కింగ్, కొత్తగా సిసి కెమెరాల ఏర్పాటు, స్వర్ణముఖి నదిలో భక్తులకు స్నానాలు, అలాగే మరుగుదొడ్లు నిర్మాణం వేగంగా చేపట్టారు. గతంతో పోల్చుకుంటే ఈ ఏడాది పనుల్లో వేగం పెరిగింది. ఇప్పటికే దాదాపు పనులు ఓ కొలిక్కి వచ్చాయని చెప్పవచ్చు. గతంలో పని చేసిన ఇఓల హాయం కన్నా ప్రస్తుత ఇఓ హయాంలో ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది వేగంగా పనుల నిర్వహణలో చొరవ చూపుతున్నారు. ఓ వైపు దాతలతో చర్చించుకుంటూ పనులు చేస్తున్నారు. సిబ్బంది సంఘం ఇచ్చిన మాట ప్రకారం ఎవరి పరిధిలో వారు ఏర్పాట్లలో తలమునకలై ఉన్నారు. 13రోజుల పాటు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు చురుగ్గా సన్నాహాలు చేపట్టారు. పట్టణంలోని నాలుగు మాడా వీధుల్లో గల మండపాల వద్ద శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో స్వామి అమ్మవార్లు ఊరేగించే కృష్ణారెడ్డి మండపం,పెండ్లిమండపం,బేరివారి మండపం వద్ద ఆకట్టుకునే విధంగా పందిళ్ళు వేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. అయితే ట్రాఫిక్ సమస్యతో ప్రారంభానికి ముందు ఏర్పాటుకు పోలీసులు సూచించారు.. ఆలయ కార్యనిర్వహణాధికారి డి.బాపిరెడ్డి ఎప్పటి కప్పుడు చెల్లింపుల్ని చేస్తూ ఓ వైపు ఫైళ్ళపై సంతకాలు మరో వైపు సమీక్షలు ఇంకొక వైపు అతిధుల్ని ఆహ్వానించే కార్యక్రమాల్లో శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డితలమునకలై ఉన్నారు. పరుగులు తీస్తున్నారు. ఇక ఇంజనీరింగ్ విభాగం పనుల్ని ఇఇ మురళీధర్‌రెడ్డి సారధ్యంలో రధాలు, నారదపుష్కరిణిలో తెప్పలకు సంబంధించి పరిశీలన జరుపుతున్నారు. శివరాత్రి అంటే చుట్టుపక్కల గ్రామాలకు పండగ. మరో రెండు రోజుల్లో శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతాయి.దాంతో అధికారులు ఎవరి పరిధిలో వారు పరుగులు తీస్తూ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.ఓవైపు భారీ ఏర్పాట్లు మరోవైపు నిధుల అందుబాటును పరిగణలోకి తీసుకొని చర్యలు తీసుకుంటున్నారు.ఇప్పటికే విస్తృతంగా సమీక్షలు జరిపి ఏర్పాట్లును పలుమార్లు పునఃసమీక్షించుకున్నారు. ఇద్దరు మంత్రులు ఈ నెల 1న వివిధ శాఖల అధికారులతో ఏర్పాట్లు గురించి చర్చించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్బంగా విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కల్గకుండా చర్యలు తీసుకున్నారు.

# రైలు మార్గం పనులు

## - తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే పలు రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో జరుగుతున్న రైలు మార్గం పనుల కారణంగా పలు రైలు సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సికింద్రాబాద్ రైల్వే డివిజన్,కాజీపేట- విజయవాడ సెక్షన్‌లోని ఖమ్మం రైల్వేస్టేషన్‌లో జరుగుతున్న రైలు మార్గం అనుసంధాన,సాంకేతిక పనుల కారణంగా తెలుగు రాష్ట్రాల మీదుగా విశాఖ పట్నం నుంచి ముంబై ఎల్‌టిటి వెళ్లే ఎక్స్‌ప్రెస్‌ను 10నుంచి 20 వరకు, ముంబై ఎల్‌టిటి నుంచి విశాఖ పట్నం వెళ్లే ఎక్స్‌ప్రెస్‌ను 12నుంచి 22వ తేదీ వరకు రద్దు చేశారు.

# వెటర్నరీ వైద్య విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి

## బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత

**సచివాలయం. ఫిబ్రవరి 8. ప్రభాతవార్త:** ఎంబీబీఎస్, బీడీఎస్, ఆయూష్ వైద్య విద్యార్థులకు అందజేస్తున్నట్లుగా తమకూ స్టయిఫండ్ ఇచ్చేలా కృషి చేయాలని ఏపీ వెటర్నరీ వైద్య విద్యార్థులు, గ్రాడ్యుయెట్స్ అసోసియేషన్ ప్రతినిధులు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవితను కోరారు. శనివారం బీసీ సంక్షేమ పథకాల అమలు తీరుతెన్నులపై సమీక్షించడానికి వచ్చిన మంత్రిని తిరుపతిలోని పద్మావతి గెస్ట్ హౌస్‌లో వెటర్నరీ వైద్య విద్యార్థులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఎంబీబీఎస్, బీడీఎస్, ఆయూష్ వైద్య విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ఎత్తున స్టయిఫండ్ ఇస్తుందని, వారి మాదిరిగా తమకూ స్టయిఫండ్ వచ్చేలా కృషి చేయాలని, ఈ విషయం సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాని మంత్రిని కోరారు. అనంతరం పలు సమస్యల పరిష్కరించాలని కోరారు. రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధిలో తమ పాత్ర ఎంతో కీలకమని తెలిపారు.

దీనిపై మంత్రి స్పందిస్తూ వెటర్నరీ వైద్య విద్యార్థుల సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామి ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏపీ వెటర్నరీ వైద్య స్టూడెంట్స్, గ్రాడ్యుయెట్స్ అసోసియేషన్ ప్రతినిధులు పి.నస్వర్‌ఖాన్, కేవీ ధర్మతేజ, ఎం.గుణ కౌశిక్, లోకేష్ సాయి, రమేష్, జితేంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కనకదుర్గ ఆలయంలో వేదోక్తంగా భీష్మ ఏకాదశి పర్వదినాన సూర్యోపాసన

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** దుర్గమ్మ వారి ఆలయంలో మాఘమాసం శుద్ద ఏకాదశి (భీష్మ ఏకాదశి) సందర్భంగా వేదపండితులు మంత్రోచ్చారణల నడుమ సూర్యోపాసన సేవను నిర్వహించారు. ఆదిత్యహృదయం, అరుణ పారాయణ, సూర్యాష్టకం పఠిస్తూ పూజాదికాలు నిర్వహించిన అనంతరం ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగ ఇఓ కె రామచంద్రమోహన్ మాట్లాడుతూ దుర్గమ్మ ఆలయంలో లోకకళ్యాణార్థం మాఘమాసం సందర్భంగా వేదోక్తంగా నిర్వహించే సూర్యోపాసన సేవలో పాల్గొనాలని ఈ సూర్యోపాసన సేవలను ఈనెల 9వ తేదీ ఆదివారం మాఘశుద్ద ద్వాదశి, 12వ తేదీ మాఘమాస పూర్ణిమ, 16 ఆదివారం, 23వ తేదీ ఆదివారం, 24 సోమవారం బహుళ ఏకాదశి, 26 బుధవారం మాఘబహుళ చతుర్ధశి పర్వదినాల్లో ఉదయం 8 గంటలకు అరుణ పారాయణ, సూర్య నమస్కారాలు, ఆదిత్య హృదయం, సూర్యాష్టకం పఠిస్తూ పండితులు పూజాదికాలు నిర్వహిస్తారని, రు.1000ల ఉభయంతో దంపతులు పూజలో పాల్గొనవచ్చని తెలిపారు.


**- నిత్యాన్నదానానికి లక్ష విరాళం:** దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదానపథకానికి రు.1లక్ష విరాళాన్ని విజయవాడకు చెందిన కొల్లి వేంకట రమణరావు, విజయలక్ష్మి లు శనివారం డిప్యూటి ఇఓ ఎం రత్నరాజుకు విరాళంగా అందించారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన తదుపరి దుర్గమ్మవారి మెమంటో, ప్రసాదం, శేషవస్త్రంలను డిప్యూటి ఇఓ ఎం రత్నరాజు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.



నిత్యాన్నదాన పథకానికి విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

# వ్యవసాయాన్ని కీలక ఆర్థిక వనరుగా తీర్చిదిద్దుతాం : సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఫిబ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయాన్ని కీలక ఆదాయ వనరుగా, పరిశ్రమగా తీర్చిదిద్దే దిశలో చర్యలు చేపట్టినట్లు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.కీలకంగా ఆర్థికంగా సాగుదారులకు ఆదాయాన్ని అందించే ఉద్యాన పంటల ఆక్వాకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. మాగాణి సాగులో ప్రజలు తినే వంగడాల సేద్యం టెక్నాలజీతో సాగు కొత్త పద్దతులు అనుసరిస్తామన్నారు. ఉద్యాన,వ్యవసాయ. ఆక్వా,పశు సంవర్ధక శాఖలపై సిఎం చంద్రబాబు సమీక్షను నిర్వహించి.పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సీఎం చంద్రబాబు సమీక్షాంశాలను సమాచార పౌరసంబంధాలశాఖ సవివరంగా వెల్లడించింది. రైతులకు ఆదాయం వచ్చే పంటలనే ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ముఖ్యమంత్రి తెలిపారు. అందుకోసం అగ్రివాచ్‌తో ఎప్పటికప్పుడు అధ్యయనం చేయించి రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాలని అధికారులను కోరింది. రైతులు ఇష్టానుసారం పంటలు సాగు చేస్తున్నారని, ఈ పాత పద్ధతులు మారాలని సూచించింది. ఉద్యానవన పంటలను, ప్రకృతి సేద్యాన్ని పెంచాలని ఆదేశించింది. వ్యవసాయ, అనుబంధ రంగాల వృద్ధి రేటును తప్పనిసరిగా 20 శాతానికి పెంచాలని, రాబోయే ఐదేళ్లలో వృద్ధి రేటును 30 శాతానికి తీసికెళ్లాలని, అందుకనుగుణంగా ప్రణాళికలు, లక్ష్యాలు



నిర్ణయించాలని కోరింది. వ్యవసాయ అనుబంధ రంగాలపై ఒక కార్యచరణతో ముందుకు వెళ్దామన్నారు.ప్రస్తుతం వ్యవసాయ, అనుబంధ రంగాల వృద్ధి రేటు 15.86 శాతంగా ఉందని. ఎట్టి పరిస్థితుల్లో 20 శాతానికి తక్షణం పెంచాలన్నారు. వ్యవసాయ పంటల కంటే హార్టికల్చర్ పంటలపై రైతులకు ఆదాయం రావట్లేదన్నారు. 18 లక్షల హెక్టార్లలో హార్టికల్చర్ వలన స్థూల ఆదాయం 1.52 లక్షల కోట్లు కాగా, వ్యవసాయ పంటలు ఖరీఫ్, రబీ కలుపుకొని 52 లక్షల హెక్టార్ల సాగు ద్వారా 57 వేల కోట్ల ఆదాయం వస్తోంది. అందుకే పామాయిల్, డ్రాగన్ ఫ్రూట్స్ వంటి వాటిని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు.

పామాయిల్ పరిశ్రమలను పిపిపి పద్ధతిలో నెలకొల్పుతామని. తక్షణం 50 వేల ఎకరాల్లో సూక్ష్మ సేద్యాన్ని అదనంగా ప్రవేశపెడతామన్నారు. సబ్సిడీ లిస్తామని చెప్పారు. కుప్పంలో హార్టికల్చర్ పంటలను నిల్వ చేసేందుకు కూలర్లు ఏర్పాటు చేయడంతో. ఆ ప్రయోగం విజయవంతమైం దన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 శాతం సబ్సిడీ ఇచ్చి ఈ విధానాన్ని అమలు చేస్తామని చెప్పారు. అనంతపురంలో పైలెట్ ప్రాజెక్టు కింద హార్టికల్చర్ హబ్‌గా నిర్ణయించాం.. అటువంటి వాటిని రాష్ట్ర వ్యాప్తంగా, జిల్లాల వారీగా నిర్వహిస్తాం. హార్టికల్చర్ కోసం గ్రామీణ ఉపాధి హామీ నిధుల వాడకాన్ని రూ.200 కోట్ల వరకు పెంచుతాం. పురుగుమందులు, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించేందుకు ప్రకృతి సేద్యాన్ని పెద్ద ఎత్తున ప్రవేశపెడతాం. అందుకోసం అదనంగా కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తాం. ఒకప్పుడు ధాన్యం పండించిన రైతులు ధనవంతులుగా ఉండేవారు. ప్రస్తుతం పరిస్థితి రివర్స్ అయింది. హార్టికల్చర్ పంటలు పండించే రైతులు ధనవంతులవుతున్నారు. ఆక్వానూ ప్రోత్సహిస్తాం. తృణ ధాన్యాలను ప్రోత్సహిస్తాం. పిడిఎస్ బియ్యం రీసైక్లింగ్ అవుతోంది. అందుకోసం ప్రజలు ఏ రకాలను ఇష్టపడతారో వాటినే రైతులు పండించేలా చర్యలు చేపడతామని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ అనుబంధ రంగాల్లో రానున్న ఐదేళ్లలో 30 శాతం వృద్ధి రేటు సాధన లక్ష్యంగా పటిష్టమైన చర్యలను చేపట్టనున్నట్లు తెలిపారు.

# ఆప్‌ను ఊడ్చి పారేశాం.. ఢిల్లీ మాదే

## తెలంగాణలోని ఎమ్మెల్సీ సీట్లూ మావే.. మేధావులారా.. ఆలోచించి ఓటేయాలి

## కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ పిలుపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** అక్రమ దందాలకు పాల్పడుతున్న ఆమ్ ఆద్మీ పార్టీని ఢిల్లీ ప్రజలు చీపురును ఛీ కొట్టి ఊడ్చిపారేశారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండిసంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఢిల్లీ మాదే.. తెలంగాణసహా దేశంలోని అన్ని రాష్ట్రాల్లోనూ ప్రభుత్వాలను ఏర్పాటు చేయబోయేది బిజెపియే అన్నారు. ఇక్కడ 3 ఎమ్మెల్సీ స్థానాలను గెలుచుకోబోయేది కూడా బిజెపియే అన్న ధీమా వ్యక్తం చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో బండి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ చీపురుతో ఛీ కొట్టారు. చేతిని చిదిమేశారు. కమలాన్ని వికసింపజేశారు. ఢిల్లీ అయినా గల్లీ అయినా బిజెపితోనే మనసంతా, ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీతోనే మేమంతా అని చాటిచెప్పిన ప్రజలకు కృతజ్ఞతలు అని తెలిపారు.

అక్రమ దందాలతో, అక్రమాలతో జైలుకు పోయిన నాయకుడు మాకొద్దు, నీతివంతమైన మోడీ పాలన ఢిల్లీలోనూ రావాలని ప్రజలు ఆకాంక్షించారు.



ఇండస్ట్రీయల్ ఎస్టేట్‌లో అరటి మొక్కల ల్యాబ్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సునీత

# గొందిరెడ్డిపల్లి ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో సమస్యలు పరిష్కరించండి

## - ఎమ్మెల్యే పరిటాల సునీతకు పారిశ్రామిక వేత్తల విజ్ఞప్తి

## - అధికారులతో మాట్లాడి సమస్యల్ని పరిష్కరిస్తానని హామీ

**అనంతపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లాలోని రాప్తాడు మండలంలోని గొందిరెడ్డిపల్లి వద్ద ఏర్పాటు చేసిన ఏపిఐఐసి ఎంఎస్‌ఎంఈ ఇండస్ట్రీయల్ ఎస్టేట్‌లో సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే పరిటాల సునీతకు చిరు పారిశ్రామిక వేత్తలు విజ్ఞప్తి చేశారు. ఇండస్ట్రీయల్ ఎస్టేట్‌లో ఉన్న ఎలైట్ బయోటెక్నాలజీస్ వారి అరటి మొక్కల ల్యాబ్‌ను ఎమ్మెల్యే సునీత సందర్శించారు. అరటి మొక్కలను తయారు చేసే విధానాన్ని, అది రైతులకు ఏ విధంగా ఉపయోగపడుతుందన్న అంశాల గురించి తెలుసుకున్నారు. ఇజ్రాయెల్ నుంచి దిగుమతి చేసుకున్న వాటితో ఇక్కడ అరటి మొక్కలు తయారు చేస్తున్నట్టు ఎలైట్ చైర్మన్ రాఘవేంద్ర తెలిపారు. మొత్తం 8 రకాల అరటి మొక్కలను ఇక్కడ తయారు చేసి 10 నెలలపాటు పెంచుతామని, ఆ తర్వాత నర్సరీలో మూడు నెలలపాటు పెంచి, ఒక సంవత్సరానికి సుమారు 30 లక్షల వరకు అరటి మొక్కలను రైతులకు అందిస్తామని తెలిపారు. అరటి మొక్కలు తయారీ విధానాన్ని ఆమె ఆసక్తిగా తిలకించారు. అనంతరం ఇండస్ట్రీయల్ ఎస్టేట్‌లో ఉన్న పారిశ్రామిక వేత్తలతో ఆమె సమావేశ మయ్యారు. ప్రస్తుతం ఇండస్ట్రీయల్ ఎస్టేట్‌లో ఉన్న పరిస ఇథతి గురించి తెలుసుకున్నారు. మొ త్తం 50 ఎకరాల్లో ఇండస్ట్రీయల్ ఎస్టేట్ ఉండ గా, ఇందులో 26.6 ఎకరాలు వినియో గంలో ఉందన్నారు. 319 ప్లాట్లు వేశారని, 239 ప్లాట్లు వినియోగిస్తున్నట్లు తెలిపారు. 18 యూనిట్లు ఇప్పటికే నడుస్తున్నాయని మరికొన్ని యూనిట్లు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. అయితే ఇక్కడ 30 మంది పారిశ్రామిక వేత్తలు పరిశ్రమలు నడిపేపందుకు రకరకాల సమస్యలు ఉన్నట్లు చెప్పారు. ఇందులో ప్రధానంగా నీరు, విద్యుత్ సమస్యలు ఉన్నట్టు ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం పరిశ్రమలకు అవసరమైన నీరును బోర్ల ద్వారా తీసుకుంటున్నామన్నారు. అయితే భూ గర్భ జలాలు తగ్గిపోవడంతో నీటి సమస్య ఉత్పన్నమవుతోందన్నారు. గొందిరెడ్డి పల్లి చెరువుకు పూర్తి స్థాయిలో నీరు వస్తే భూగర్భ జలాలు పెరగడంతోపాటు పైప్‌లైన్ వేసుకోవచ్చున్నారు. మరోవైపు ప్రస్తుతం ఉన్న విద్యుత్ లైన్ల ద్వారా సరఫరా అయ్యే విద్యుత్ ఏ మాత్రం సరిపోవడం లేదన్నారు. తరచూ పవర్ కట్, లో ఓల్టేజీ సమస్య వస్తోందన్నారు. దీని వలన పరిశ్రమలు పూర్తి స్థాయిలో నడపటం లేదన్నారు. అందుకే ఇక్కడ సబ్ స్టేషన్ నిర్మాణం చేపడితే మరిన్ని పరిశ్రమలు వచ్చే అవకాశం ఉ oదన్నారు. ఇండస్ట్రీయల్ ఏరియా లోకల్ అథారిటీ( ఐలా) ఆమోదం గత సంవత్సరం నుంచి పెండింగ్‌లో ఉందని, పంచాయితీరాజ్ విభాగంలో ఈ ఫైల్ ఉందని తెలిపారు. దీనిని త్వరగా పూర్తి చేస్తే, మాకు సొంతంగా హక్కులు వస్తాయన్నారు. గతంలో టైటిల్ డీడ్‌ల డిపాజిట్‌పై చెల్లించాల్సిన స్టాంప్ డ్యూటీ వెయ్యి రూపాయలు మాత్రమే ఉండేది, కానీ ఇప్పుడు ప్రభుత్వం నుంచి ఆదేశాలు కానీ, జీఓ లేనప్పటికీ, రిజిస్ట్రేషన్ శాఖ అధికంగా ఫీజు వసూళ్లు చేస్తోందన్నారు. దీనిపై స్పష్టమైన ఆదేశాలు వచ్చేలా చూడాలన్నారు. మరోవైపు రామినేపల్లి గ్రామం నుంచి ఇండస్ట్రీయల్ ఎస్టేట్ వరకు 80 అడుగుల అప్రోచ్‌రోడ్డు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుతం ఉన్న రోడ్డు చాలా చిన్నదిగా ఉండటం వలన రవాణాకు ఇబ్బంది ఏర్పడుతోందన్నారు. వీటన్నింటిపై ఎమ్మెల్యే సునీత సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కొత్తగా మరో ఇండస్ట్రీయల్ పార్కు వచ్చేలా చూస్తామన్నారు. అయితే ఇక్కడ ఏర్పాటు చేస్తున్న యూనిట్స్‌లో స్థానికులకే ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

# జగన్ 2.0 వద్దంటూ ప్రజలు ఎదురు దండాలు పెడుతున్నారు

## మంత్రి గొట్టిపాటి రవి కుమార్

**విజయవాడ ఫిబ్రవరి 08 ప్రభాతవార్త ప్రతినిధి:** బడులు, బలహీన వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం భరోసా ఇస్తోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. మంత్రిగొట్టిపాటి రవికుమార్ మీడియాతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఐసీయూలో పెట్టిన ఆరోగ్యశ్రీకి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఊపిరి పోసిందని చెప్పారు. జగన్ 1.0కే ప్రజల బెంబేలెత్తి 11 సీట్లకే పరిమితం చేశారని విమర్శించారు. జగన్ 2.0 ఎంత దారుణంగా ఉంటుందో అని ప్రజలు ఆయనకు ఎదురు దండాలు పెడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలు ఇచ్చిన 11 సీట్లతో అయినా జగన్ రెడ్డి యుద్ధం చేయాలని చెప్పారు. పిరికివాడిలా అసెంబ్లీలో మైకె ఇవ్వడం లేదని సమయంఇవ్వడం లేదని ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదని జగన్ కుంటి సాకులు చెబుతున్నారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. 30 ఏళ్ల అధికారం అంటూ కలలు కనడం మానాలని హితవు పలికారు. జగన్ చేసిన ఆర్థిక నేరాలకు 30 సంవత్సరాలు జైలు శిక్ష మాత్రం ఖాయమని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. రక్త సంబంధీకులు, ఆత్మ బంధువులే జగన్ కార్యక్టర్, క్యాపబులిటీని వేలెత్తి చూపుతున్నారని గుర్తు చేశారు. ఎవరెన్ని కుట్రలు చేసినా అడ్డంకులు సృష్టించినా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి గొట్టిపాటి ప్రకటించారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు లబ్దిదారులు పాల్గొన్నారు.

# వల్లభనేని వంశీ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై 20న హైకోర్టు తీర్పు

**విజయవాడ,ఫిబ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:**గన్నవరం తెలుగుదేశం పార్టీ ఆఫీసుపై దాడి ఘటనకు సంబంధించి పోలీసులు పెట్టిన కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ వేసిన పిటిషన్‌లో హైకోర్టు తీర్పును వాయిదా వేసింది.

ఈ కేసులో ఇరుపక్షాల వాదనలు ముగియడంతో తీర్పును ఈ నెల 20న వెలువరిస్తామని జస్టిస్ విఆర్‌కె కృపాసాగర్ ఉత్తర్వులు జారీ చేశారు. న్యాయవాది వి దేవి సత్యశ్రీ వాదిస్తూ, పిటిషనర్‌పై ఎస్‌సి, ఎస్‌టి చట్టం కింద కేసు నమోదు చెల్లదని, కాబట్టి ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరారు. పోలీసుల తరపున సీనియర్ న్యాయవాది సిద్దార్థ లూథ్రా ప్రతివాదన చేస్తూ, ఎస్‌సి, ఎస్‌టి చట్టం కింద కేసు నమోదైనప్పుడు ముందస్తు బెయిల్ హైకోర్టు ఇవ్వడానికి వీల్లేదన్నారు.



ప్రత్యేక కోర్టు ఇచ్చే ఉత్తర్వులపై దాఖలయ్యే అప్పీళ్లపై మాత్రమే హైకోర్టు జోక్యం చేసుకోవచ్చునని చెప్పారు.

# నేటి నుంచివిజయవాడ గుణదల లూర్ధుమాత మహోత్సవాలు

**విజయవాడ,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ లోని గుణదల లూర్ధుమాత మహోత్సవాల కోసం నిర్వాహకులు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 9 నుండి ప్రారంభమయ్యే ఈ ఉత్సవాల కోసం గుణదల మాత పుణ్యక్షేత్రాన్ని అన్ని హంగులతో తీర్చిదిద్దుతున్నారు. కార్యక్రమ నిర్వాహకులు శుక్రవారం ఉత్సవాల గోడ ప్రతులను ఆవిష్కరించారు. విజయవాడ కథోలిక పీఠం బిషప్ తెలగతోటి జోసెఫ్ రాజారావు మాట్లాడుతూ సుమారు 10 లక్షలకు పైగా భక్తులు వచ్చే ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా నల్గొండ,ఖమ్మం పీఠాధిపతులు కరణ దమన్‌కుమార్,ఎస్.ప్రకాష్ తదితరులు హాజరవుతారన్నారు.

పీఠం మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్ మాట్లాడుతూ కతోలిక సంప్రదాయ పద్దతిలో ప్రార్థనలు,ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. రెక్టర్ ఫాదర్ యేలేటి విలియం జయరాజు,సామాజిక సేవల కేంద్రం డైరెక్టర్ ఫాదర్ తోట సునీల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలపై బిజెపి మేధోమథనం



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

## విజయమే లక్ష్యంగా వ్యూహారచన

## ప్రచార కార్యాచరణపై ప్రణాళికలు

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై హర్షం

**హైదరాబాద్ (మెహిదీపట్నం), ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులకు, యువతకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని కేంద్రమంత్రి, బిజెపి తెలంగాణ అధ్యక్షుడు గంగాపురం కిషన్‌రెడ్డి ఆరోపించారు. నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల తరుణంలో బిజెపి రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ గోల్కొండ హోటల్‌లో కిషన్‌రెడ్డి అధ్యక్షతన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలు, ఎమ్మెల్సీ అభ్య ర్థులు, కీలక నేతలతో సమీక్షా సమావేశం నిర్వహిం చారు. సమా వేశంలో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్, పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ, బిజెపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలు, పార్టీ ఎన్నికల అభ్యర్థులు, ఇతర ముఖ్యనాయకులు పాల్గొన్నారు. మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు, వరంగల్, ఖమ్మం, నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ఎన్నికల వ్యూహారచన రూపొందించేలా ప్రచార కార్యాచరణపై సమగ్రంగా చర్చించి కీలక సూచనలు చేశారు. అనంతరం కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల పక్షాన ఎండగడుతూ, కాంగ్రెస్ సర్కారు మోసాలను ప్రజలకు వివరించేలా ప్రచారాన్ని ఉధృతం చేయడంపై ప్రధానంగా దృష్టి సాధించాలన్నారు. రానున్న రోజుల్లో కర్ణాటక, తెలంగాణలో జరగనున్న ఎన్నికల్లో స్వతంత్రంగా అధికారకంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఢిల్లీలో డబుల్ ఇంజిన్ సర్కారు ఏర్పడుతుందన్నారు.

బిజెపి రాష్ట్ర శాఖ తరపున, ప్రజలందరి తరపున ప్రధానమంత్రి నరేంద్రమోడీ, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డాకు శుభాకాంక్షలు తెలిపారు.


# కొంపముంచిన బిఆర్‌ఎస్‌తో కేజ్రీవాల్ స్నేహం

## పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** కెసిఆర్ సార్థ్యంలోని బిఆర్‌ఎస్ పార్టీతో కేజ్రీవాల్ స్నేహం ఆయన కొంపముంచిందని పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ ఓటమికి భాష్యం చెప్పారు. కెసిఆర్ కుమార్తె కవితతో కేజ్రీ అండ్ కో లిక్కర్ వ్యా పారం ఆరోపణలు ఆయన పతనానికి పునాదులు వేశాయని ఆయన అపహాస్యం చేశారు. అన్నాఅజారే చేపట్టిన అవినీతిరహిత భారతదేశం నినాదాన్నే తన పార్టీ సిద్ధాంతంగా మార్చుకుని రాజకీయాల్లోకి వచ్చిన కేజ్రీవాల్ ఇంతింతై వటుడింతై అన్నట్టుగా, మొదట ఢిల్లీలో అధికారం, తర్వాత పంజాబ్ ను కైవసం చేసుకోవడం ద్వారా దేశ స్థాయిలో తన పేరు మారుమోగేలా చేశారని చరిత్రను టిపిసిసి నెమరేసుకున్నారు. తాజా ఢిల్లీ ఎన్నికల ఫలితాలతో ఆప్ ను కోలుకోలేని దెబ్బ తీశాయని ఎకసెక్కాలు చేశారు. ఈ పరిస్థితికి కేజ్రీవాల్ స్వయంకృతాపరాధమే కారణమని విమర్శించారు. కేజ్రీ పతనానికి ప్రధానంగా రెండు కారణాలు కనిపిస్తున్నాయి. అందులో ఒకటి కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ పార్టీతో కేజ్రీవాల్ స్నేహం ఆయన కొంప ముంచిందనే చెప్పాలి. కేసీఆర్ కుమార్తె కవితతో కేజ్రీ అండ్ కో లిక్కర్ వ్యాపారం ఆరోపణలు ఆయన పతనానికి పునాదులు వేశాయి. ఏ అవినీతిరహిత నినాదంతో కేజ్రీవాల్ దేశ స్థాయిలో ఇమేజ్ తెచ్చుకున్నారో దానికి లిక్కర్ స్కాం తూట్లు పొడిచిందని ఆయన పేర్కొన్నారు . ఆప్ కు అప్పటి వరకు ఉన్న క్లీన్ ఇమేజ్‌ను లిక్కర్ స్కాం ఆరోపణలు ఊడ్చిపారేశాయి. అవినీతికి కేజ్రీవాల్ అతీతుడు కాదు అన్న అభిప్రాయం ప్రజల్లో కలగడానికి కేసీఆర్ ఫ్యామిలీ కారణమైందని ఆయన దుయ్యబట్టారు. రెండు దఫాలు ఢిల్లీని ఏలిన కేజ్రీ పాలనలో లిక్కర్‌స్కాం తప్ప మరో అవినీతి ఆరోపణలేదు. కవిత లిక్కర్ వ్యాపార కాంక్ష కేజ్రీ పార్టీ సిద్ధాంతానికే తూట్లు పొడిచిందని అన్నారు. దేశ స్థాయిలో కేజ్రీ ఇమేజ్‌ను ఈ స్కాం పైకి కనిపించనంత కుళ్లబొడిచిందనే చెప్పాలి. ఇక రెండో అంశం కాంగ్రెస్ పార్టీని శత్రువుగా పరిగణించడం తాజా ఢిల్లీ ఎన్నికల్లో కేజ్రీ పతనానికి మరో కారణమైందని అన్నారు. కాంగ్రెస్‌తో పొత్తు వద్దు అన్న ఆయన నిర్ణయం.

9-2pg7exHMNWJQE.qxd:9-2pg7exHMNWJQE.qxd 01/01/01 9:02 AM Page 1





## మాజీ రాష్ట్రపతి జాకీర్‌హుస్సేన్ జయంతి.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాళులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 8:** మాజీ రాష్ట్రపతి భారతరత్న జాకీర్ హుస్సేన్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం ఆ మహనీయుడి చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించారు. స్వాతంత్ర్య సమర యోధుడిగా, దేశంలో విద్యారంగ అభివృద్ధికి గొప్ప కృషి చేసిన విద్యావేత్తగా డాక్టర్ జాకీర్ హుస్సేన్ ఎన్నో సేవలు అందించారని ముఖ్యమంత్రి కొనియా డారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి,కుందూరు రఘువీర్ నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## భారతీయ జానపదం అరగని, తరగని కళ

### విద్యాశంకర భారతీస్వాముల అనుగ్రహభాషణం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** భారతీయ సనాతనధర్మ జానపదం ఎన్నటికీ అరగని, తరగని కళని, ఎప్పటికీ నవ్యమై భవ్యమై చరించు భవకళ, పరమశివుడు అధిపతి అయిన నటరాజ కళని, దానిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పరమపూజ్య పుష్పగిరి పీఠాధిపతులు శ్రీ అభినవోద్ధండ విద్యాశంకర భారతీస్వాముల అనుగ్రహభాషణ ప్రసంగం ప్రబోధించారు. ధర్మం అభివృద్ధిలోకి రావాలి.. ధర్మాన్ని ఆచరించకపోతే అధర్మంగా ప్రభలి లోకం అల్లకల్లోమై భావితరాలకు కళాసంపదలు అందవన్నారు. జానపద కళకు ప్రాణంపోసినవారు శ్రీ వేంకటేశ్వరస్వామి అన్నారు. మనలో కళాభిమానముంటే ఆ కళాదృష్టితో పరమాత్ముని దర్శించుకోగలమన్నారు. రమణాచారి జన్మదినంతో ప్రజలకు కళలను కళాకారులతో చూపించాలను కళాబుషి, మహర్షి, సమస్తాలు దాగివున్న మానవాకారంలో ఉన్నవారని, జ్ఞానాన్ని మేళవించిన జానపదం ఈనాటి



రమణాచారి దంపతులను సత్కరిస్తున్న విద్యాశంకర భారతీస్వామీజీ

సభా ప్రాంగణమని అభివర్ణించారు. ప్రముఖ సాంస్కృతిక సంస్థలు సత్కళాభారతి, యువకళావాహిని, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో సాంస్కృతికబంధు సారిపల్లి కొండలరావు సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ విద్యాశంకర భారతీస్వాములు విశిష్ట అతిథి తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ, గౌరవ అతిథులు రాష్ట్ర కార్మికశాఖ బ్రహ్మం, స్వామివారి ఆస్థాన సిద్ధాంతి బ్రహ్మశ్రీ సూర్యనారాయణ, నిర్వాహక సంస్థల అధ్యక్షులు సత్కళాభారతి సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్‌గౌడ్ తదితరులతో కలిసి డా. కె.వి.రమణాచారి 73వ జన్మదినాన్ని పురస్కరించుకొని దంపతులను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సభకుముందు వివిధరీతుల జానపద కళాకారులచే ఆయా కళాప్రదర్శనలతో ఉర్రూతలూగించి ఆనందడోలికల్లో ముంచెత్తివేశారు. డా. మామిడి హరికృష్ణ డా. కె.వి.రమణాచారి జన్మదినం కళాదినం, సాంస్కృతిక పర్వదినం, సాహిత్య ఉత్సవ దినోత్సవం, అపూర్వఘట్టం, యావత్ తెలుగుజాతి చిరపరిచయస్తుడని, సంస్కృతి, సాహిత్యం, కళలన్నా ఎంతో ప్రేమానురాగాలతో ఆయా రంగాలను, కళాకారులను ప్రోత్సహిస్తున్నారని ఆయన జీవన ప్రస్థానాన్ని సవివరంగా విశదీకరించారు. అనంతరం స్వామీజీ ఆశీస్సులతో మామిడి హరికృష్ణ చేతులమీదుగా 500మంది జానపద కళాకారులకు రమణాచారి కార్మిక శాఖతో చేయించిన 2లక్షల ప్రమాద భీమా(ఈశ్వం) కార్డులను అందజేశారు.



## రేవంత్‌ను తెలుగు భాషలో ఉన్న తిట్లన్నీ తిడుతున్నారు: కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 8:** మన ఐరన్ లెగ్ రేవంత్ రెడ్డి.. ఢిల్లీ పోయి కాంగ్రెస్ పార్టీకి సున్నా సీట్లు తెప్పించిండని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎద్దేవా చేశారు. శనివారం బిఆర్ఎస్ భవన్ లో జరిగిన సిర్పూర్ కాగజ్ నగర్ బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ.. దేశంలో ప్రధాని నరేంద్ర మోడీకి అతిపెద్ద స్టార్ క్యాంపెయినర్లు అంటే.. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి అని సెటైర్ వేశారు.'రేవంత్ రెడ్డి దుర్మార్గపు పాలనతో పేద ప్రజల మీద పడ్డాడు. తన సొంత నియోజకవర్గం కొడంగల్‌లోని రోటిబండ తండాలో 110 ఎకరాల భూమి కావాలని 400 మంది పోలీసులను పంపించాడు. హైదరాబాద్ లోని నాచారంలో చెప్పులు కుట్టుకునే అతని దుకాణం, పాలు అమ్ముకునే ఆమెది చిన్న డబ్బాను కూడా వదలకుండా కూలగొట్టించాడు. రేవంత్ రెడ్డిని తెలుగు భాషలో ఉన్న తిట్లన్ని తిడుతున్నారు. వేరే వారైతే సిగ్గుతో చచ్చిపోయేవారు. రేవంత్ రెడ్డికి సిగ్గు లేదు కాబట్టి బ్రతుకుతున్నాడు' అని కెటిఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పైన ప్రజలు కోపంగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలు నాయకులు ప్రజల్లోకి వెళ్తే ప్రజలు కొడతారు... ముఖ్యమంత్రి కూడా పోలీస్ సెక్యూరిటీ లేకుండా బయట తిరిగే అవకాశం లేదు. ప్రజలు తిడుతున్న తిట్లకి రేవంత్ రెడ్డి కాకుండా వేరే వాళ్ళు ఉంటే ఆత్మహత్య చేసుకునేవారు తెలుగు భాషలో ఉన్న అన్ని తిట్లను ప్రజలు కాంగ్రెస్ పార్టీని తిడుతున్నరుఇంత దుర్మార్గమైన పాలన చేయాల్సిన అవసరం కాంగ్రెసుకు ఏమున్నదో ఆలోచించుకోవాలి. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం మాటల మనుషులె కానీ చేతల ప్రభుత్వం కాదు అని అర్థమైంది. తెలంగాణ నలుమూలలో కాంగ్రెస్ పార్టీకి తీవ్రంగా వ్యతిరేకత నెలకొని ఉందని చెప్పారు. అప్పుడప్పుడు సూర్యుడు కూడా మబ్బుల చాటుకు వెళ్తాడు..కేసీఆర్ కూడా తప్పకుండా తిరిగి ప్రజల ఆశీర్వాదంతో మళ్ళీ అధికారంలోకి వస్తారని పేర్కొన్నారు. సిర్పూర్ కాగజ్నగర్ తో నాకు వ్యక్తిగతంగా అనుబంధం ఉన్నది. 2006 నుంచి 9 వరకు అక్కడ తెలంగాణ రాష్ట్ర సమితి బలోపేతం పని చేసిన. 2009లో శాసనసభ ఎన్నికల్లో పార్టీ గెలిచింది. రాష్ట్రంలో పది సీట్లు మాత్రమే గెలిచిన సిర్పూర్ కాగజ్‌నగర్‌లో కూడా గులాబీ జెండా ఎగిరిందని తెలిపారు.

## తెలంగాణలో బిఆర్ఎస్ వైఫల్యం వల్లే బిజెపి ఎదుగుదల

### కెటిఆర్ ట్వీట్‌పై విరుచుకుపడిన మంత్రులు కోమటిరెడ్డి, పొన్నం, సురేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** తెలంగాణలో బీజేపీ ఎదుగుదలకు బీఆర్ఎస్ వైఫల్యం కారణమని ఆర్అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎక్స్ వేదికపై ట్వీట్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జీరోకు పడిపోయి బీజేపీకి సీట్లు గెలుపొందేలా చేసిందని దీనికి కంగ్రాట్స్ చెప్పాలా అని ఆయన ట్వీట్ చేశారు. కర్మకు, తెలంగాణలో ఎలా పుంజుకున్నామో అలాగే దేశవ్యాప్తంగా గెలుస్తామని ధీమాను వ్యక్తంచేశారు. గులాబీ పార్టీ కారణంగానే బీజేపీ ఎదిగిందని అన్నారు. కెటిఆర్ "బిజెపికి అభినవ్ద కార్యకర్త రాహుల్‌గాంధీ" అని ట్వీట్ చేయడంతో మంత్రులు కెటిఆర్‌పై విరుచుకుపడ్డారు. పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ ఢిల్లీలో కాంగ్రెస్ ఓటమి కన్నా బీజేపీ గెలుపు కెటిఆర్‌కు ఆనందం ఇస్తోందని అన్నారు. కేసుల మాఫీ కోసమే ఇదంతా అనే మాట నిజంకాదా అని ప్రశ్నించారు. దేశాన్ని ఏలుతామని పార్టీ పేరు మార్చుకున్న మీ పార్టీ ఢిల్లీ ఎన్నికల్లో ఎందుకు పోటీ చేయలేదని మండిపడ్డారు. బిఆర్ఎస్ బిజెపి పార్టీల బంధం విడదీయరానిదని, అది నిజమని మరోసారి కెటిఆర్ నిరూపించారని పొన్నం తెలియజేశారు. మంత్రి కొండా సురేఖ కూడా కెటిఆర్ వ్యాఖ్యపై తీవ్రంగా స్పందిస్తూ "మోడీ అంకుల్ "గెలుపుకు కీలక పాత్ర పోషించినందుకు మీ సోదరిని అభినందించాలని, ఈ ఫలితాన్ని రూపొందించడంలో ఆమె చేసిన ప్రయత్నాలు స్పష్టంగా ఉన్నాయనిఅని ఆమె వర్యంగా లిక్కర్ స్కామ్ ను గుర్తుచేశారు. పార్లమెంటఎన్నికల్లో రాజ్యాంగానికి మించినవారు ఎవరు లేరని మోడీకి అర్థమయ్యేలా రాహుల్‌గాంధీ చేశారని ఆమె పేర్కొన్నారు. అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడి పదవి కట్టబెట్టడానికి రాహుల్ నాయకత్వం ఉపయోగ పడిందని అయినా మీ స్వయంకృతాపరాధంతో పార్లమెంట్ ఎన్నికల్లో జీరోకు పడిపోయి తుడిచిపెట్టుకొనిపోయిందని ఎద్దేవా చేశారు. రాహుల్‌గాంధీ బలమైన ప్రభావాన్ని విస్మరించ కూడదని ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికలలో కూడా పోటీ చేయడానికి వెనుకాడుతోందని ఈ నష్టం బిఆర్ఎస్ మరో ఎన్నికల పోరులోకి అడుగు పెట్టడానికి ఇష్టపడకుండా పోయిందని గుర్తు చేశారు. నిజంగా అర్హులైన వారిని అభినందించడం మరిచిపోవద్దని నెక్స్ట్‌టైమ్ బెటర్ లక్ కెటిఆర్ అంటూ కొండా సురేఖ వ్యంగంగా వ్యాఖ్యానించారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలి: మంత్రి సీతక్క



శనివారం ములుగు మండలంలోని ఇంచేర్లలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

**ములుగు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలందరూ సమన్వయంతో ముందుకుసాగాలని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సూచించారు. శనివారం ములుగు మండలంలోని ఇంచేర్లలో జరిగిన ములుగు, వెంకటాపూర్ మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ముఖ్య మంత్రి రేవంతరెడ్డి అభివృద్ధి, సంక్షేమంతో పాటు పేదల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఆరు గ్యారెంటీలను అమలుచేసి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. రైతును రాజును చేయాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిందన్నారు. తాను మంత్రి అయిననాటి నుండి ఇప్పటివరకు ములుగు నియోజకవర్గంలో రూ. 30 కోట్ల సీడీఎఫ్ నిధులతో దళిత, గిరిజన వాడల్లో సిసి రోడ్స్ డ్రైనేజీలు కల్వర్టులు మంజూరు చేయించానన్నారు. అదేవిధంగా ములుగు నూతన బస్‌స్టాండ్ ఏటూరునాగారంలో బస్ డిపోకు నిధులు రూ. 80 కోట్లతో టూరిజం డెవలప్‌మెంట్ పంచాయతీ రాజ్ శాఖ నుండి బిటి రోడ్లకు రూ. 310 కోట్లు కేటాయించి పనులు ప్రారంభించామన్నారు. అలాగే నాయకులకు కార్యకర్తలకు మధ్యలో విభేదాలుంటే తన దృష్టికి తీసుకురావాలిని సీతక్క అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల మధ్యలో ఉండాలి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల మధ్యలోకి తీసుకెళ్లాలి మండల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలకు అందుబాటులో ఉండాలి గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలు ఉంటే కూర్చొని మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి కానీ ఎక్కడా మాట్లాడకూడదు పార్టీ కోసం పనిచేసిన వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటాం స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయడం కోసం అందరూ కలిసి సమన్వయంతో పని చేయాలి పార్టీ కోసం కష్టపడే వారికే స్థానిక సంస్థలలో టికెట్లు ఇవ్వడం జరుగుతుంది అని రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదని ఎద్దేవా చేశారు.

## దేశంలో బిజెపి ప్రభంజనం మొదలైంది

### ఎంపి డికె అరుణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** దేశంలో బిజెపి ప్రభంజనం మొదలైందని ఎంపి డికె అరుణ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇజెపి గ్రాండ్ విక్టరీ సాధించిందన్నారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో బిజెపికి ఇది చారిత్రకమైన విజయం అన్నారు. పదేళ్ల అవినీతి పాలనకు ఢిల్లీ ప్రజలు చరమగీతం పాడారన్నారు. బిజెపి పాలనపై ఈ దేశ ప్రజలకు మరింత నమ్మకం పెరిగిందనడానికి ఇదే కారణం అన్నారు. ఢిల్లీలో ప్రజలంతా బిజెపికి అండగా నిలిచారన్నారు. అభివృద్ధిని కోరుకుంటూ అవినీతి ఆప్‌ను చీపురుతో ఊడ్చేశారన్నారు. ఇదే స్ఫూర్తితో తెలంగాణలో కూడా గెలుస్తామన్నారు.
ఈ దేశంలో మార్పు మొదలైందని, ఢిల్లీ నుంచి గల్లీ దాక మేమే గెలుస్తాం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలు నమ్మె పరిస్థితి లేదన్నారు. దేశంలో ప్రతిపక్ష పార్టీ లా కాంగ్రెస్ పార్టీ వ్యవహించడం లేదన్నారు. కేజ్రీవాల్ చేసిన అవినీతిని ప్రజలు గుర్తించారని, అందుకే ఓటుతో బుద్ధి చెప్పారన్నారు.

**తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే: బిజెపిఎల్‌పి నేత ఏలేటి**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయం పట్ల బిజెపిఎల్‌పినేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. దేశ ప్రజలు మోడి నాయకత్వాన్ని బలపరిస్తున్నారని, ఈ ఎన్నికలలో స్పష్టం అవుతోందని ఆయన అన్నారు. రోజూ రోజుకు కాంగ్రెస్ పార్టీ కనుమరుగు అవుతుందన్నారు. గతంలో ఆప్‌పార్టీ తప్పుడు హామీలతో, అవినీతి ఆరోపణలు ఎదుర్కొనడంతో ప్రజలు ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారన్నారు. ఏ ఒక్క అవినీతి ఆరోపణల లేకుండా, స్వచ్ఛమైన సుపరిపాలన అందిస్తున్న నరేంద్రమోడీని దేశ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. గతంలో తెలంగాణలో రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి పట్ల ఆ ప్రభుత్వాన్ని ప్రజలు ఎలా గద్దె దించారో, ప్రస్తుతం ఢిల్లీ ఎన్నికల్లో కూడా ప్రజలు అలాంటి తీర్పే ఇచ్చారని, రాబోవు రోజుల్లో తెలంగాణలో కూడా బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని అన్నారు. రాష్ట్రంలో కూడా ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని, గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ అవినీతి పాలన మాదిరిగానే కాంగ్రెస్ పాలన కొనసాగుతున్నదని, ప్రజలు కాంగ్రెస్ పార్టీని చీదరించుకుంటున్నారని అన్నారు. తెలంగాణలో రాబోయేది రామ రాజ్యమే అన్నారు.

## మా సామాజికవర్గం లెక్కలు వాస్తవ విరుద్ధం

### రీసర్వే నిర్వహించి పద్మశాలీల లెక్కలను పక్కాగా తేల్చండి

### ప్రభుత్వానికి రాష్ట్ర సంఘం డిమాండ్



అభివాదం చేస్తున్న తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు రాజ్ కుమార్, బాలరాజు, శ్రీనివాస్, నవీన్ తదితరులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** రీ సర్వే నిర్వహించి పద్మశాలీల లెక్కలను పక్కాగా తేల్చాలని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంఘం అధ్యక్షుడు వల్లకాటి రాజ్‌కుమార్ మాట్లాడారు. ప్రభుత్వం చూపిన తమ సామాజిక వర్గ లెక్కలు వాస్తవ విరుద్ధంగా ఉన్నాయని ఆవే దన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పద్మశాలీలు కేవలం 11 లక్షల మా త్రమే ఉన్నారని చెప్పడం విడ్డూరమని మండి పడ్డా రు. గతంలో చేసిన సర్వే లోనే తమ జనాభా 11 లక్షలకుపైగా ఉన్నట్లు తేలిందని, ఈ పదేళ్లలో 30 లక్షలకుపైగా జనాభా పెరిగి ఉంటుందని జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు తరలి పోయిన వారిని కూడా లెక్కిస్తే మరింత పెరుగు తుందన్నారు. రేవంత్ నేతృతంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించామని చెబుతున్న లెక్కలు ఒక సామాజికవర్గానికి తీరని అన్యాయం చేసేలా ఉన్నాయని విమర్శించారు. సర్వే విధానమే గందరగోళంగా సాగిందని, సర్వేకు ఉపయోగించిన పత్రంలో కులగణన చివరి ప్రాధాన్యతలో ఉందని విమర్శించారు. సరి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే రీసర్వే నిర్వహించి తమ సామాజికవర్గ లెక్కలను పక్కాగా తేల్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాస్, కోశాధికారి నవీన్, గౌరవ అధ్యక్షుడు వేముల బాలరాజు, బుర్రా మల్లేష్, ఉపాధ్యక్షుడు వనమాల శంకర్, సిహెచ్. చంద్రుడు, గుంటి నగేష్, జోగి సూర్యప్రకాష్, పాశిగంటి మల్లేష్, గంజి శ్రీనివాస్, సామల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు విదేశీ విద్యను కాంగ్రెస్ దూరం చేస్తోంది : ఎమ్మెల్సీ కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఫిబ్రవరి 8:** కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత నిప్పులు చెరిగారు. రాష్ట్రంలోని విద్యార్థులకు పీజ్ రీయింబర్స్‌మెంట్, అందేడ్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లకు నిధులు విడుదల చేయకుండా.. పేదలకు విదేశీ విద్యను దూరం చేస్తున్నారంటూ మండిపడ్డారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద ఎంపికై వివిధ దేశాల్లో చదువుకుంటున్న తెలంగాణకు చెందిన విద్యార్థులతో ఏర్పాటు చేసిన జూమ్ మీటింగ్ లో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. దాదాపు 200 మంది విద్యార్థులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ హయాంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని కాంగ్రెస్ నిర్వీర్యం చేస్తుందన్నారు. పేద విద్యార్థులు విదేశాల్లో చదవాలనేది కేసీఆర్ ఆలోచన అని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకం ఉద్దేశాన్ని తుంగలో తొక్కిందని ఆరోపించారు. పేద విద్యార్థుల పట్ల ప్రభుత్వం ఎందుకు చిన్నచూపు చూస్తోందని నిలదీశారు. స్కాలర్‌షిప్ అందక అనేక మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, దానికోసం వేచి చూస్తున్నారని పేర్కొన్నారు. రెండో విడత నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



## సమగ్ర కులగణన నివేదికపై బిసి సంఘాలతో మంత్రి పొన్నం ప్రభాకర్ చర్చలు

### పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు కేశవరావు, బిసి కమిషన్ ఛైర్మన్, సభ్యులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కులగణన నివేదికపై బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం సచివాలయంలో బీసీ సంఘాలతో చర్చలు జరిపారు. సమావేశంలో వివిధ బీసీ సంఘాల నేతలు, బీసీ మేధావులతోపాటు ప్రభుత్వ సలహాదారు కేకేశవరావు, బీసీ కమీషన్ ఛైర్మన్ నిరంజన్, కమిషన్ సభ్యులు, ఎంపి సురేష్ షెట్కర్, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, బీసీ కార్పొరేషన్ ఛైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, ఎంబిసి కార్పొరేషన్ జ్ఞానేశ్వర్, ఖనిజాభివృద్ధి సంస్థ కార్పొరేషన్ ఛైర్మన్ ఈరవత్రి అనిల్, బీసీ సంఘాల నేతలు జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, విశ్రాంత ఐఏఎస్ చిరంజీవులు, ప్రొఫెసర్లు పాల్గొన్నారు. సమగ్ర కులగనణ రిపోర్టుపై, అలాగే బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని బీసీ సంఘాల నేతలు కోరారు. కులగనణ రిపోర్టును సమీక్షించాలని, అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లపై చట్టం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సమగ్ర కుటుంబ సర్వేలో బీసీలకి అన్యాయం జరిగిన విషయాలపై అంకెలు, సంకెలను బీసీ సంఘాల నేతలు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు.

## కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డి సీనియర్ నేత వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి సస్పెన్షన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఫిబ్రవరి 8:** ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గంలో పార్టీ సీనియర్ నేత వడ్డేపల్లి సుభాష్‌రెడ్డికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ షాక్ ఇచ్చింది. ఆయనను పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే కారణంతో, దీంతో సస్పెన్షన్ వేటు వేసినట్లు పిసిసి క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు చిన్నారెడ్డి ఆదేశాలు జారీ చేశారు. సుభాష్‌రెడ్డి కొన్ని నెలల క్రితం ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావును, పార్టీని దుర్భాషలాడినట్లు ఫిర్యాదు అందింది. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో జరిగిన ఓ సమావేశంలో ఆయన దుర్భాషలాడినట్లు వెల్లడి కావడంతో అధిష్ఠానం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించింది. దీనికి సంబంధించి వివరణ ఇవ్వాలంటూ చిన్నారెడ్డి గత యేడాది నోటీసులు జారీ చేశారు. 2024 నవంబరు 21 నాటికి వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. 2024 నవంబరు 20 నాటికి సుభాష్‌రెడ్డి సమాధానం ఇచ్చారు. అయితే, ఆయన సమాధానంపై సంతృప్తి చెందని రాష్ట్ర అధిష్ఠానం సస్పెన్షన్ వేటు వేస్తూ నిర్ణయం తీసుకుంది.



సదస్సులో మాట్లాడుతున్న ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ

## మాదిగలకు 11 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలి: మందకృష్ణ మాదిగ

**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** ఎస్సీ రిజర్వేషన్‌ల వర్గీకరణలో మాదిగలకు 11 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాంగ్ కులస్తుల భాష వేరైనప్పటికి వారి వృత్తి, మాదిగల కులస్తుల వృత్తి ఒక్కటేనని వారిని మాదిగలతోనే ఉంచాలని కోరారు. వర్గీకరణ బిల్లు తప్పుల తడకగా ఉందని, కాంగ్రెస్ పార్టీలోని మాల నాయకులు కుట్ర చేశారని ఆయన ఆరోపించారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మాంగ్ కులస్తుల సదస్సులో ఆయన ముఖ్యఅతిథి పాల్గొని ప్రసంగించారు. 15 లక్షల జనాభా ఉన్న మాలలకు 5 రిజర్వేషన్‌లు కేటాయిస్తూ 32 లక్షల జనాభా ఉన్న మాదిగలకు 9 శాతం రిజర్వేషన్‌లు కల్పించడం న్యాయమేనా అని ఆయన ప్రశ్నించారు. సోమవారం మాదిగల, నేతకానిల అభిప్రాయాలను సిఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, మంత్రుల దృష్టికి తీసుకువెళతామన్నారు. పార్లమెంట్ మాజీ సభ్యుడు వెంకటేష్ మాట్లాడుతూ వర్గీకరణ బిల్లు తప్పుల తడకగా ఉందని, నేతకానిలను ప్రత్యేక కేటగిరిగా పరిగణించాలని కోరారు.

## బిసిల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలి

### సిఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాసిన ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** గ్రామపంచాయతీ సర్పంచ్, ఎంపిటిసి, జడ్పీటిసి, ఇతర స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిల రిజర్వేషన్‌లను 42 శాతంకు పెంచాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి ఆయన లేఖ రాశారు. ఇటీవల ప్రత్యేకంగా ఒకరోజు నిర్వహించిన అసెంబ్లీ సమావేశాల్లో రెండు బిల్లులు పెడతామని సిఎం ప్రకటించారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిల రిజర్వేషన్‌లను 20 శాతం నుంచి 42 శాతానికి పెంచడానికి ఒక బిల్లు, ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లు పెడతామని ప్రకటించారని, కాని బిసిల రిజర్వేషన్‌లను పెంచే బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టలేదని, కేవలం జనాభా లెక్కల మీద మాత్రమే అసెంబ్లీలో పెట్టి బిసిల దృష్టిని మరల్చే ప్రయత్నం చేశారని ఆరోపించారు. రిజర్వేషన్‌లను 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీలో బిల్లు ఎందుకు ప్రవేశపెట్టిలేదని ఆయన సిఎంను ప్రశ్నించారు. సిఎం రిజర్వేషన్‌లు పెంచకుండా కులాల లెక్కలు తప్పుగా చూపిస్తూ ప్రజల దృష్టిని మరల్చడానికి పాల్పడుతున్నారని ఆరోపించారు.

## బల్క్ డ్రగ్ తయారీదారుల సంఘంతో ఉన్నత విద్యామండలి ఎంఒయు

### నైపుణ్యం కలిగిన శ్రామికశక్తిని పెంపొందించడమే లక్ష్యం

### ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** తెలంగాణ ఉన్నత విద్యా మండలి.. బల్క్ డ్రగ్ తయారీ దారుల సంఘం ఆఫ్ ఇండియా (బీడీఎంఏ)తో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) చేసుకుంది. విద్యాసంస్థ, ఔషధ పరిశ్రమ మధ్య నైపుణ్య అంతరాన్ని తగ్గించడానికి ఈ అవగాహన ఒప్పందం చేసుకోవడం జరిగిందని ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టా రెడ్డి తెలిపారు. యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడి యంట్ (ఏపీఐ) రంగం యొక్క పెరుగుతున్న డిమాండ్లను తీర్చడానికి తగిన నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తిని పెంపొందించడానికి ఈ సహకారం ఒక ముఖ్యమైన అడుగని తెలిపారు. విద్యా శిక్షణను పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సమలేఖనం చేయడమే ఎంవోయూ ప్రాథమిక లక్ష్యమన్నారు. ఫార్మా తయారీ, పరిశోధన మరియు అభివృద్ధి (ఆర్ అండ్ డీ), నాణ్యత నియంత్రణ (క్యూసీ), నాణ్యత హామీ (క్యూఏ), మొక్కల నిర్వహణ, భద్రత, నియంత్రణ మరియు పర్యావరణ నిర్వహణ వంటి రంగాలలో అవసరమైన ఆచరణాత్మక జ్ఞానం,సామర్థ్యాలతో విద్యార్థులను సన్నద్ధం చేయనున్నారు. ఇందుకు సంబంధించిన ఎంవో యూపై ఉన్నత విద్యా మండలి, బీడీఎంఏ ఆఫీస్‌బేరర్లు శనివారం సంతకం చేశారు. ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి, వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ ఎస్‌కె మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, బీడీఎంఏ అధ్యక్షుడు ఆర్‌కె అగర్వాల్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఏపీ రామేశ్వరరావు, ట్రెజరర్ అనుప్పీర్ పాల్గొన్నారు. విద్యార్థులకు సరైన నైపుణ్యాలు మరియు అవకాశాలతో సాధికారత కల్పించడంలో ఎంవోయూ ఒక ముందడుగు. విద్యార్థులకు వారి ఇంటర్న్‌షిప్‌లు, ప్రాజెక్టులు, నియామకాలు పరిశోధన కార్యకలాపాలకు కూడా వీలు కల్పించనుంది. నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తిని సృష్టించడమే కాకుండా ఫార్మాస్యూటికల్ మరియు బల్క్ డ్రగ్ తయారీకి కేంద్రంగా తెలంగాణ స్థానాన్ని బలోపేతం చేయనుందని ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి అన్నారు.

9-2pg10.qxd:9-2pg10.qxd 01/01/01 7:25 AM Page 1



# హీటెక్కిన ఛాంపియన్స్ టోర్నీ




## ప్రారంభానికి ముందే వివాదాలు
## రచ్చ చేస్తున్న ఐసిసి నిర్ణయాలు

**న్యూఢిల్లీ:** ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ-2025కి కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్ ప్రారంభానికి మరో 10 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ టోర్నమెంట్ ఈ నెల 19 నుంచి పాకిస్తాన్, దుబాయ్‌లలో ప్రారంభం కానుంది. ఈ ఐసిసి టోర్నమెంట్‌లో ఎనిమిది జట్లు పాల్గొంటున్నాయి. అన్ని జట్లు తమ జట్లను ప్రకటించాయి. టోర్నమెంట్ షెడ్యూల్ కూడా ప్రకటించారు. అయితే, మినీ వరల్డ్ కప్‌గా పేరుగాంచిన ఈ ఐసిసి టోర్నమెంట్‌కు సంబంధించి ఈ సారి అనేక వివాదాలు తలెత్తాయి. అందులో ప్రధాన వివాదాలను గుర్చి తెలుసుకుంటే పాకిస్తాన్ పర్యటనకు టీమిండియా నిరాకరణ ఒకటిగా ఉంది. చాలా కాలం తర్వాత, పాకిస్తాన్ ఐసిసి టోర్నమెంట్‌ను నిర్వహిస్తోంది. కానీ, భద్రతా కారణాల దృష్ట్యా టీం ఇండియా పాకిస్తాన్ వెళ్లడానికి నిరాకరించింది. ఆ తరువాత ఐసిసి హైబ్రిడ్ మోడల్‌ను ఆమోదించింది. భారత జట్టు ఇకపై తన అన్ని మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడుతుంది. టీం ఇండియా సెమీఫైనల్స్‌కు చేరుకుని, ఆ తర్వాత ఫైనల్స్‌కు చేరుకున్నా, ఈ మ్యాచ్‌లు దుబాయ్‌లోనే జరుగుతాయి. లేకుంటే అవి పాకిస్తాన్‌లోనే జరుగుతాయి. మరో వివాదం పాకిస్తాన్ కూడా భారతదేశానికి రావడానికి నో అంటోంది. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం పాకిస్తాన్ వెళ్లడానికి భారతదేశం నిరాకరించినప్పుడు, పాకిస్తాన్ కూడా తన కఠిన వైఖరిని ప్రదర్శించింది. రాబోయే ఐసిసి టోర్నమెంట్ కోసం పాకిస్తాన్ జట్టు భారతదేశానికి వెళ్లడానికి కూడా నిరాకరించింది. భారతదేశం లాగే, పాకిస్తాన్ కూడా తన మ్యాచ్ కోసం హైబ్రిడ్ మోడల్‌ను డిమాండ్ చేసింది. ఇక ఇంగ్లాండ్, ఆఫ్ఘనిస్తాన్ మ్యాచ్‌పై వివాదం చెలరేగింది.

2021లో తాలిబన్లు తిరిగి అధికారంలోకి వచ్చాక ఆఫ్ఘనిస్తాన్‌లో మహిళా క్రీడలను నిషేధించారు. దీని కారణంగా, ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ జట్టు కూడా రద్దు చేశారు. మహిళలు బయటకు వెళ్ళే హక్కు, వారి విద్య, అన్ని రకాల హక్కులు తీసివేశారు. అఫ్ఘాన్‌లో మహిళలపై జరుగుతున్న దారుణాలను దృష్టిలో ఉంచుకుని, ఇంగ్లాండ్‌కు చెందిన కొంతమంది రాజకీయ నాయకులు ఛాంపియన్స్ ట్రోఫీలో ఇంగ్లాండ్ జట్టు ఆఫ్ఘనిస్తాన్‌తో మ్యాచ్‌లు ఆడకూడదని అభ్యర్థిస్తూ ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డుకు ఒక లేఖ రాశారు. అయితే, ఐసిసి దీనికి సంబంధించి ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. అలాగే టీం ఇండియా జెర్సీపై గందరగోళం నెలకొంది. సాధారణంగా టోర్నమెంట్ నిర్వహించే దేశం పేరు అన్ని జట్ల జెర్సీలపై ఉంటుంది. కానీ, భారత జెర్సీ పై పాకిస్తాన్ పేరు ఉండదని నివేదికలు వచ్చాయి. ఈ విషయంపై పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ఐసిసికి ఫిర్యాదు చేసింది. అయితే, తరువాత టీం ఇండియా జెర్సీపై పాకిస్తాన్ పేరు ఉంటుందని స్పష్టమైంది. కాగా భారత మ్యాచ్ రిఫరీ, అంపైర్ల వివాదాలు కూడా తలెత్తింది. ఛాంపియన్స్ ట్రోఫీకి అంపైర్లు, మ్యాచ్ రిఫరీలను ఐసిసి ఇటీవల ప్రకటించింది. అందులో ఒక్క భారతీయుడి పేరు కూడా లేదు. ఈ ట్రోఫీ జాబితాలో భారత అంపైర్ నితిన్ మీనన్‌ను చేర్చాలని బిసిసిఐ కోరింది. కానీ, వ్యక్తిగత కారణాల వల్ల నితిన్ పాకిస్తాన్‌కు వెళ్లడానికి నిరాకరించాడు. ఈ విధంగా గతంలో ఎన్నడూ లేని విధంగా ఛాంపియన్స్ ట్రోఫీని వివాదాలు వెంటాడుతున్నాయి.



## ఇంటర్నేషనల్ లీగ్ టి20 టోర్నీలో..
# ముంబై ఇండియన్స్ ఔట్
### 6 వికెట్ల తేడాతో షార్జా వారియర్స్ గెలుపు

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ లీగ్ టి20 టోర్నీలో (ఐఎల్‌టి20-2025) డిఫెండింగ్ ఛాంపియన్స్ ముంబై ఇండియన్స్ ఎమిరేట్స్‌కు షాక్ తగిలింది. ప్రస్తుత ఎడిషన్లో ఆ జట్టు ఎలిమినేటర్ మ్యాచ్‌లో నాకౌటైంది. షార్జా వారియర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఎంఐ ఎమిరేట్స్ 6 వికెట్ల తేడాతో పరాజయంపాలై, టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 146 పరుగులు మాత్రమే చేసింది. 42 పరుగులు (22 బంతుల్లో; 6 ఫోర్లు, సిక్స్) చేసిన నికోలస్ పూరన్ ముంబై ఇన్నింగ్స్‌లో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. టామ్ బాంటన్ (29), విల్ జాక్స్ (18), కుసాల్ పెరీరా (18), అకీల్ హుసేన్ (15) రెండంకెల స్కోర్లు చేశారు. భారీ హిట్టర్లు ఆండ్రీ ఫ్లెచర్ (0), బెవాన్ జాకబ్స్ (7), రొమారియో షెపర్డ్ (7) దారుణంగా విఫలమయ్యారు. వారియర్జ్ బౌలర్లలో టిమ్ సౌథీ 2, ఆడమ్ మిల్నే, దిల్షన్ మధుషంక, అస్టన్ అగర్, హర్మీత్ సింగ్, రోహన్ ముస్తఫా తలో వికెట్ పడగొట్టారు. ఇక స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన వారియర్జ్ 18.5 ఓవర్లలో లక్ష్యాన్ని చేరుకుంది. టామ్ కొహ్లెర్ కాడ్‌మోర్ (40), జాన్సన్ ఛార్లెస్ (36) వారియర్జ్ విజయానికి గట్టి పునాది వేయగా, టిమ్ సీఫర్ట్ (40 నాటౌట్), రోహన్ ముస్తఫా (2 నాటౌట్) వారియర్జ్‌ను విజయ తీరాలకు చేర్చారు. జేసన్ రాయ్ (26) ఓ మోస్తరు స్కోర్ చేశాడు. ముంబై ఇండియన్స్ బౌలర్లలో ముహమ్మద్ రోహిద్ ఖాన్ 3, ఫజల్ హక్ ఫారూకీ ఓ వికెట్ పడగొట్టారు. ఈ గెలుపు అనంతరం వారియర్జ్ రెండో క్వాలిఫయర్‌లో డెసర్ట్ వైపర్స్‌ను ఢీకొంటుంది. ఈ మ్యాచ్‌లో విజేత ఈ నెల 9న జరిగే ఫైనల్లో దుబాయ్ క్యాపిటల్స్‌తో అమీతుమీ తేల్చుకుంటుంది. కాగా, యూఏఈ వేదికగా జరిగే ఇంటర్నేషనల్ లీగ్ టీ20లో ఇప్పటి వరకూ రెండు ఎడిషన్లు జరిగాయి. తొలి ఎడిషన్‌లో గల్ఫ్ జెయింట్స్ ఛాంపియన్‌గా నిలువగా, రెండో సీజన్లో ఎంఐ ఎమిరేట్స్ విజేతగానిలిచింది. గత ఎడిషన్ ఫైనల్లో ఎమిరేట్స్ దుబాయ్ క్యాపిటల్స్‌పై విజయం సాధించింది. ఈసీజన్‌లో క్యాపిటల్స్ అందరి కంటే ముందే ఫైనల్ బెర్త్ ఖరారు చేసుకుంది.

## ముంబై ఓపెన్ టోర్నీలో..
# సెమీస్‌కు మాయ



**న్యూఢిల్లీ:** ముంబై ఓపెన్ డబ్ల్యూటీఏ-125 టోర్నీలో సంచలన ప్రదర్శన కొనసాగిస్తూ భారత టీనేజ్ టెన్నిస్ స్టార్ మాయ రాజేశ్వరన్ రేవతి సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో 15 ఏళ్ల మాయ 6-4, 3-6, 6-2తో ప్రపంచ 285వ ర్యాంకర్, జపాన్‌కు చెందిన మి యామగుచి పై గెలిచింది. రెండు గంటలపాటు సాగిన ఈ మ్యాచ్‌లో మాయ ఐదు ఏస్లు సంధించి, ప్రత్యర్థి సర్వీస్‌ను ఆరుసార్లు బ్రేక్ చేసింది. స్పెయిన్‌లోని రాఫెల్ నాదల్ అకాడమీలో శిక్షణ పొందుతున్న మాయ సెమీఫైనల్లో ప్రపంచ 117వ ర్యాంకర్, స్విట్జర్లాండ్‌కు చెందిన జిల్ టెచ్‌మన్‌తో తలపడనుంది. ఇక భారత మూడో ర్యాంకర్, తెలంగాణకు చెందిన భమిడిపాటి శ్రీవల్లి రష్మిక పోరాటం ఈ టోరీల్నో ముగిసింది. క్వార్టర్ ఫైనల్లో రష్మిక 2-6, 2-6తో జిల్ టెచ్మన్ చేతిలో ఓడిపో యింది. క్వార్టర్ ఫైనల్లో ఓటమి పాలైన రష్మికకు 3,450 డాలర్ల (రూ. 3 లక్షలు) ప్రైజ్ మనీతో పాటు, 27 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

# పాకిస్తాన్‌కు భారీ షాక్



### ఫుట్‌బాల్ సమాఖ్యపై నిషేధం

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ ఫుట్‌బాల్ సంఘాల సమాఖ్య (ఎఫ్ఐఎఫ్ఎ (ఫిఫా)) పాకిస్తాన్ ఫుట్‌బాల్ సమాఖ్యపై (పిఎస్ఎఫ్) సస్పెన్షన్ వేటు వేసింది. ఫిఫా నియమావళికి అనుగుణంగా పాక్ ఫుట్‌బాల్ సమాఖ్య నిర్వహణ జరగకపోవడంతో ఆ దేశ సమాఖ్యపై నిషేధం విధించింది. ఫిఫా నియమావళి ప్రకారం నడుచుకునేలా పీఎఫ్ఎఫ్ నిబంధనల్ని సవరించుకోవాలని, తద్వారా దేశంలో ఆటపై జవాబుదారీతనం పెరగాలని ఫిఫా ఇటీవల పలు సూచనల్ని చేసింది. అయితే పీఎఫ్ఎఫ్ వాటిని పెడచెవిన పెట్టింది. చివరి సారిగా నిబంధనలను అమలు చేయకపోయినట్లయితే కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. దీంతోపాటు, పాక్ ఫుట్‌బాల్‌జట్లపై నిషేధాజ్ఞలుంటాయని హెచ్చరించింది. అయినా వాటిని ఏమాత్రం ఖాతరు చేయ కుండా నిబంధనల్లో సవరణలు చేయకపోవడంతో అంతర్జాతీయ ఫుట్‌బాల్ సంఘాల సమాఖ్య తాజాగా పాకిస్థాన్ ఫుట్‌బాల్ సమాఖ్యను సస్పెండ్ చేసింది. అదేవిధంగా తాము సూచించిన సవరణలు పూర్తి చేసే వరకూ నిషేధం కొనసాగుతుందని స్పష్టం చేసింది. కాగా 2019 జూన్‌లో ఫిఫా నియమించిన కమిటీనే పీఎఫ్ఎఫ్ వ్యవహారాలను చక్కబెడుతోంది. కానీ హరూన్ మాలిక్ నేతృత్వంలోని ఈ కమిటీని అక్కడి ప్రభుత్వం శాసించడంతో ఎన్నికల నిర్వహణ, నిబంధనల్లో సవరణల ప్రక్రియ మాత్రం చేపట్టలేకపోయింది. ఈ నేపథ్యంలో హరూన్ తమపై వేటు తప్పదని ఇటీవల పార్లమెంటరీ ప్యానెల్ దృష్టికి తెచ్చినా అక్కడి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. ఫిఫా నియమావళికి తగ్గ మార్పులు,చేర్పులకు పాక్ ప్రభుత్వ ఆజమాయిషీలోని సమాఖ్య సిద్ధంగా లేదని హరూన్ మాలిక్ ఇటీవల అంతర్జాతీయ ఫుట్‌బాల్ సంఘాల సమాఖ్యకు నివేదించాడు.

# పోరాడి ఓడిన రిత్విక్ జోడీ

**న్యూఢిల్లీ:** డాలస్ ఓపెన్ ఏటీపీ-500 టెన్నిస్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ పేయర్ బొల్లిపల్లి రిత్విక్ పోరాటం తొలి రౌండ్‌లో నేముగిసింది. అమెరికాలోని టెక్సస్‌లో జరుగుతున్న ఈ ఏటీపీ టెన్నిస్ టోర్నమెంట్ పురుషుల డబుల్స్ విభాగంలో తొలి రౌండ్‌లో భారత్‌కు చెందిన రిత్విక్, కొలంబియాకు చెందిన నికోలస్ బారింటోస్ ద్వయం 6-7 (4/7), 7-5, 6-10తో సూపర్ టైబ్రేక్‌లో అమెరికా జంట రాజీవ్ రామ్-ఆస్టిన్ క్రాయిసెక్ చేతిలో ఓడిపోయింది. 1 గంట 57 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో రిత్విక్-బారింటోస్ మూడు ఏస్లు సంధించి, రెండు డబుల్ ఫాల్టులు చేశారు. తమ సర్వీస్ను ఒకసారి కోల్పోయి ప్రత్యర్థి సర్వీస్‌ను రెండు సార్లు బ్రేక్ చేశారు. అయితే నిర్ణాయక సూపర్ టైబ్రేక్‌లో అనుభవజ్ఞులైన రాజీవ్ రామ్, క్రాయిసెక్ పైచేయి సాధించి విజయాన్ని ఖరారు చేసుకున్నారు. రిత్విక్-బారింటోస్‌లకు 11,840 డాలర్ల (రూ.10 లక్షల 38 వేలు) ప్రైజ్ మనీ లభించింది. గత ఏడాది అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్ సర్క్యూట్‌లో నిలకడగా రాణించిన రిత్విక్, గత వారం భారత్-టోగో జట్ల మధ్య న్యూఢిల్లీలో జరిగిన వరల్డ్ గ్రూప్ ప్లే ఆఫ్ మ్యాచ్ ద్వారా డేవిస్ కప్‌లో అరగేంట్రం చేశాడు.

# ఇపిఎఫ్ఓ గడువు పెంపు

**ముంబై, ఫిబ్రవరి 8:** యూనివర్సల్ అకౌంట్ నంబర్ యాక్టివేట్ జనవరి 15 నుండి ఫిబ్రవరి 15 వరకు గడువు పొడిగిస్తున్నట్లు ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ప్రకటించింది. యూఏఎన్ యాక్టివేషన్, ఆధార్ సీడింగ్ కోసం గడువు 2025 ఫిబ్రవరి 15 వరకు పొడిగించాం అని ఫిబ్రవరి 2 నాటి సర్క్యులర్‌లో ఇపిఎఫ్ఓ గుర్తించింది. యూఏఎన్, యూనివర్సల్ అకౌంట్ నంబర్ అనేది ఇపిఎఫ్ఒద్వారా సభ్యులకు కేటాయించే ఒక విశిష్టమైన 12అంకెల సంఖ్య. ఇది ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలను నిర్వహణకు కీలకం. ఇది వివిధ కంపెనీల నుండి అన్ని ఈపీఎఫ్ ఖాతాలను ఒకే ఖాతాలోకి లింక్ చేస్తుంది. ఉద్యోగాలు మారేటప్పుడు నిధులను సులభంగా బదిలీ చేయడంలో యూఏఎన్ సురక్షిత ప్రామాణీకరణ ద్వారా ఖాతా సమాచారం, లావాదేవీల ప్రతిని రక్షిస్తూ భద్రతను పెంచు తుంది. అదనంగా వివిధ కంపెనీల కింద సృష్టించిన ఎక్కువ పీఎఫ్ ఖాతాలను ఏకీకృతం చేసి ఇబ్బందిని తొలగిస్తుంది, ఉద్యోగుల పదవీ విరమణ పొదుపు ప్రక్రియను క్రమబద్ధీకరించడంలో యూఏఎన్ జనరేట్ చేయడానికి అవసరమైన పత్రాలలో పాన్ కార్డ్, ఆధార్ కార్డ్, గుర్తింపు రుజువు (పాస్‌పోర్ట్, ఓటరు ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్ నేషనల్), చిరునామా రుజువు, బ్యాంక్ ఖాతా వివరాలు మొదలై నవి ఉన్నాయి. సంఘటిత రంగంలో ఉపాధిని పెంచడమే లక్ష్యం గా 2024 బడ్జెట్‌లో ఎంప్లాయీ లింక్డ్ ఇన్‌సెంటివ్ పథకాలను ప్రవేశపెట్టారు. ఇవి అటు యాజమాన్యాలతోపాటు ఇటు మొదటి సారి ఉద్యోగులకు ఇద్దరికీ ప్రయోజనాలను అందిస్తాయి. ప్రయోజనాల కోసం ప్రతి ఒక్కరూ ఇపిఎఫ్ఒలో నమోదు చేసుకోవాలి. ప్రస్తుతం మూడు ఈఎస్ఐ పథకాలు ఉన్నాయి. వాటిలో స్కీమ్ఎ అనేది మొదటి సారి ఉద్యోగులకు వర్తిస్తుంది. స్కీమ్‌బి తయారీ రంగంలోని కార్మికులకు, స్కీమ్‌సీ యాజమాన్యాలకు మద్దతు ఉంది. ఇపిఎఫ్ఒకి సంబంధించిన ఇఎస్ఐ పథకం కింద ప్రయోజనాలను పొందడం కోసం యూఏఎన్ యాక్టివేషన్, బ్యాంక్ అకౌంట్ ఆధార్‌తో లింక్ చేయడం తప్పనిసరి.




# టాప్‌గేర్‌లో ఆటో రిటైల్ మార్కెట్..

**ముంబై, ఫిబ్రవరి 8:** దేశమంతటా 26,500 డీలర్ షిప్‌లతో ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్ (ఎఫ్ఏడీఏ) ఏర్పడింది. దీని అధ్యక్షుడు సీఎస్ విఘ్నేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం, జనవరిలో అన్ని రకాల విభాగాలలో పెరుగుదల నెలకొంది. టూ వీలర్స్, త్రీ వీలర్, ట్రాక్టర్, కమర్షియల్ వెహికల్స్ ఇలా ప్రతి వాహన వర్గం సానుకూల ధోరణి కనబరిచింది. వినియోగదారుల విశ్వాసం, స్థిరమైన మార్కెట్ పునరుద్ధరణకు ఇది నిదర్శనంగా నిలిచింది. గతనెలలో ప్యాసింజర్ వాహనాల రిటైల్ అమ్మకాలు ఏడాది ప్రాతిపదికన 16 శాతం పెరిగి 4,65,920 యూనిట్లకు చేరుకున్నాయి. వీటి డిమాండ్ బాగా పెరిగిందని చాలా మంది డీలర్లు చెబుతున్నారు. ద్విచక్ర వాహనాల రిటైల్ అమ్మకాలు గత నెలలో 15.2 లక్షల యూనిట్ల వద్ద కొనసాగాయి. గత సంవత్సరం ఇదే నెలలో 14.6 లక్షల యూనిట్లతో పోల్చితే నాలుగు శాతం పెరుగుదల నమోదైంది. గ్రామీల ప్రాంతాల కన్నా పట్టణాల్లో వాహనాల కొనుగోళ్లలో స్వల్ప పెరుగుదల కనిపించింది. గతేడాదితో పోల్చితే నాలుగు నుంచి ఐదు శాతం ఎక్కువగా నమోదైంది. వాహనాల అమ్మకాలు పెరుగుదల వెనుక ఉన్న కారణాలను కూడా ఎఫ్ఏడీఏ ప్రతినిధులు వెల్లడించారు. కొత్త మోడల్ వాహనాల విడుదల, వివాహాల సీజన్, మెరుగైన ఫైనాన్సింగ్ వంటివి దీనికి కారణమని తెలిపారు. అయితే పెరుగుతున్న వడ్డీరేట్లు, గ్రామీణ ద్రవ్యత సవాళ్లు, మార్కెట్ అనిశ్చిత గురించి ఆందోళనలు ఇప్పటికీ ఉన్నాయన్నారు. కానీ మార్కెట్ పెరుగుతూ ఉండడంపై సంతోషం వ్యక్తంచేశారు. వాణిజ్య వాహనాల అమ్మకాలు గతేడాదితో పోల్చితే 8 శాతం పెరిగి 99,425 యూనిట్లకు చేరుకున్నాయి.ట్రాక్టర్ విక్రయాలు 5 శాతం పెరిగి 93,381కి చేరాయి. ఇక త్రీ వీలర్ రిటైల్ అమ్మకాలు ఏడు శాతం పెరిగి 1,07,033గా నమోద య్యాయి. ఏది ఏమైనా నూతన సంవత్సరంలో ఆటోమొబైల్ మార్కెట్‌కు మంచి శుభారంభం లభించింది. తాజా సర్వే ప్రకారం.. దాదాపు సగం మంది డీలర్లు (46 శాతం) ఈ ఫిబ్రవరిలో కూడా అమ్మకాలు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. మరో 43శాతం మంది మాత్రం స్థిరంగా కొనసాగుతాయన్నారు.



# అస్మితా పటేల్‌పై సెబి ఉక్కుపాదం!

**ముంబై, ఫిబ్రవరి 8:** భారతీయ స్టాక్ మార్కెట్లను రెగ్యులేటర్ సెబి పర్యవేక్షిస్తోంది. అయితే చాలా మంది ఫిన్‌ఫ్లూయన్సర్ల ఆగడాలకు చెక్ పెట్టాలని నిర్ణయించింది. ఇన్వెస్టర్లకు ఎక్కువ రాబడులను ఆశజూపి భారీగా సొమ్ము చేసుకోవటంపై కఠినంగా వ్యవహరించాలని సెబి నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రెగ్యులేటర్ సెబి చర్యలతో చాలా మంది చిక్కుకుంటున్నారు. ఆన్‌లైన్ ద్వారా స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులకు టిప్స్ అందిస్తున్న అస్మితా జితేష్ పటేల్ అనే ఫిన్‌ఫ్లూయన్సర్‌పై సెబి చర్యలు చేపట్టింది. సెబి చట్టాల ప్రకారం రిజిస్టర్ కాని ఆమె పెట్టుబడిదారులకు చిట్కాలను అందిస్తోందని సెబి గుర్తిం చింది. వాస్తవానికి ఆమెను స్టాక్ మార్కెట్‌లో షీ వోల్ఫ్, ఆప్షన్స్ క్వీన్ అని పిలుస్తుంటారు. ఆమె పెట్టుబడిదారులకు ట్రేడింగ్ గురించి కోర్సులను కూడా నిర్వహిస్తుం దేది. దీనికోసం వారి నుంచి భారీగా రుసుములు వసూలు చేస్తుండేది. అయితే కోర్సుల్లో ఆమె చెప్పిన టెక్నిక్స్ ఫాలో అయితే మంచి లాభాలను పొందవచ్చని భావించిన ట్రేడర్లు నష్టాలను చూశారు. ఆమె మాటలు నమ్మి నష్టాలను మూటకట్టుకున్న చాలా మంది పెట్టుబడిదారులు వరుసగా చేసిన ఫిర్యాదులపై మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబీ చర్యలు తీసుకునేందుకు రంగం లోకి దిగింది. పెట్టుబడి కోర్సులు, చిట్కాల పేరుతో సంపాదిం చిన రూ.104 కోట్లలో రూ.54 కోట్లను స్వాధీనం చేసుకుంది. అస్మితా జితేష్ పటేల్ నిర్వహిస్తున్న యూట్యూబ్ ఛానెల్‌కు 5 లక్షలకు పైగా సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. ఇదే సమయంలో ఇతర సోషల్ మీడియా ఫ్లాట్ ఫారమ్‌లు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, లింక్డ్ఇన్, ట్విట్టర్లలో కూడా భారీగానే ఫాలోవర్లను ఆమె కలిగి ఉంది. అస్మితకు అస్మితా పటేల్ గ్లోబల్ స్కూల్ ఆఫ్ ట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీని స్థాపించింది. కంపెనీ వ్యవస్థాపకురాలుగా ఉన్న ఆమె ఈక్విటీ మార్కెట్లలో ట్రేడింగ్ చేయాలని భావిస్తున్న చాలా మంది ఔత్సాహి కులకు ట్రేడింగ్ కోర్సులను ఈ కంపెనీ కొంత రుసుముకు నేర్పిస్తుం టుంది. వరుసగా వచ్చిన ఫిర్యాదులపై సెబీ స్పందిస్తూ ప్రస్తుతం ఆమెపై చర్యలకు ఉపక్రమించింది. సెబీ వద్ద రిజిస్టర్డ్ కాని వారు స్టాక్ మార్కెట్ పెట్టుబడులపై టిప్స్ ఇవ్వటాన్ని నిషేధించిన సంగతి తెలిసిందే.



# టాటా ఎఐఎ నుంచి కొత్త పెన్షన్ ప్లాన్

**ముంబై, ఫిబ్రవరి 8:** టాటా ఎఐఎ లైఫ్ ఇన్సూరెన్స్ (టాటా ఎఐఎ) స్మార్ట్‌పెన్షన్ సెక్యూర్ ప్లాన్‌ను ప్రారంభించింది. ఇది కొత్త తరం పదవీ విరమణ అవసరాలకు అనుగుణంగా రూపొందించిన వినోద యూనిట్‌లింక్ పెన్షన్ ప్లాన్, ద్వితీయ ఆదాయ మార్గాలను సృష్టించడం నుండి పదవీ విరమణ పొదుపులను పొందడం వరకు ఈ ప్లాన్ ఆర్థిక భద్రత, స్వాతంత్రం కోరుకునే డిజిటల్ వినియోగదారులు, ప్రొఫెషనల్స్ ఆకాంక్షలను తీరుస్తుంది. ముందస్తు పదవీ విరమణ ప్రణాళిక: 45సంవత్సరాల వయస్సు నుండి పదవీ విరమణ చేయడానికి పూర్తి సౌలభ్యం. ఈక్విటీలో 100శాతం నిధులను కేటాయించే ఎంపికతో వివిధ ఫండ్స్‌లో పెట్టుబడులకు అవకాశం. ఎటువంటి ఖర్చు లేకుండా, ఎన్ని సార్లయినా ఒక ఫండ్ నుంచి మరో ఫండ్‌కు మారే వెసులు బాటు. మీ మొత్తం ప్రీమి యాన్ని మీకు నచ్చిన ఫండ్స్‌లో పెట్టుబడి పెడతారు. ఇది మీడబ్బు వృద్ధి చెందడానికి, కలల పదవీ విరమణకు మార్గం సుగమం చేస్తుంది. ఆన్‌లైన్ కొనుగోలుతో ఫండ్ బూస్టర్లు, లాయల్టీ జోడింపులు ఉంటాయి. ఫార్మసీ కొనుగోళ్లు, రోగనిర్ధారణ పరీక్షలపై ఆకర్షణీయమైన డిస్కౌంట్లను అందించే హెల్త్ ఈ బడ్డీ సర్వీస్, కస్టమర్ ఫార్మసీ కొనుగోళ్లు, రోగనిర్ధారణ పరీక్షలపై ఆకర్షణీయమైన డిస్కౌంట్లను అందించే హెల్త్ బడ్డీ సర్వీస్. కస్టమర్ హెల్త్ సెక్యూర్ రైను పర్సన్ ద్వారా ఓపీడీ సేవలను కూడా ఎంచుకోవచ్చు. 80సీసీసీ కింద పన్ను ఆదా. మెచ్యూరిటీ సమయంలో లంప్సమ్‌పై 60శాతం పన్ను రహితం. ఆపద సమయంలో కుటుంబ అవసరాలను తీర్చడానికి అంతర్నిర్మిత ప్రీమియం మినహాయింపు ఎంపిక. వివిధ అవసరాలకు సరిపోయేలా టాటా ఎఐఎ ప్లాన్లను రూపొందించింది. స్మార్ట్‌పెన్షన్ సెక్యూర్ ప్లాన్‌లో స్మార్ట్ పెన్షన్ సెక్యూర్, స్మార్ట్ పెన్షన్ సెక్యూర్ ప్లస్ అనే రెండు ఎంపికలు ఉన్నాయి. ప్రణాళిక ప్రవేశ వయస్సు 35 నుండి 75 సంవత్సరాలు. వెస్టింగ్ వయస్సు 45 సంవత్సరాల నుండి రూపొందించబడింది.




# వాణిజ్యం


# అకౌంట్ అగ్రిగేషన్‌కు ఫోన్‌పే గుడ్‌బై

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** ఫిన్ టెక్ ప్లాట్‌ఫామ్ ఫోన్‌పే అకౌంట్ అగ్రిగేషన్ (ఎఎ) వ్యాపారం నుంచి వైదొలిగినట్లు ప్రకటించింది. ఈ సేవలను సరిపడా ఒప్పందాన్ని పొందలేకపోయినట్లు తెలిపింది. ఎన్‌బిఎఫ్‌సి- ఎఎ లైసెన్స్‌ను ఆర్బీఐకి స్వాధీనం నిర్ణయించినట్లు, అకౌంట్ అగ్రిగేషన్ కార్యకలాపాలను మూసివేసే చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. తన యూజర్ల ఆమోదం మేరకు వారి ఆర్థిక బ్యాంకులు, ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూట్‌లతో పంచుకోవడం ద్వారా రుణాలు, క్రెడిట్ కార్డులు తదితర సేవలు అందించేందుకు ఈ లైసెన్స్ కింద అనుమతి ఉంటుంది. 2023జూన్‌లో ఫోన్‌పేకుఎన్‌బిఎఫ్‌సి -ఎఎ లైసెన్స్ రావడం విశేషం."రెండేళ్ల లోపే మా ఎఎ ప్లాట్ ఫామ్ 5 కోట్ల మంది భారతీ యులను చేర్చు కోవడం గర్వకారణంగా ఉంది. పోటీ ప్రాధాన్యతల దృష్ట్యా ఎక్కువ మంది ఫైనాన్షియల్ ఇన్ఫర్మేషన్ ప్రొవైడర్లను మా ప్లాట్‌ఫామ్ వైపు ఆకర్షించలేకపోయాం. దీంతో ఫోన్‌పే గ్రూప్ అకౌంట్ అగ్రిగేషన్ వ్యాపారం నుండి వైదొలగాలని నిర్ణయించుకుంది. దీనికి బదులుమార్కెట్లో ఉన్న ఇతర ఎఎలతో జట్టు కడతాం"అనిఫోన్‌పే ప్రకటించింది.




# బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, ఫిబ్రవరి 8:** దేశంలో బంగారం ధరలు మళ్లీ పెరుగుదల బాటపట్టాయి. క్రితం రోజున పెరుగుదలకు బ్రేకిచ్చిన పసిడి ధరలు శనివారం స్వల్పంగా పెరిగాయి. బంగారం ధరలు ద్రవ్యోల్బణం, గ్లోబల్ ధరలలో మార్పు, సెంట్రల్ బ్యాంకు గోల్డ్ రిజర్వ్, హెచ్చుతగ్గుల వడ్డీరేట్లు, నగల మార్కెట్లతో సహా అనేక అంతర్జాతీయ కారకాలపై ఆధారపడి ఉంటాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు వంటి ప్రాంతాల్లో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.79,450, 24 క్యారెట్ల పసిడి ధర 10గ్రాములకు రూ.86,670 వద్ద ఉన్నాయి. శుక్రవారంతో పోలిస్తే రూ.150, రూ.160 చొప్పున పెరిగాయి. ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.86,820, 22 క్యారెట్ల ధర రూ.79,960గా ఉన్నాయి. చెన్నైలో 22 క్యారెట్ల పసిడి ధర 10 గ్రాములకు రూ.79,450గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.86,670గా ఉన్నాయి. దేశవ్యాప్తంగా వెండి ధరల్లో శనివారం ఎలాంటి కదలిక లేదు. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడ, చెన్నై, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో వెండి కేజీ రూ.1,07,000 వద్ద, ఢిల్లీలో రూ.99,500 వద్ద నిలకడగా ఉన్నాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps